


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 314

గురువారం | 4 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం ద్వాదశి రా.1.47 వరకు, ఉత్తరాషాఢ రా.10.36 వరకు, వర్జ్యం ఉ.5.53 నుంచి 7.33 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.45 వరకు తిరిగి మ. 2.52 నుంచి 3.41 వరకు



6 లో

# సామాన్యులకు ఊరట ?

## హాట్ హాట్‌గా జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం

- రెండ్రోజుల సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- సమావేశంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు
- రూ.1.5 లక్షల కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయం కోల్పోతున్నాం
- సామాన్యులకు ఊరట కలిగేలా జీఎస్టీ విధించే అవకాశం
- నాలుగు స్లాబుల స్థానంలో రెండు స్లాబులు తీసుకువచ్చే చాన్స్

జీఎస్టీకి సంబంధించి ఆర్థిక మంత్రులు లేదా ప్రతి పక్ష రాష్ట్రాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష పార్టీలు పాలించే ఈ ఎనిమిది రాష్ట్రాలు, వస్తు సేవల పన్నులో శ్లాబులను పునర్నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిపాదన వల్ల అన్ని రాష్ట్రాలకు ఏటా దాదాపు రూ.1.5 లక్షల కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయం నష్టం జరుగుతుందని అన్నారు.

## నేను ప్రజల వెంటే ఉన్నా



2 లో

### మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి

బీఆర్ఎస్ నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. "నేను కవిత వెనుకున్నాను అని కొందరు అంటున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాలుండొద్దు

- చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం
- పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి
- ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడి



2 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 409 పాయింట్లు పెరిగి 80,567 వద్ద స్థిరపడిన సెన్సెక్స్
- మెటల్, ఆటో, బ్యాంకింగ్ షేర్లలో జోరుగా కొనుగోళ్లు
- జీఎస్టీ సంస్కరణలపై ఇన్వెస్టర్ల భారీ అంచనాలు

## కాంగ్రెస్ పార్టీనా..? మజాకా



3 లో

- ఎన్నికల ముందు హామీల జాతర
- ఎన్నికల తర్వాత చెప్పుల జాతర
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

## మాకు 20 అసెంబ్లీ సీట్లు ఇవ్వాల్సిందే



6 లో

### బీహార్ ఎన్నికల వేళ జితన్ రామ్ మాంఝీ భారీ డిమాండ్!

బిహార్లో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అధికార, ప్రతిపక్షాలు ప్రచారాలను మొదలుపెట్టేశాయి.

## బీజేపీపై బట్ట కాల్చి మీద వేసేందుకు సీబీఐకి కేసు

- బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే చెప్పేందుకు ఇదంతా
- బీజేపీ ఎంపీ డికే అరుణ

3 లో

## దొంగ చేతికి తాళాలిచ్చిన సీఎం రేవంత్

కేంద్ర మంత్రి బండి సంజయ్



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కవిత ఎపిసోడ్ రాజకీయ కుటుంబ డ్రామా

- తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్ తన కుటుంబ సమస్యను పరిష్కరించుకునే స్థితిలో లేరా..?
- కాళేశ్వరంలో అవినీతి బయటపడే సరికి..కుటుంబ సభ్యుల గొడవ మొదలు
- కవిత ఆరోపించిన బినామీ ఆస్తులపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు
- సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క చిట్ చాట్

కవిత ఎపిసోడ్ పెద్ద రాజకీయ కుటుంబ డ్రామా అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క ఆరోపించారు. సచివాలయంలో మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కెసిఆర్ కుటుంబ సమస్యను పరిష్కరించుకోలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నాడా? అని ప్రశ్నించారు. నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి మాట్లాడి సర్దుబాటు చేయలేని చేరుకున్నాడా? కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కుటుంబం అవినీతి బయట పడేసరికి కేసిఆర్ కుటుంబ సభ్యులు గొడవ పడుతున్నారు.



2 లో

## పామాయిల్ సాగుకు మద్దతు ధర పెంచండి



2 లో

- దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి
- వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ ఎత్తివేయాలి
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రాష్ట్ర మంత్రి తుమ్మల

తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు.

## సమ్మక్క-సారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి

- తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర
- జాతర చుట్టూ శాశ్వత నిర్మాణాలు పట్టిష్టంగా ఉండాలి
- రెండు కుంభమేళాలు నిర్వహించిన సంస్థలే మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.., పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.



2 లో

## అంతా ఇంతే!




అందుకే వేలెత్తి చూపిస్తున్నారు సార్ !

## మరిన్ని ఎస్ 400 కొనుగోళ్లు?



6 లో

- రష్యాతో భారత్ చర్చలు
- ఏకంగా 300కి.మీ.దూరం నుంచే పాక్ విమానం ధ్వంసం
- వచ్చే ఏడాది నాటికి డెలివరీ!

ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను మరికొన్ని సమకూర్చుకోవటంపై భారత్ దృష్టి సారించింది. ఇప్పటికే రష్యాతో చర్చలు మొదలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని రష్యా రక్షణశాఖ వర్గాలు ధ్రువీకరించాయి.

## పార్టీ సభ్యత్వానికి..ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

- ఇది పార్టీలో డబ్బు సంపాదించుకోవాలనే వారి కుట్ర
- నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు
- దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు
- అదిక్కడితో ఆగదు, నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి
- రేపు ఇదే ప్రమాదం కేటీఆర్‌కు, మీకూ పొంచి ఉంది
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



3 లో

బీఆర్ఎస్ లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడారు.

## చదువుతోనే అభివృద్ధి

- బీసీల అభివృద్ధికి చర్యలు చేపట్టండి
- 100 బీసీ హాస్టళ్లు మంజూరు చేయండి
- హాస్టళ్ళలో 20 శాతం సీట్లు పెంచాలి
- సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య లేఖ

చదువుతోటే బీసీల అభివృద్ధి సాధ్యమని అందుకోసం రాష్ట్రంలో వంద బీసీ హాస్టల్ మంజూరు చేయాలని అలాగే హాస్టళ్లో 20% సీట్లు గెలిచారని జాతీయ విశ్వేశ్వర సంఘం అధ్యక్షులు ఎంపిఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



3 లో

## వాహనదారులకు సుప్రీం గుడ్ న్యూస్



### తిరగని వాహనాలకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

బహిరంగ ప్రదేశాల్లో తిరగని లేదా ఏమాత్రం వినియోగంలో లేని వాహనాలకు మోటారు వాహన పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. గత ఏడాది డిసెంబరులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది.

వివరాలు-6లో



"నాకు బంధాలు వద్దు, నన్ను ఎవ్వరూ బంధించలేరు."

-చంద్ర శేఖర్ ఆజాద్



"ఆడపిల్లకు విద్య ఇచ్చినప్పుడు, మీరు ఒక కుటుంబాన్ని నిర్మిస్తున్నారు."

- సుధా మూర్తి



"నీవు మారాలనుకుంటున్న ప్రపంచ మార్పుగా మారుము."

-మహాత్మా గాంధీ

# ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాలుండొద్దు

● అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం ● పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం ● విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి ● ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తాము

● చుండ్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



కొత్తగూడం జిల్లా బ్యూరో ప్రతినిధి : హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చండ్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్దతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కు హౌజింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదరికం తమకు ఎక్కర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి చేస్తున్నామని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. 25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రివర్యులను ఆదేశించారు. లిజిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు.

ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా, గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వాకిటి శ్రీహరి అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేదవారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పొంగులేటి అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు.

# నేను ప్రజల వెంటే ఉన్నా

**మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీఆర్ఎస్ నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. "నేను కవిత వెనుకున్నాను అని కొందరు అంటున్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దు"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# కవిత.. కేసీఆర్ వదిలిన బాణం

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. "పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం"అని అన్నారు.

# పామాయిల్ సాగుకు మద్దతు ధర పెంచండి

● దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి

● వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ ఎత్తివేయాలి

● పీఎండీడీకేవై పథకంలో రాష్ట్రంలోని 5 జిల్లాలను చేర్చాలి

● కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రాష్ట్ర మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకునేందుకు టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ. 25,000గా ప్రకటించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించేందుకు రైతులు ఉపయోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని తుమ్మల కోరారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు, పీఎండీడీకేవై పథకంలో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను చేర్చాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ జిల్లాలను పథకంలో చేర్చడం ద్వారా అక్కడి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు.

# సమ్మక్క-సారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి

● తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర ● జాతర చుట్టూ శాశ్వత నిర్మాణాలు పట్టిష్టంగా ఉండాలి

● రెండు కుంభమేళాలు నిర్వహించిన సంస్థలే మాస్టర్ ప్లాన్ రూపకల్పన ● రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం ● రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.., పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గతం కంటే ఈ సారి చాలా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగ్గా... మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా... తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి... ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పట్టిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలన్నారు. ఫ్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమెరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని... అందుకే, మేడారం – ఊరట్టం, మేడారం – కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని... మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్దీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్ ప్లాన్లో మొత్తం రెండు ఫేజ్లు గా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు.

**మొత్తం రూ. 236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా అందులో పలు అంశాలకు కేటాయింపులు:**

- గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు
- గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు
- జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు.
- భక్తుల అకామిడేషన్ నిమిత్తం రూ. 50 కోట్లు
- రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు
- మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.

# ఆరోగ్య శాఖ పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహా సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయం లో ఆరోగ్య శాఖ పనితీరు పై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పన పై ఆయన అధికారులతో చర్చించారు. హాస్పిటల్ లలో ఎక్విప్మెంట్ పనితీరు పై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పించాలని మంత్రి దామోదర ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ హాస్పిటల్ లలో భాగంగా గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్ పై ఆయన ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో శానిటేషన్ , ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు , ఎక్విప్ మెంట్ వినియోగం పై ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఎమర్జెన్సీ ఎక్విప్ మెంట్ లను వెంటనే రిపేర్లు చేయాలని మంత్రి ఆదేశించారు . ఎనిమిదేండ్లు దాటిన ఎక్విప్ మెంట్ లను స్క్రాప్ చేయాలని మంత్రి సూచించారు. ఎన్‌సీడీ క్లినిక్ ల పనితీరు పై చర్చిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు ఐదు అంతస్తులతో సీఎస్ఆర్ నిధులతో సౌకర్యవంతమైన బిల్డింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఈ సమీక్ష లో హెల్త్ సెక్రటరి డా. క్రిస్టినా చోంగ్తూ, హెల్త్ కమిషనర్ సంగీత సత్యానారాయణ, టీజీఎంఎస్ ఐడీసీ ఎండీ ఫణింద్ర రెడ్డి, ఆరోగ్య శ్రీ సీఈఓ ఉదయ్ కుమార్, హెచ్ఓడీలు డా. అజయ్ కుమార్, ఉన్నతాధికారులు డా. వాణి, డా. విమల థామస్ లు పాల్గొన్నారు.

# కవిత ఎపిసోడ్ రాజకీయ కుటుంబ డ్రామా

● తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్ తన కుటుంబ సమస్యను పరిష్కరించుకునే స్థితిలో లేరా..?

● కాళేశ్వరంలో అవినీతి బయటపడే సరికి..కుటుంబ సభ్యుల గొడవ మొదలు ● కవిత ఆరోపించిన బినామీ ఆస్తులపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు ● సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క చిట్ చాట్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః కవిత ఎపిసోడ్ పెద్ద రాజకీయ కుటుంబ డ్రామా అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క ఆరోపించారు. సచివాలయంలో మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కెసిఆర్ కుటుంబ సమస్యను పరిష్కరించుకోలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నాడా? అని ప్రశ్నించారు. నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి మాట్లాడి సర్దుబాటు చేయలేని చేరుకున్నాడా? కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కుటుంబం అవినీతి బయట పడేసరికి కేసిఆర్ కుటుంబ సభ్యులు గొడవ పడుతున్నారు

అవినీతి సొమ్ము, అక్రమ సంపాదన పంపకాల్లో వచ్చిన తేడాలతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు. సంతోష్ రావు బినామీగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వందల కోట్లు సంపాదించారని కవిత ఆరోపించింది. బినామీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ములుగు లో నన్ను ఓడగొట్టేందుకు వందల కోట్లు ఖర్చు చేశాడు. కవిత ఆరోపించిన బినామీ ఆస్తులపై టిఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు. కేటీఆర్ ప్రోత్సాహం లేనిది కవితను సస్పెండ్ చేయడం సాధ్యమా? కేటీఆర్ ను కవిత వెనకేసుకురావడం పెద్ద డ్రామా. మొదట కేటీఆర్ ను టార్గెట్ చేసిన కవిత.. ఇప్పుడు హరీష్ రావు సంతోష్ రావు లను టార్గెట్ చేశారు. కవిత సస్పెన్షన్ ఆ పార్టీ ఇంటర్నల్ వ్యవహారం. కానీ కవితను సస్పెండ్ చేసి సంబరాల పేరుతో పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టుకోవడం ఎందుకు

సొంత ఆడబిడ్డ కవితను టిఆర్ఎస్ మహిళా నాయకులతో విమర్శింప చేస్తున్నారు. ఈ మహిళా నాయకులు గతంలో మమ్మల్ని విమర్శించారు

కేసీఆర్ కుటుంబం అంతా ఒకటే.. భవిష్యత్తులో అందరూ కలిసి పోతారు. కవితను విమర్శించిన మహిళా నాయకురాలు నష్టపోతారు. కాలేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని కవితే అంగీకరించారు. గతంలో కవిత... మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నీ విమర్శిస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ కెసిఆర్ కుటుంబ సభ్యులైన హరీష్ రావు సంతోష్ రావుపై ఆరోపణలు చేయగానే సస్పెండ్ చేశారు. కెసిఆర్ కుటుంబం మీద అవినీతి మచ్చ బయట పడగానే కవితను సస్పెండ్ చేశారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్లో హరీష్ రావు పనిచేస్తున్నారని కవిత మాట్లాడటం రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. 2018లో కొడంగల్ ఇన్చార్జిగా రేవంత్ రెడ్డి ని వోడగొట్టేందుకు హరీష్ రావు వందల కోట్లు ఖర్చు చేశారు. నిజంగా హరీష్ రావును రేవంత్ రెడ్డి కాపాడాలనుకుంటే... కాలేశ్వరం ప్రాజెక్టు మీద ఎందుకు విచారణ చేస్తారు? కాలేశ్వరం అవినీతిలో హరీష్ ది పెద్ద చెయ్యి. హరీష్ రావు ని కాపాడాలంటే కాలేశ్వరం పై ఎందుకు సిబిఐ విచారణకు అప్ప చెబుతాం? కెసిఆర్ కుటుంబ సభ్యులను ఎవరు నమ్మరు. కాళ్లు మొక్కి కాంగ్రెస్ను ఖతం చేసే ప్రయత్నం చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా గౌరవం ఇవ్వాలన్న సోయి లేకుండా కాంగ్రెస్ నేతలను చేర్చుకున్నారు. పార్టీ నుండి కవితను సస్పెండ్ చేస్తే చేశారు.. కానీ ఆమె దిష్టిబొమ్మను దగ్ధం చేయటం దురదృష్టకరం. తండ్రి కెసిఆర్, అన్న కేటీఆర్ బతికుండగానే కవిత దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. తండ్రిగా, అన్నగా చెల్లె దిష్టిబొమ్మ దగ్ధాన్ని ఆపలేకపోయారు.పార్టీ కన్నా సొంత కుటుంబమే కెసిఆర్ కు ముఖ్యం. అందుకే ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులు త్యాగదనులు ఉన్నప్పటికీ కవితకి ఎందుకు ఎమ్మెల్సీ ఇచ్చారు. దోచుకున్న సొమ్మును పంచుకోవడంలో వచ్చిన విభేదాలతోనే కవితను సస్పెండ్ చేశారు.

సకల సౌకర్యాలతో మహా మేడారం జాతర

మేడారం మహా జాతర ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ సమీక్షలో మంత్రి సీతక్క

సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర నిర్వహణ, ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర ఉన్నతాధికారులు, పలు విభాగాల ఇంజనీర్లు హాజరయ్యారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణం నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. డిజైన్‌లో అవసరమైన మార్పులపై చర్చించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహా జాతర ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారుల అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని సూచించిన ఆమె, భక్తుల దర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో అమర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులు సౌకర్యంగా దర్శించుకునేలా గద్దెల ఎత్తును పెంచాలన్న పూజారుల అభ్యర్థనను కూడా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి సీతక్క, జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించనున్నట్లు ప్రకటించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా జాతరకు 150 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో అదనపు నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను ముఖ్యమంత్రికి నివేదించి, వారి ఆమోదం తర్వాత పనులు వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకు వెళ్తామని, మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయం తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను అలంకరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం ద్వారా భక్తులందరికీ సౌకర్యవంతమైన వాతావరణంలో మహా మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రులు స్పష్టం చేశారు.

# ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్' గా మార్చడమే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ మాధాపూర్‌లోని హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ ప్రొక్యూర్‌మెంట్, సప్లయర్ కొలాబరేషన్ సంస్థ జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను బుధవారం ఆయన ప్రారంభించారు.

'ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారింది. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

కొత్తగా ప్రారంభమైన ఈ జీసీసీ ద్వారా కొత్తగా 180 మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఆ సంఖ్య 500కు చేరుతుంది' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'జాగర్ ఏఐ ప్లాట్ ఫాం, ఏఐ ఆధారిత ప్రొక్యూర్‌మెంట్ పరిష్కారాల అభివృద్ధికి ఈ జీసీసీ ఒక వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది.



"నువ్వు నాకు రక్తాన్ని ఇవ్వు, నేను నీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను."
- సుభాష్ చంద్రబోస్



"విజయం అనేది ఒక శాస్త్రీయ మనస్తత్వంతో వస్తుంది - విశ్వాసం, శ్రమ, నిబద్ధత."
- సర్ సి.వి.రామన్



"మనమందరం గొప్ప పనులు చేయలేము, కానీ చిన్న పనులను గొప్ప ప్రేమతో చేయగలము."
- మదర్ థెరెసా



# పార్టీ సభ్యత్వానికి..ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

● ఇది పార్టీలో డబ్బు సంపాదించుకోవాలనే వారి కుట్ర ● నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు ● దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు ● అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి ● రేపు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారు" అని కవిత వ్యాఖ్యానించారు. 'అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై పార్టీ పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. "కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా?బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుంది. నేను రామన్న (కేటీఆర్)ను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదట్నుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న (కేటీఆర్). సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు బీఆర్ఎస్ కు పట్టిన జలగలు. వాళ్లిద్దరూ మా మంచి కోరుకునే వారు కాదు. హరీశ్, సంతోష్ అవినీతి వల్లే కేసీఆర్‌కు సీబీఐ మరక అంటింది. గతంలో పార్టీకి ఒక్క క్షణం చెడ్డపేరు రాగానే హరీశ్‌రావు వెళ్లి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలవలేదా? ఆయన ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో మాట్లాడి రెండో అభ్యర్థిని పెట్టాలని హరీశ్ రావు ప్రతిపాదించారు. ఓ బీజేపీ ఎమ్మెల్యే నాకు ఫోన్ చేసి చెబితే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లా. హరీశ్‌రావు ట్రబుల్ క్రియేట్ చేసి.. పరిష్కరించినట్లు నటిస్తారు.

2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ రావు విడిగా డబ్బులు ఇచ్చారు. ఆ డబ్బు కాళేశ్వరం అవినీతిది కాదా? 2009లో కేటీఆర్‌ను ఓడించేందుకు నాడు డబ్బు పంపారు. 2007 నుంచి నేను రోడ్డుపైనే ఉన్నాను. కేసీఆర్ ఆరోగ్యాన్ని, పార్టీని కాపాడాలని కేటీఆర్‌ను కోరుతున్నాను. ఆరడుగుల బుల్లెట్ ఇవాళ నన్ను గాయపరిచింది.. రేపు ఎవరిని గాయపరుస్తుందో? హరీశ్‌రావు కారణంగానే ఈటల రాజేందర్, జగ్గారెడ్డి మొదలైన వారంతా పార్టీ నుంచి బయటకు వెళ్లారు. దుబ్బాక, హుజురాబాద్‌లో పార్టీ ఓటమికి ఆయనే కారణం. హరీశ్‌రావు నక్క జిత్తులను గమనించాలి.

కేసీఆర్ వెంట నీడలా ఉండే సంతోష్‌కు ధనదాహం ఎక్కువ. హరితహారం మాటున గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరిట నకిలీ కార్యక్రమం చేపట్టారు. నిజామాబాద్‌లో నా ఓటమితో ప్రారంభించి.. కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి వరకు కుట్ర చేశారు. మాజీ ఎమ్మెల్యేల్లో చాలా మంది సంతోష్ బాధితులు ఉన్నారు. బీఆర్ఎస్ సాఫ్ట్‌వేర్ అయితే.. తెలంగాణ జాగృతి హార్డ్‌వేర్. పార్టీకి నా కంట్రిబ్యూషన్ లేదా? కేవలం హరీశ్ రావు, సంతోష్‌ది మాత్రమే ఉందా?మేకవన్నె పులులను పార్టీలో ఉంచుకుంటే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలి. కేసీఆర్ నిర్ణయాన్ని ప్రశ్నించలేను. మా కుటుంబంలో నలుగురికి ఫోన్ ట్యాపింగ్ నోటీసులు వచ్చాయి. కేటీఆర్‌కు సంబంధించిన వారి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. హరీశ్‌రావు, సంతోష్, శ్రవణ్‌లే ఫోన్ ట్యాపింగ్ చేయించారు. నేను ఏ పార్టీలోనూ చేరేది లేదు. ఇప్పుడు బాధలో ఉన్నా. రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటా. ఆ తర్వాత అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. నేను ప్రజల వద్దకే వెళ్తా"అని కవిత అన్నారు

## దొంగ చేతికి తాళాలిచ్చిన సీఎం రేవంత్

### కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎంత? చేయకపోతే ఎంత? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## పాలమూరులో యూరియాకు దిక్కు లేదు

● యూరియా కోసం రైతులు పడిగాపులు కాయడం కాంగ్రెస్ వైఫల్యమే ● సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటనపై బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పాలమూరు జిల్లాలో రైతులకు యూరియాకు దిక్కులేదని , యూరియా కోసం అన్నదాతలు పడిగాపులు కాయడం కాంగ్రెస్ వైఫల్యమేనని బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంత వ్యక్తి సీఎంగా ఉండి ఏం లాభం ? అని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటనలో చేసిన ఆరోపణలపై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు. యూరియా కోసం రైతులు తండ్లాడుతుంటే అసలు యూరియా కొరత లేదని రేవంత్ పేర్కొంటున్నారని, యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చిన వారు రైతులే కాదని పేర్కొనడం సరికాదన్నారు. యూరియా సమస్యను పెద్దగా చిత్రీకరిస్తున్నారని ఇంకో మంత్రి అనడం వారి చిత్తశుద్ధి, నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండేళ్లుగా పెండింగులో పెట్టారని, వ్యక్తిగత ప్రతిష్ట కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కొడంగల్ ఎత్తిపోతలను ఎన్జీటీలో కేసులు వేశారని రేవంత్ ఆరోపించడం హాస్యాస్పదం అన్నారు. వందల కేసులతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేసింది కాంగ్రెస్ పార్టీ నేనన్నారు. నాటి పాలమూరు వలసలు, కరువు, కన్నీళ్లకు కారణమే దశాబ్దాల కాంగ్రెస్, టీడీపీ పాలన అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు ప్రాతిపదిక అయింది .. పాలమూరు వెతలను శ్రీకృష్ణ కమిటీ ముందు ఉంచడం జరిగింది ఈ వెతలకు కారణం గత పాలకులు అన్న విషయం ప్రపంచానికి తెలుసునన్నారు. రెండేళ్లలో పాలమూరుకు ఏం చేశాడో రేవంత్ చెప్పాలన్నారు. ఏం అభివృద్ధి చేశాడని మరోసారి రేవంత్ రెడ్డికి సీఎంగా అవకాశం ఇవ్వాలి ? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంజూరైన మెడికల్ కళాశాలను కొడంగల్ కు తరలించిన రేవంత్ రెడ్డి కళాశాలల మంజూరు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు, ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేసింది కేసీఆర్ గారి హయాంలోనే అన్నది మరిచిపోవద్దు అని ఆయన తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీరు, పారిశుధ్యం, గ్రామాల నుండి మండలం, మండలం నుండి జిల్లాలకు రహదారులు నిర్మించడం జరిగింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లింది పాలమూరులో నివసించి ఉంటే తెలిసేది కదా అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. 52 సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఒక్క రూపాయి నిధులు గానీ, ఒక కొత్త కళాశాల గానీ తీసుకురావడంలో విఫలమయ్యారు అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిది చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు.

# చదువు తోటే అభివృద్ధి

● బీసీల అభివృద్ధికి చర్యలు చేపట్టండి ● 100 బీసీ హాస్టళ్ళు మంజూరు చేయండి ● హాస్టళ్ళలో 20 శాతం సీట్లు పెంచాలి ● సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చదువుతోటే బీసీల అభివృద్ధి సాధ్యమని అందుకోసం రాష్ట్రంలో వంద బీసీ హాస్టల్ మంజూరు చేయాలని అలాగే హాస్టల్లో 20% సీట్లు గెలిచారని జాతీయ విశ్వేశ్వర సంఘం అధ్యక్షులు ఎంపిఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి కృష్ణయ్య లేఖ రాశారురాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టల్ ను మంజూరు చేయుట కుప్రస్తుత కొనసాగుతున్న హాస్టల్లో 20 శాతం అదనపు సీట్లు పెంపుదల గురించి.ప్రభుత్వ దృష్టికి తీసుకు తీసుకువచ్చినది ఏమనగా రాష్ట్రంలో నీ అన్ని జిల్లాలలో బి.సి కాలేజీ హాస్టల్ ల పెద్ద ఎత్తున కాలేజీ హాస్టల్ లో సీట్ల కొట్టి డిమాండ్ ఉంది కానీ సీట్లు లభించడం లేదు ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, సంగారెడ్డి, నిజాంబాద్ జిల్లా హెడ్ క్వార్టర్లలో సీట్లు లభించడం లేదు వేలాది మంది విద్యార్థులు సీట్లు దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు ప్రైవేట్ హాస్టల్లో ఫీజులు బరించలేక చదువు మానుకుంటున్నారు కావున వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ కింది జిల్లాలలో తగురీతిగా మంజూరు చేయాలని విజ్ఞప్తి

1. హైదరాబాద్ జిల్లాలో 10 బాలికల హాస్టల్స్ 10 బాలుర హాస్టల్స్
2. మహబూబ్నగర్ జిల్లాలో 5 బాలికల హాస్టల్స్- 5 బాలుర హాస్టల్స్
3. సంగారెడ్డి జిల్లాలో 5 బాలికల హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్
4. వికారాబాద్ జిల్లాలో 5 బాలుర హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్
5 వరంగల్ జిల్లాలో 5 బాలికల హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్
6. నల్లగొండ జిల్లాలో 5 బాలికల హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్
7.వరంగల్ జిల్లాలో 5 బాలికల హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్
8. మేడ్చల్ జిల్లాలో 5 బాలికల హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్
9.రంగారెడ్డి జిల్లాలో 5 బాలికల హాస్టల్స్ 5 బాలుర హాస్టల్స్

పైన పేర్కొన్న విధంగా 100 బీసీ హాస్టలను మంజూరు చేయగలరని విజ్ఞప్తి... అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న హాస్టల్లో 30% సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీపై బట్ట కాల్చి మీద వేసేందుకు సీబీఐకి కేసు

● సీబీఐకి ఈ ప్రభుత్వం సహకరిస్తుందన్న నమ్మకం లేదు ● బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే చెప్పేందుకు ఇదంతా ● బీజేపీ ఎంపీ డికే అరుణ



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా.. సీబీఐ విచారణకు ఎందుకు ఇచ్చినట్టు అని ప్రభుత్వంను ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సీబీఐ మీద నమ్మకం లేదన్న కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు ఇచ్చినట్టు అని విమర్శించారు. బీజేపీపై బట్ట కాల్చి మీద వేసేందుకు సీబీఐకి కేసు అప్పగించారని.. సీబీఐకి ఈ ప్రభుత్వం సహకరిస్తుందన్న నమ్మకం తనకు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే చెప్పేందుకు.. ఇదంతా ఒక పన్నాగం అని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని, 20 నెలల కింద ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేదని డీకే అరుణ చెప్పారు. '20 నెలల కింద ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది. బీజేపీ పైన బురద జల్లేందుకే ఈ సీబీఐ విచారణ. బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పని చేస్తుంది. కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా సీబీఐ విచారణకు ఎందుకు ఇచ్చినట్టు. మేము అధికారంలో అవినీతి సొమ్మును కక్కిస్తామని అన్నారు. కానీ వారిని కాపాడడంలోనే బిజీగా ఉన్నారు. సీబీఐ మీద నమ్మకం లేదన్న కాంగ్రెస్.. సీబీఐకి ఎందుకు ఇచ్చినట్టు. బీజేపీపై బట్ట కాల్చి మీద వేసేందుకు సీబీఐకి ఇచ్చారు. సీబీఐకి ఈ ప్రభుత్వం సహకరిస్తుందని నమ్మకం లేదు. సాక్ష్యాలు ఇవ్వరు.. మాయం చేస్తారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే చెప్పేందుకు ఇదంతా ఒక పన్నాగం. బీఆర్ఎస్ హైడ్రామా ఆడుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే. కేసీఆర్ లేకుంటే కవిత ఎవరు' అని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. 'కేసీఆర్ వారసత్వం పోరాటం.. ఒకరి పైన ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. కేసీఆర్ సపోర్ట్ లేకుండా కాళేశ్వరంలో ఏదైనా జరిగిందా?. అవినీతికి బాధ్యత ఆ కుటుంబంలోని అందరిదే. లిక్కర్ కేసులో కవిత కూడా జైలుకు పోయి వచ్చింది. గద్వాలలో అభివృద్ధి కుంటుపడింది. అక్కడ ప్రజా ప్రతినిధికి ఎలాంటి సంబంధం లేదు. మెడికల్ కాలేజీలో మా ప్రయత్నం కూడా ఉంది. ఈ విషయంపై చర్చకు సిద్ధం. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో.. ఇదంటే ఆయనకు కోపం వస్తుంది. చేతకాని వాళ్ళు చాలా మాట్లాడుతారు. ఆయన చేతనయ్యి గెలవలేదు.. చావు తప్పి లొట్టపోయి గెలిచారు. మహబూబ్ నగర్ నా సొంత జిల్లా. నేను ఎక్కడో పోయి పోటీ పడలేదు. మా ఇంట్లో నుండే ఆయనకి రాజకీయ జీవితం.. మేము లేకపోతే అయన ఎక్కడ. కొమ్ములొచ్చి చాలా మాట్లాడుతున్నారు' అని డీకే అరుణ ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్ పార్టీనా..మజాకా

● ఎన్నికల ముందు హామీల జాతర ● ఎన్నికల తర్వాత చెప్పుల జాతర ● కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా కాంగ్రెస్ సర్కార్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులకు కేసీఆర్ చేసిన మేలు ప్రభాకర్ రావు వివరంగా చెప్పారు. కానీ ఆశ్చర్యం ఏందంటే సింగరేణి బెల్ట్‌లో ఉన్న 13 నియోజకవర్గాల్లో ఓడిపోయాం. ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూరు మంచిర్యాల, గోదావరి పరివాహక ప్రాంతంలోని రామగుండం, మంథని, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, సత్తుపల్లి, కొత్తగూడెంలో ఒక్క సీట్లో కూడా గెలవలేదు. దాని గురించి ఆలోచించాం. వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన 10 హామీల్లో 8 హామీలు పూర్తి చేశాం. రెండు పాక్షింగా మిగిలాయని చర్చించాం. 2023 డిసెంబర్ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. తర్వాత వచ్చిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కూడా పార్టీకి నష్టం జరిగింది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అవుతుంది. ఈ కాలంలో ఒక్కటి మాత్రం జరిగింది.. ఏ ఒక్కరిని అడిగినా అప్పుడే బాగుండేది అని అంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు అగమ్య గోచరంగా ఉందని అంటున్నారు. ముఖ్యంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. యూరియా సంక్షోభం తీవ్రంగా ఉంది. రాత్రి పూటనే లైన్లు కడుతున్నారు. ఎన్నికల ముందు హామీల జాతర.. ఇప్పుడేమో చెప్పుల జాతర అన్నట్టుగా పీఏసీఎస్ కేంద్రాల వద్ద రైతులు చెప్పులు పెట్టి యూరియా కోసం నిరీక్షిస్తున్నారు. భయంకరంగా చెప్పులు కనబడుతున్నాయి. ఆనాటి రోజులు రేవంత్ రెడ్డి తీసుకొచ్చాడు అని రైతులు మండిపడుతున్నారు. రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు.. ప్రజలు మా చేతుల్లో మోసపోవాలని కోరుకుంటారు అని రేవంత్ రెడ్డి అన్నాడు.. అదే చేశాడు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ అన్నారు.

### మోకిల్లా విల్లా ప్రాజెక్ట్‌పై

# విచారణ జరిపించాలి



### బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు. ఇక సందీప్ రావును కేసులో ఎందుకు చేర్చ లేదంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలోకి వెళ్ళాలా? వద్దా? అని కవిత ఊగిసలాడుతున్నారని అనిపిస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఆ ఎమ్మెల్సీలపై పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదంటూ కవితపై ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అలాగే నగర శివార్లలోని ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూములు విషయం సైతం చెప్పాల్సిందన్నారు. కాళేశ్వరం విచారణపై రెండేళ్ళ సమయం వృథా చేసిందంటూ రేవంత్ రెడ్డిప్రభుత్వంపై మండిపడ్డారు. సంతోష్ రావు ఈ స్థాయిలో ఆస్తులు ఎలా సంపాదించారో కూడా విచారణ జరిపించాలన్నారు. అయితే తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల మెదక్ ఎంపీగా గెలవలేదని స్పష్టం చేశారు. ఇది నూటికి నూరు శాతం కరెక్ట్ అని ఆయన పేర్కొన్నారు.

# ఎకరా రూ.101 కోట్లు

● మరోసారి భూముల వేలానికి సిద్ధమైన రేవంత్ సర్కార్ ● 18.67 ఎకరాలను వేలం వేయనున్న సర్కార్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం మరోసారి భూముల వేలానికి సిద్ధమైంది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని ప్రభుత్వ భూములను అమ్మేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అయింది. రాయదుర్గ్‌లోని సర్వే నంబర్ 83/1లో ఉన్న 18.67 ఎకరాలను సర్కార్ వేలం వేయనుంది. ఎకరా రూ.101 కోట్లకు విక్రయించనున్నట్లు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ) ప్రకటించింది. ఇదే ధరకు అమ్ముడుపోతే.. దాదాపుగా రూ.1900 కోట్లు ప్రభుత్వంకు రానున్నాయి. ఒకవేళ వేలంలో పోటీ ఉంటే.. మరింత ఎక్కువ సొమ్ము సర్కార్ ఖాతాలో చేరుతుంది. గత నెలలో తెలంగాణ ప్రభుత్వం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించిన విషయం తెలిసిందే. ఎకరం రూ.70 కోట్లు పలకగా.. గోద్రెజ్ ప్రాపర్టీస్ కొనుగోలు చేసింది. కేపీహెచ్‌బీ భూముల ద్వారా ప్రభుత్వంకు రూ.547 కోట్లు వచ్చాయి. ఈ భూముల కోసం గోద్రేజ్ ప్రాపర్టీస్‌తో పాటు అరబిందో రియల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోక బిల్డర్ వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు పోటీపడ్డాయి. ఎకరాకు రూ.40 కోట్లను కనీస ధరగా నిర్ణయించగా.. గోద్రెజ్ అత్యధిక ధరతో బిడ్ దాఖలు చేసింది. అంతకుముందు కూడా భూముల వేలం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చింది.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న ఇద్దరు సీనియర్ జర్నలిస్టులను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడబ్ల్యూజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర రావును ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు ను వారు పరామర్శించారు.

రామారావు ఎడమకాలు తుంటి విరగడంతో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఈసీఐఎల్ లోని ఆయన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఫెడరేషన్ నాయకులు మామిడి సోమయ్య, ఆనందం తో పాటు రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జెమిని నాగరాజు, మేడ్చల్ జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, నాయకులు గడ్డమీది అశోక్, కొండా సంజీవ్ కుమార్ తదితరులు రామారావు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, మిషన్ భగీరథ, డివిజన్-ఖమ్మం
సంక్షిప్త టెండరు ప్రకటన
సంక్షిప్త టెండరు ప్రకటన నెం. 01/2025/2025-26, తేది: 02-09-2025
"1) ఖమ్మం జిల్లాలోని ఖమ్మం గ్రామీణ మండలం దరీదులోని పడమటితండాలో PWS పథకం పెరుగుదల" వద్ద వివిధ పనుల కోసం అర్హత కలిగిన సివిల్ కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో బిడ్‌లు ఆహ్వానించబడ్డాయి. అంచనా వ్యయం రూ.9.50 లక్షలు". షెడ్యూల్‌లు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో 08.09.2025 నుండి 15.09.2025 వరకు మ॥ 3:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. బిడ్‌లు 17.09.2025న సా॥ 4.00 గంటలకు తెరవబడతాయి. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యంబి ఇంట్ర, డివిజన్, ఖమ్మం
DIPR.RO.No.7560-PP/CL/Advt/1/2025-26 , Dt: 03-09-2025

IN THE HIGH COURT OF KARNATAKA,
KALABURAGI BENCH, KALABURAGI
MFA No. 201739 OF 2019

MANAGER BAJAJ ALLAINS,
GENERAL INSURANCE CO.,LTD.,
OFFICE CODE NO. 1827,
1ST FLOOR FLAT NO. 115, BAVANA TOWERS,
S.D. ROAD, SECUNDRABAD-500003.
REPTED BY ITS AUTHORISED SIGNATORY.

(VIDE POLICY NO. 00-13-1827-1831-4000035,
VALID FROM 21/11/2012 TO MIDNIGHT OF 20/11/2013)
... APPELLANT
(BY SRI. SUDARSHAN M., ADVOCATE)
V/S
SMT. RACHAMMA W/O LATE CHAKALI ANJANNA (DOBHI),
AGED ABOUT: 31 YEARS, OCC: HOUSEHOLD,
R/O RAMTRITAM (RAMTIRTAM),
NAYAKAL MANDAL, DISTRICT: MEDAK (AP)
NOW AT BIDAR, C/O RAJKUMAR S/O BABURAO,
H.NO. 15/4/37, KUMBARWADA, TALUK: BIDAR,
DISTRICT: BIDAR-585330.
AND OTHERS
.... RESPONDENTS

TO RESPONDENT:
6. MD SALEEM
AGE: 41 YEARS. OCC: BUSINESS,
NO. 2-29, HUDNOOR (V),
NAYAKAL MANDAL,
DIST: MEDAK (A.P)
Appeal From the Judgement / Award / Order passed on 01.04.2019 in MVC No.374/2016 on the file of the ADDL. SENIOR CIVIL JUDGE AND MEMBER MACT, BIDAR..
Whereas the above named appellant has preferred 1.A. 1/2019 for condone the delay of 21 days in filing the above appeal.
Nonce is hereby given to you to appear in this Court either in person or through Counsel duly instructed or through some one authorized by law, to act for you in the above appeal at 10.30 a.m. on 25.09.2025 in case you intend to contest the appeal. If you fail to appear, the same will be dealt with, heard and decided in your absence.
Issued under my hand and the seal of this Court, this the 14th day of August, 2025.
By order of the Commission,
ASST. REGISTRAR

## రాజనీతిలో దారి తప్పుతున్న అమెరికా!

అంతర్జాతీయ రాజకీయాల్లో మైత్రి అనేది కేవలం పరస్పర ప్రయోజనాల లావాదేవీ కాదుబీ అది విశ్వాసం, గౌరవం, అవగాహనల సమ్మేళనం. కానీ అమెరికా ఇటీవల చూపిస్తున్న వైఖరి ఈ మూడు మూలసూత్రాలను బలహీనపరుస్తోంది. ఏ అంతర్జాతీయ విభేదం అయినా, దాన్ని తక్షణ ఘర్షణగా కాకుండా, సంభాషణకు దారి తీసే అవకాశంగా చూడాలి. పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తి అభిప్రాయం మాత్రమే అనిపించినా, వాటి వెనుక ఉన్న ఆలోచనా విధానం అమెరికా రాజకీయ వ్యవస్థలో పెరుగుతున్న అసహనాన్ని ప్రతిబింబిస్తోంది. రష్యా చమురు కొనుగోలు విషయంలో భారత్పై ఒత్తిడి తేవడం, అలాగే భారత సమాజంలోని ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడంబీఇవి మైత్రి పునాదులను కదిలించే చర్యలే. గత మూడున్నర దశాబ్దాలుగా భారత్ అమెరికాకు కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు, వ్యూహాత్మక మిత్రుడిగా కూడా నిలిచింది. శీతల యుద్ధం తర్వాత కాలంలో, ఆర్థిక మరియు వ్యూహాత్మక భాగస్వామ్యంతో రెండు దేశాలు ఒకరికొకరు మద్దతుగా నిలిచాయి. ఆఫ్ఘనిస్తాన్లో తాలిబాన్ పాలన కూలగొట్టిన తర్వాత పునర్నిర్మాణంలో భారత్ పోషించిన పాత్రను అమెరికా బహిరంగంగా ప్రశంసించింది. అలాగే, సముద్ర భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, ఆసియా–పసిఫిక్ వ్యూహంలో కూడా భారత్ ఎప్పుడూ అమెరికా వైపు నిలిచింది. 2001లో 9/11 దాడుల తరువాత ఉగ్రవాద వ్యతిరేక పోరులో భారత్, అమెరికా పక్కనే నిలిచింది. ఆఫ్ఘనిస్తాన్ పునర్నిర్మాణంలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల్లో భారత్ చేసిన పెట్టుబడులు అమెరికా లక్ష్యాలకు అనుకూలంగా ఉన్నాయి. 2008లో అణు ఒప్పందం ద్వారా వ్యూహాత్మక సంబంధాలు కొత్త స్థాయికి చేరాయి. ఇండో%–%పసిఫిక్ వ్యూహం, క్వాడ్ అలయెన్స్ వంటి బహుళపక్ష వేదికల్లో భారత్ కీలక పాత్ర పోషించింది. యునైటెడ్ నేషన్స్లో, కొన్ని కీలక తీర్మానాల సమయంలో అమె రికా కోరిన విధంగా ఓటు వేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

అయితే ఇటీవలి కాలంలో అమెరికా విదేశాంగంలో అస్థిరత ఎక్కువైంది. పాకిస్తాన్ విషయంలో ఒకప్పుడు ఉగ్రవాదానికి కేంద్రంగా విమర్శించిన అమెరికా, ఇప్పుడు మళ్లీ ఆ దేశంతో సాన్నిహిత్యం పెంచే ప్రయత్నం చేస్తోంది. సిరియాలో ఒకసారి సైనిక జోక్యం, మరోసారి చర్చల వైపు మలుపు తిప్పడం విధానంలో స్పష్టత లేకపోవడాన్ని చూపుతుంది. మధ్యప్రాచ్యంలో ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా సైన్యాన్ని వెనక్కి తీసుకోవడం, కానీ అక్కడి స్థిరత్వంపై స్పష్టమైన వ్యూహం లేకపోవడం కూడా మిత్రదేశాలకు అనుమానాలను పెంచుతోంది. ఆసియాలో చైనాను ఎదుర్కొనే క్రమంలో భారత్తో సాన్నిహిత్యం పెంచినా, రష్యా అంశంలో భారత్పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ ధోరణిని బయట పెడుతోంది.

భారత్ మాత్రం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడి విదేశాంగ ధోరణి ఎప్పుడూ పరస్పర గౌరవం, సమాన అవకాశాలు, స్వతంత్ర నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. రెండు దేశాల మధ్య సంబంధాలు బలంగా ఉండాలంటే, సంభాషణ ఎప్పుడూ గౌరవభావంతో, స్పష్టతతో జరగాలి. విమర్శలు, ఒత్తిడులు కాకుండా, సహకారం, అవగాహన, పరస్పర ప్రయోజనాలు ప్రధానంగా ఉండాలి. భారత్ వంటి స్వతంత్ర నిర్ణయాధికారాన్ని గౌరవించే దేశంతో, అమెరికా 'అధికారపు ధోరణి'తో వ్యవహరిస్తే అది ప్రతికూలఫలితాన్ని ఇస్తుంది. భారత్ రష్యా చమురు కొనుగోలు కొనసాగించడం, దాని ఇంధన భద్రతా అవసరాలపై ఆధారపడి తీసుకున్న నిర్ణయం. ఈ అంశాన్ని అమెరికా అర్థం చేసుకోకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలకు నష్టం కలిగిస్తుంది. మైత్రి అంటే ఒకరికొకరు నిర్ణయాలను గౌరవించడం, కానీ ఒత్తిడి తేవడం కాదు.

ద్వైపాక్షిక చర్చలు అనేవి రెండు దేశాలు కూర్చొని తమ సమస్యలు, అవసరాలు, మరియు భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుకునే ఒక ముఖ్యమైన ప్రక్రియ. ఇది కేవలం అధికారిక సమావేశం కాదు, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, నమ్మకం పెంచుకోవడానికి ఉపయోగపడే వేదిక. ప్రపంచ రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కొత్త సమస్యలు వస్తాయి, కొత్త అవకాశాలు కూడా వస్తాయి. ఈ మార్పులను ఎదుర్కొనడానికి, పరస్పరం లాభం కలిగే నిర్ణయాలు తీసుకోవడానికి, ఇలాంటి చర్చలు చాలా అవసరం.

ఈ చర్చల్లో రాజకీయ విషయాలే కాకుండా వాణిజ్యం, సాంస్కృతిక మార్పిడి, రక్షణ, విద్య, ఆరోగ్యం, పర్యావరణం వంటి అనేక రంగాలు వస్తాయి. ఉదాహరణకు, ఒక దేశానికి చమురు అవసరం ఉంటే, మరో దేశానికి టెక్నాలజీ అవసరం ఉంటుంది. ఇలాంటి అవసరాలను సమతుల్యం చేసే మార్గం ఈ చర్చల ద్వారానే దొరుకుతుంది. అసలు ద్వైపాక్షిక చర్చల లక్ష్యం, రెండు దేశాలకు కూడా లాభం కలిగేలా ("విన్%–%విన్" పద్ధతిలో) నిర్ణయాలు తీసుకోవడం. ఒక పక్షానికే లాభం కలిగించే ఒప్పందాలు ఎక్కువకాలం నిలవవు. గతంలో ఇలాంటి ఒప్పందాలు విఫలమైన అనేక ఉదాహరణలు ఉన్నాయి.

అమెరికా భారత్పట్ల సున్నితత్వం లేకుండా, తక్కువ గౌరవంతో లేదా రాజకీయ ఒత్తిడి ధోరణితో వ్యవహరిస్తే, దీని ప్రతికూల ప్రభావం కేవలం భారత్%–%అమెరికా సంబంధాలపైనే కాకుండా, అమెరికా యొక్క అంతర్జాతీయ ప్రాధాన్యంపైనా తీవ్రంగా పడుతుంది. మొదటగా, ఆర్థిక నష్టం. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి. 1.4 బిలియన్ జనాభా, మధ్యతరగతి వర్గం వేగంగా పెరుగుతుండటం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరించడయిఇవి అమెరికా కంపెనీలకు అపారమైన అవకాశాలను ఇస్తున్నాయి. కానీ, అమెరికా భారత్తో సంబంధాలను చెడగొడితే, ఈ మార్కెట్ నుండి అమెరికా వ్యాపారాలు వెనక్కి నెట్టబడతాయి. దానివల్ల కేవలం ఎగుమతులు మాత్రమే కాకుండా, పెట్టుబడులు, సంయుక్త వ్యాపారాలు, టెక్నాలజీ మార్పిడిబీ ఇలా అన్నింటిని కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

రెండవది, వ్యూహాత్మక నష్టం. ఆసియా%–%పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతున్న సమయంలో, భారత్ అమెరికాకు ఒక సహజ వ్యూహాత్మక భాగస్వామి. భారత్ లేకుండా అమెరికా ఈ ప్రాంతంలో చైనాను సమతుల్యం చేయడం కష్టమవుతుంది. భారత్తో మైత్రి దెబ్బతింటే, అమెరికా ఈ ప్రాంతంలో తన ప్రభావాన్ని కోల్పోయి, చైనా, రష్యా, మరియు ఇతర బ్లాక్స్ మరింత బలపడే పరిస్థితి వస్తుంది. మూడవది, భద్రతా పరమైన నష్టం. భారత్ ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో, సముద్ర భద్రతలో, సైబర్ సెక్యూరిటీలో అమెరికాకు విశ్వసనీయ భాగస్వామి. భారత నౌకాదళం హిందూ మహాసముద్రం నుండి దక్షిణ%–%తూర్పు ఆసియా వరకు కీలక భద్రతా పాత్ర పోషిస్తుంది. అమెరికా ఈ సహకారాన్ని కోల్పోతే, తన నౌకాయాన మార్గాల భద్రత, సైనిక సమాచార పంచుకోవడం, వ్యూహాత్మక స్థావరాల వినియోగంబీ అన్నిటిలోనూ పరిమితులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

నాలుగవది, ప్రతిష్టా నష్టం. భారత్తో మూడు దశాబ్దాలుగా కొనసాగిన మైత్రి సంబంధాలు దెబ్బతింటే, ప్రపంచంలోని ఇతర దేశాలు అమెరికా స్థిరత్వంపై సందేహం వ్యక్తం చేస్తాయి. "ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశంతో సుదీర్ఘ మైత్రిని కాపాడలేకపోతే, అమెరికా కొత్త మైత్రులను ఎలా కొనసాగిస్తుంది?" అనే ప్రశ్న తలెత్తుతుంది. దీని ఫలితంగా అమెరికా పబ్లిక్ డిప్లొమసీ బలహీనపడుతుంది. ఐదవది, అంతర్జాతీయ శక్తి సమీకరణాల గ్లోబల్ శక్తి సమతుల్యత మార్పు. భారత్ అమెరికా నుండి దూరమైతే, అది సహజంగానే బ్రిక్స్ , ఎస్ సి ఓ , గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ వంటి మైత్రి బ్లాకుల్కు మరింత దగ్గరవుతుంది. ఇవి ఇప్పటికే అమెరికా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయ శక్తులుగా ఎదుగుతున్నాయి. భారత్ ఈ బ్లాక్లో ప్రభావం పెంచితే, అమెరికా యొక్క అంతర్జాతీయ ఆధిపత్యానికి పెద్ద సవాలు అవుతుంది.

ఆరవది, దీర్ఘకాల ప్రభావం. భారత్ కేవలం ఒక ప్రస్తుత మిత్రదేశం కాదు, భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, టెక్నాలజీ రంగాన్ని, మరియు భౌగోళిక రాజకీయాలను ప్రభావితం చేసే దేశం. ఇలాంటి దేశాన్ని కోల్పోవడం అనేది అమెరికా భవిష్యత్తు శక్తిని తగ్గించుకోవడమే అవుతుంది. ఇది ఒకసారి జరిగితే, తిరిగి పూర్వ స్థాయికి తీసుకురావడం చాలా కష్టం.

మొత్తానికి, భారత్తో మైత్రిని కాపాడుకోవడం అమెరికాకు ఒక ఎంపిక కాదు, అవసరం. మూడు దశాబ్దాలుగా నమ్మకంగా నిలిచిన భాగస్వామిని కోల్పోవడం అనేది అమెరికా భవిష్యత్తు శక్తి, ప్రతిష్ట, మరియు ప్రపంచంలో ప్రభావాన్ని స్వయంగా తగ్గించుకోవడమే అవుతుంది. ఆర్థిక, వ్యూహాత్మక, భద్రతా, సాంస్కృతికబీఇలా అన్ని రంగాల్లో భారత్ ఒక అప్రతిహత భాగస్వామి. అందుకే అమెరికా తన వైఖరిని సున్నితంగా, గౌరవంతో, మరియు పరస్పర ప్రయోజనాలను కాపాడే విధంగా మార్చుకోవాలి. ఇలా చేస్తేనే రెండు దేశాలు కలసి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొని, ప్రపంచానికి ఒక స్థిరమైన, శక్తివంతమైన మైత్రి మోడల్ను చూపగలవు.

# అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ కొత్త దారులు

- ట్రంప్ విధానాలతో ప్రపంచ వాణిజ్యంలో కొత్త అంతరాలు
- ఒకే మార్కెట్పై ఆధారపడే పరిస్థితి ఎంత ప్రమాదకరమో తెలిసింది
- తాజా పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్న భారత్
- అనేక దేశాలను సంఘటిత పరిచే ప్రయత్నాలు
- అమెరికా ఆధిపత్య ధోరణులను తిప్పి కొట్టే చర్యలు

**తేజస్విని**
**హైదరాబాద్**

ప్రపంచ వాణిజ్యంలో జరుగుతున్న మార్పులు ప్రతి దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త దిశల్లోకి నడిపిస్తున్నాయి. అమెరికా–చైనా మధ్య కొనసాగిన వాణిజ్య యుద్ధం తరువాత అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. అధిక సుంకాలు, రక్షణాత్మక విధానాలు, అంతర్జాతీయ వాణిజ్యంలో వచ్చిన అంతరాయాలు అనేక దేశాలను ఒకే మార్కెట్పై ఆధారపడే పరిస్థితి ఎంత ప్రమాదకరమో గ్రహింపజేశాయి. ఈ పరిణామాలను సమీక్షించిన భారత్, తన వ్యాపార మార్గాలను విస్తరించే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. దేశీయ మార్కెట్ శక్తివంతమైనదే అయినా, ప్రపంచ వ్యాప్త మార్కెట్లలో తన స్థానం బలపడితేనే ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక భద్రత లభిస్తుందని భారత ప్రభుత్వం స్పష్టంగా గుర్తిం చిం ది .ట్రంప్ శకం లో వచ్చిన రక్షణాత్మక విధానాలు, అధిక సుంకాలు భారత ఎగుమతులపై కొత్తసవాళ్లు విసిరాయి. అయితే, ఈసవాళ్లను వెనుకడుగు వేయకుండా అవకాశాలుగా మలచుకోవడమే భారత వ్యూహం. "ఒకే మార్కెట్పై ఆధారపడటం ప్రమాదకరం" అన్న ఆర్థిక సూత్రాన్ని దృష్టిలో పెట్టుకుని, వాణిజ్య శాఖ మంత్రి పియుష్ గోయల్ నేతృత్వంలో భారతదేశం తన వాణిజ్య భాగస్వా మ్యాలను విస్తరించుకుంటోంది. చిలీ, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈ ఎఫ్ టి ఏ ), యునైటెడ్ కింగ్డమ్ , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ , ఖతర్, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో జరుగుతున్న ఒప్పందాలు, అమెరికాను పక్కన పెట్టి కూడా భారత ఎగుమతులకు కొత్త ద్వారాలు తెరుస్తున్నాయి. ఇవి కేవలం వ్యాపార ఒప్పందాలు కాదుబీభారతావనిని అంతర్జాతీయ వాణిజ్యంలో శక్తివం తమైన, స్థిరమైన కేంద్రముగా నిలబెట్టే దీర్ఘకాలిక వ్యూహపథాలు.

వాణిజ్యశాఖ మంత్రి పియుష్ గోయల్ చెప్పినట్టు, కేవలం దేశీయ డిమాండ్ మీద ఆధారపడడం భవిష్యత్లో సవాళ్లకు దారితీస్తుంది. అందుకే భారత్ కొత్త వాణిజ్య భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడంపై దృష్టి పెట్టింది. చిలీ, యూరో పియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్, యునైటెడ్ కింగ్డమ్, యునైటెడ్ అరబ్ ఎమిరే ట్స్, ఖతర్, దక్షిణాఫ్రికా వంటి అనేక దేశాలతో చర్చలు జరిపి, ఎగుమతులకు కొత్త ద్వారాలను తెరవడం ప్రారంభమైంది. ఈ ఒప్పందాలు కేవలం తాత్కాలిక లాభాలకే కాదు, దీర్ఘకాలిక వ్యాపార భద్రత, పెట్టుబడి పెరుగుదల, సాంకేతిక సహకారం వంటి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి.

యునైటెడ్ కింగ్డమ్తో కుదిరిన ఉచిత వాణిజ్య ఒప్పందం ఈ వ్యూహానికి మంచి ఉదాహరణ. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి వెళ్లే ఉత్పత్తులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయి. వస్త్రాలు, ఆభరణాలు, వాహన భాగాలు, ఔషధాలు వంటి రంగాల్లో ఎగుమతులు మరింత వేగంగా పెరిగే అవకాశం ఉంది. మరోవైపు యుకే నుంచి భారత్కు వచ్చే పరికరాలు, మద్యం, యంత్రాలు వంటి ఉత్పత్తులపై సుంకాలు తగ్గడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకు నాణ్య మైన ఉత్పత్తులు లభిస్తాయి. ఇది రెండు దేశాల వ్యాపారాన్ని పెంచడమే కాకుం డా, ఉపాధి అవకాశాలను కూడా విస్తరిస్తుంది.

ఆఫ్రికా ఖండం కూడా భారత ఎగుమతులకు విస్తారమైన అవకాశాలను అందిస్తోంది. వాహనాలు, పాల ఉత్పత్తులు, ఔషధాలు, యంత్రాలు వంటి ఉత్పత్తుల ను ఆఫ్రికా దేశాలకు పంపుతూ, బదులుగా బంగారం, వజ్రాలు, వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకునే మార్గాలను భారత్ అన్వేషిస్తోంది. ఇదే విధం గా లాటిన్ అమెరికా దేశాలతో వ్యవసాయం, ఖనిజాలు, ఆహార ప్రాసెసిం గ్ రంగాల్లో భాగస్వామ్యం పెరుగుతోంది. ఈ మార్కెట్లు ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో, భారత్ ఉత్పత్తులకు ఇక్కడ విస్తారమైన డిమాండ్ లభిస్తోంది. భారత్ ఇప్పటివరకు కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు మంచి ప్రగతి అయినప్పటికీ, దీన్ని మరింత బలపర్చడానికి కొన్ని కీలకమైన వ్యూహాలు అవసరం. మొదటగా, ఎగుమతుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అంతర్జా తీయ మార్కెట్లలో పోటీ తీవ్రమైనది, కాబట్టి ఉత్పత్తులు కేవలం తక్కువ ధరలో ఉంటే సరిపోదు, ప్రపంచ ప్రమాణాలకు తగిన నాణ్యత ఉండాలి. ఈ దిశలో ఉత్పత్తి సాంకేతికతను అప్గ్రేడ్ చేయడం, పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం తప్పనిసరి.

రెండవది, ఎగుమతుల రకాలను విస్తరించడం అవసరం. ప్రస్తుతం భారత్ ఎక్కువగా వస్త్రాలు, ఆభరణాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాల వంటి కొన్ని రంగాలపైనే ఆధారపడుతోంది. దీనికి తోడు యంత్రాలు, ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ పరికరాలు, రక్షణ సామగ్రి, అంతరిక్ష సాంకేతిక ఉత్పత్తులు వంటి అధిక విలువ కలిగిన వస్తువుల ఎగుమతులను పెంచితే, దేశానికి మరింత ఆదాయం వస్తుంది. మూడవది, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు ఎగుమతుల దారిలో పూర్తి మద్దతు ఇవ్వాలి. వీటి దగ్గర మంచి ఉత్పత్తులు ఉన్నా, అంతర్జాతీయ మార్కెట్లలో వాటిని ప్రదర్శించే వేదికలు, అవసరమైన మార్కెటింగ్ సామర్థ్యం లేకపోవడం సమస్య. ప్రభుత్వం ఈ పరిశ్రమలకు శిక్షణ, ఆర్థిక సహాయం, ఎగుమతి ప్రక్రియలో సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తే, ఇవి కూడా గ్లోబల్ మార్కెట్లో బలమైన స్థానాన్ని సంపాదిస్తాయి. అదే సమయంలో, లాజిస్టిక్స్ మరియు రవాణా రంగాన్ని బలపరచడం తప్పనిసరి. పోర్టుల వద్ద సరుకు కస్టమ్స్ క్లియరెన్స్ త్వరగా జరిగేలా సదుపాయాలను పెంచాలి. రవాణా సమయాన్ని తగ్గించేలా రైల్వే, రహదారి, విమాన సరకు సేవలను ఆధునికీకరించాలి. సముద్ర రవాణా ఖర్చులను తగ్గించడం కూడా ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని పెంచుతుంది.

మరొక ముఖ్యమైన వ్యూహం, కొత్త మార్కెట్లలో భారత ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ సృష్టించడం. కేవలం తక్కువ ధరలకే కాదు, నాణ్యత, విశ్వసనీయత, పర్యావరణానికి అనుకూలత వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాలి. దీని కోసం అంతర్జాతీయ ప్రదర్శనలు, వాణిజ్య మేళాలు, విదేశీ ప్రమోషన్ క్యాం పెయిన్లు చేయడం ఉపయోగకరం. చివరిగా, వాణిజ్య విధానాల్లో చురుకుదనం ఉండాలి. ప్రపంచంలో రాజకీయ, ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. కాబట్టి ఒప్పందాలను సకాలంలో సవరించడం, కొత్త అవసరాలకు అనుగుణంగా నిబంధనలు మార్చడం అవసరం. అంతర్జాతీయ సమస్యలపై వ్యాపార భాగస్వాములతో నిరంతర సంభాషణ కొనసాగించడం వలన మార్కెట్లలో నమ్మకం




పెరుగుతుంది.

ఈ వ్యూహాలను అమలు చేయడం కేవలం పత్రాలపై నిర్ణయాలతో ఆగిపోకుండా,అన్ని స్థాయిలలో చర్యలు తీసుకోవాలి. మొదటగా, ఎగుమతుల నాణ్యతను పెంచడం కోసం ప్రతి ఉత్పత్తి వర్గానికి ప్రత్యేక ప్రమాణాలను రూపొందించాలి. ఉత్పత్తి కర్మాగారాలపై క్రమం తప్పని తనిఖీలు చేసి, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించకపోతే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలి. ఈ విధానం వల్ల భారత ఉత్పత్తులు నాణ్యత విషయంలో ప్రపంచంలో మంచి పేరు తెచ్చుకుంటాయి. తరువాత, ఉత్పత్తి రకాలను విస్తరించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ రం గం కలిసిపనిచేయాలి. పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్డి ) కేంద్రాలకు ప్రోత్సా హకాలు ఇవ్వాలి. ఉదాహరణకు, సోలార్ ఎనర్జీ పరికరాల ఉత్పత్తి కోసం ప్రత్యేక పారిశ్రామిక మండలాలు ఏర్పరిస్తే, భవిష్యత్తులో ఆ రంగం గ్లోబల్ మార్కెట్లో భారత ప్రధాన ఎగుమతి వనరుగా మారుతుంది. చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు ఇవ్వడంలో అమలు దశ చాలా ముఖ్యమై నది. వీటికి ఆన్లైన్ ఎగుమతి శిక్షణా కార్యక్రమాలు, అంతర్జాతీయ కస్టమర్లతో ప్రత్యక్షంగా మాట్లాడే వేదికలు కల్పించాలి. అలాగే, బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు ఇవ్వడం, ఎగుమతి హామీ పథకాలతో వీటి ఆర్థిక భారం తగ్గించడం అవసరం.

లాజిస్టిక్స్ రంగాన్ని బలపరచడం కోసం ఆధునిక సాంకేతికతను వినియోగిం చాలి. ఉదాహరణకు, పోర్టులలో ఆటోమేటెడ్ కస్టమ్స్ క్లియరెన్స్ వ్యవస్థ అమ లు చేస్తే, సరుకు నిల్వ సమయం గణనీయంగా తగ్గుతుంది. రవాణా వ్యవస్థల్లో డిజిటల్ ట్రాకింగ్ పద్ధతులు తీసుకురావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది, సరుకు సమయానికి గమ్యానికి చేరుతుంది. బ్రాండ్ ఇమేజ్ నిర్మాణంలో భార తీయ ఉత్పత్తులకు ఒకేతరహా గుర్తింపు (బ్రాండింగ్ లోగో లేదా ట్యాగ్లైన్) ఇవ్వా లి. విదేశీ వినియోగదారులకు 'ఇది భారత్ నుంచి వచ్చిన ఉత్పత్తి' అని గుర్తిం చగలిగే ప్రత్యేక గుర్తింపు ఉంటే, మార్కెట్లో నమ్మకం పెరుగు తుంది. దీని కి తోడు, పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తులపై ప్రత్యేక ముద్ర ఇవ్వడం వల్ల అభి వృద్ధి చెందిన దేశాల్లో డిమాండ్ పెరుగుతుంది. ఈ చర్యలన్నింటి ఫలితంగా భారత్ అంతర్జాతీయ వాణిజ్యంలో స్థిరమైన స్థానా న్ని సంపాదిస్తుంది. ఒకే దేశంపై ఆధారపడకుండా విభిన్న మార్కెట్లలో వ్యాపా రం జరపడం వలన ఏదై నా ప్రాంతంలో సమస్య వచ్చినా మొత్తం ఎగుమతులపై పెద్దగా ప్రభావం ఉండ దు. దీర్ఘకాలంలో ఇదిదేశ ఆర్థికవ్యవస్థకు బలమైన రక్షణకవచంగా మారు తుంది. భారత్ ఇప్పటివరకు అమెరికాను ప్రధాన వాణిజ్య భాగస్వామిగా చూసింది. ఐటీ సేవలు, ఔషధాలు, వస్త్రాలు, ఆభరణాలు వంటి అనేక రంగా ల్లో అమెరికా మార్కెట్ నుంచి పెద్దఎత్తున ఆదాయం వచ్చింది. కానీ అమెరికా విధానాలు ఒక్కసారిగా మారే అవకాశం ఉండడం, ట్రేడ్ వార్లాంటి సంఘ టనలు జరగడం వల్ల ఒక్క దేశంపై అధిక ఆధారపడటం ప్రమాదకరమని భారత ప్రభుత్వం గ్రహించింది. అందుకే, అమెరికా తప్ప ఇతర దేశాలతో వాణిజ్య సంబంధా లను బలపరచడం అనివార్యమైంది.

యూరోపియన్ దేశాలు, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాలపై దృష్టి పెట్టడం వల్ల మార్కెట్ విస్తరణ జరుగుతుంది. ఉదాహరణకు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు ఖతర్ వంటి దేశాలతో చేసిన వాణిజ్య ఒప్పందాలు భారత ఉత్పత్తులకు తక్కువ సుంకాలు, సులభమైన ప్రవేశ మార్గాలను అందిస్తున్నాయి. ఇవి కేవలం గల్ఫ్ ప్రాంతానికి మాత్రమే కాకుండా, ఆఫ్రికా మరియు యూరప్ మార్కెట్లకు కూడా గేట్వేగా పనిచేస్తాయి.

ఆఫ్రికా దేశాలతో వాణిజ్యం పెరగడం భారత్కు ద్వంద్వ లాభం ఇస్తుంది. ఒకవైపు భారతీయ వాహనాలు, పాల ఉత్పత్తులు, ఔషధాలు, వ్యవసాయ యంత్రాలు ఆఫ్రికాలో మంచి మార్కెట్ సంపాదిస్తాయి. మరోవైపు ఆఫ్రికా నుంచి బంగారం, వజ్రాలు, వ్యవసాయ పంటలు దిగుమతి చేసుకోవడం వల్ల పరస్పర లాభం కలుగుతుంది. ఈ విధమైన బార్టర్ మాదిరి ఒప్పందాలు వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి.

లాటిన్ అమెరికా దేశాలు, ముఖ్యంగా చిలీ, పెరూ, బ్రెజిల్ వంటి దేశాలతో సంబంధాలు పెరగడం కూడా భారత్కు ఉపయోగకరంగా మారుతుంది. ఈ దేశాలు కాపర్, లిథియం వంటి ఖనిజ సంపదలో సమృద్ధిగా ఉండటం వల్ల, భారత్ తన పరిశ్రమల అవసరాలను తీరుస్తూ, ప్రతిగా తమ ఉత్పత్తులను అక్కడికి ఎగుమతి చేయగలదు. ఈ విధంగా దీర్ఘకాలిక వనరుల భద్రతను సాధించవచ్చు. ఇక యూరప్ విషయంలో, యునైటెడ్ కింగ్డమ్తో ఉచిత వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ఒక ముఖ్య మైలురాయి. ఇది భారత వస్తువులు, సేవలు అక్కడ తక్కువ సుంకాలతో ప్రవేశించడానికి దారితీస్తుంది. బ్రెగ్జిట్ తర్వాత యుకే కొత్త వాణిజ్య భాగస్వాములను వెతుకుతుండటం, భారత్కు అదనపు అవకాశం కల్పించింది.

ఈ అన్ని చర్యల ఫలితంగా, అమెరికా మార్కెట్లో ఎటువంటి అంతరాయం వచ్చినా భారత ఎగుమతులు పెద్దగా దెబ్బతినవు. విభిన్న దేశాలతో బలమైన సంబంధాలు ఉండటం వలన వాణిజ్యం స్థిరంగా కొనసాగుతుంది. ఇది దేశ ఆర్థిక వృద్ధికి మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెరగడానికి కూడా దోహదం చేస్తుంది. భవిష్యత్తులో భారత వాణిజ్య దృష్టి కేవలం లాభాలను పెంచడంపై మాత్రమే కాకుండా, స్థిరమైన మరియు సమతుల్య వృద్ధిని సాధించడంపై ఉండాలి. గ్లోబల్ మార్కెట్లో పోటీ రోజు రోజుకి పెరుగుతోంది.

అందువల్ల, భారత వ్యాపా ర వ్యూహం రెండు ప్రధాన సూత్రాలపై ఆధారపడాలిబీవైవిధ్యీకరణ (మార్కెట్లు, ఉత్పత్తులు, భాగస్వాములు విస్తరించడం) మరియు విలువ ఆధారిత ఉత్పత్తులు (కేవలం ముడి సరుకులు కాకుండా, అధిక సాంకేతికత కలిగిన ఉత్పత్తులను ఎగుమతి చేయడం).

మొదటగా,సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, అంతరిక్ష సాంకేతికత వంటి రంగాల్లో భారత్ గ్లోబల్ లీడర్గా ఎదగాలి. ఈ రంగాల్లో పెట్టుబడులు పెంచడం, పరిశోధనకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా దీర్ఘకాలంలో అధిక విలువ కలిగిన ఎగుమతులు సాధ్యమవుతాయి. రెండవది, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల్లో చురుకుదనం కొనసాగించాలి. ప్రతి ప్రాంతంతో ప్రత్యేక వాణిజ్య విధానం ఉండాలి. ఉదాహరణకు, ఆఫ్రికా కోసం వనరుల మార్పిడి ఒప్పందాలు, యూరప్ కోసం పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తుల ఎగుమతులు, ఆసియా–పసిఫిక్ కోసం సాంకేతిక సేవల ఒప్పందాలు కుదుర్చుకోవాలి.

మూడవది, ఎగుమతుల మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తీసుకెళ్లాలి. భారత పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే సరుకు రవాణా నెట్వర్క్ పూర్తిగా ఆధునిక సాంకేతికతతో పనిచేయాలి. లాజిస్టిక్స్ ఖర్చు తగ్గితే ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లో మరింత పోటీ పడగలవు. నాలుగవది, "మేడ్ ఇన్ ఇండియా" అనే గుర్తింపును అంతర్జాతీయ బ్రాండ్గా మార్చాలి. ఈ లోగో కేవలం నాణ్యతకు గుర్తుగా కాకుండా, విశ్వసనీయత, పర్యావరణానికి అనుకూలత, సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించాలి.

చివరిగా, వాణిజ్యానికి మానవ వనరుల శక్తిని జోడించాలి. యువతకు అంతర్జాతీయ మార్కెట్ అవసరాలు, భాషా పరిజ్ఞానం, వ్యాపార చర్చల నైపుణ్యాలు నేర్పాలి. ఇది కేవలం ఎగుమతుల పెరుగుదలకే కాదు, భారతీయ వ్యాపార ప్రతినిధులు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపేలా చేస్తుంది. ఈ విధంగా, దీర్ఘకాల దృష్టితో వ్యూహాలు రూపొందించి, వాటిని క్రమపద్ధతిగా అమలు చేస్తే, భారత్ గ్లోబల్ వాణిజ్యంలో ఒక అపార శక్తిగా ఎదుగుతుంది. అమెరికా వంటి ఒక్కో దేశంపై ఆధారపడకుండా, ప్రపంచంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో బలమైన స్థానం కలిగి ఉండటం వల్ల ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం, సమతుల్యం వస్తాయి. ఇది 21వ శతాబ్దంలో భారత ఆర్థిక భవిష్యత్తును సురక్షితంగా, శక్తివంతంగా నిలబెడుతుంది.

మొత్తంగా, అమెరికా–కేంద్రీకృత వాణిజ్య ఆధారాన్ని తగ్గిస్తూ, చిలీ, యూరప్, గల్ఫ్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి విభిన్న మార్కెట్లతో బలమైన సంబంధాలను నిర్మించడం ద్వారా భారత్ తన ఎగుమతుల భవిష్యత్తును మరింత స్థిరంగా, శక్తివంతంగా మార్చుకుంటోంది. నాణ్యత, వైవిధ్యీకరణ, ఆధునిక మౌలిక సదుపాయాలు, బ్రాండ్ ఇమేజ్, మానవ వనరుల అభివృద్ధిఈ అన్ని అంశాలను సమన్వయం చేస్తే, భారత్ కేవలం వాణిజ్య భాగస్వామి కాదు, గ్లోబల్ మార్కెట్లో ఒక విశ్వసనీయ నాయకుడిగా ఎదగగలదు. ఇది ఆర్థిక స్వావలంబనకే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా భారత ప్రభావాన్ని మరింత బలపరచే దిశగా కీలకమైన అడుగు అవుతుంది.

# మోడీ సర్కార్కు స్ట్రాటజీతో రాహుల్ సవాళ్లు

**సయ్యద్ నిసార్ అహ్మద్**
**780 101 9343**

కాలం ఎపుడూ ఒకేలా ఉండదు అని అటుంటాం. అది రాజకీయాలలో మాత్రం సరిగా సరిపోతుంది. దేశంలో గత పదేళ్ళ నుంచి మోడీ ప్రభంజనం సాగినా వాటికి బీట్లలు వారే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఒకపుడు రాహుల్ గాంధీని పప్పుగా సంభోదించిన బీజేపీ నేతలకు ఇపుడ ఆయన నిప్పుల కనిపిస్తున్నారు. ఇదే కాలం మహిమ. రాజ్యాంగ పరిరక్షణ పేరుతో జనంలోకి దూసుకెళ్లిన రాహుల్ గాంధీ గత లోక్ సభ ఎన్నికల్లో అబ్ కి బార్ చార్ సౌవ్ పార్ అన్న నరేంద్ర మోడీ అతివిశ్వాసానికి గట్టికొట్టారు. తాజాగా మోడీ అక్రమంగా అధికారంలోకి వచ్చారంటూ ఓట్ చోర్ గద్ది ఛోడ్ నినాదంతో రాహుల్ గాంధీ మొదలెట్టిన ఉద్యమంలో యావత్తు ఇండియా కూటమి భాగస్వామ్యమైంది. ఈ ఉద్యమానికి చీఫ్ ఎలక్షన్ కమిషన్ (సీఈసీ) నుంచి సవాళ్లు కూడా మొదలయ్యాయి. దీంతో ఈ వ్యవహారం సీఈసీ వర్సెస్ ఇండియా కూటమి అన్నట్లుగా మారుతుందని బీజేపీ ఊపిరిపీల్చుకొనే ప్రయత్నం చేసింది. కానీ ఎన్డీయే సర్కార్ తో సీఈసీ ములాఖత్ అయిందని విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి వాటిని జనంలోకి బలంగా తీసుకెళ్లేందుకు తాజాగా తీసుకొన్న నిర్ణయం మాత్రం దేశ రాజకీయాలలో చర్చాంశనీయంగా మారుతోంది. తాజాగా ఇండియా కూటమి సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించడం ఇపుడు ఆసక్తిపెంచుతోంది.

ఇదిలావుంటే కర్నాటక, మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరుగుతోందని, ఓటర్ల జాబితాల్లో చోటు చేసుకుంటున్న అక్రమాలపై గళమెత్తుతున్న విపక్ష నేత రాహుల్ గాంధీపై సీఈసీ వార్నింగ్ కు దిగిన విషయం తెలిసిందే. వీటిపై వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయండి, లేకపోతే క్షమాపణలు చెప్పాలని సీఈసీ జ్ఞానేష్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే విపక్షాలు కోరినట్లు ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ ల్లో సీసీ ఫుటేజ్ ఇవ్వబోమని తేల్చిచెప్పేశారు. దీనిపై మండిపడుతున్న విపక్షాలు ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్ల జాబితాలో నుంచి ఏకంగా 65 లక్షల ఓటర్లను తొలగించి, ఆ వివరాలను బయటపెట్టేందుకు కూడా నిరాకరిస్తున్న సీఈసీపై ఆగ్రహంగా ఉన్న సుప్రీంకోర్టు తిరిగి వాటిని ఆన్ లైన్ లో పెట్టాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఈసీ బీహార్లో జిలాల వారీగా వాటి వివరాలు బయటపెట్టింది. అయితే వాటి తొలగింపును మాత్రం సమర్థించుకుంటోంది. ఈ మేరకు రాహుల్ గాంధీ లేవనెత్తిన ఆరోపణల్ని తిప్పికొడుతూ తమ చర్యల్ని సమర్థించుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ పై అభిశంసన తీర్మానానికి విపక్షాలు



సిద్ధమవుతున్నాయి. ఈ నేతలు విపక్షాల నేతలు సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. సుప్రీంకోర్టు జడ్జీల తరహాలోనే సీఈసీపైనా అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు రాజ్యాంగం అవకాశం కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలతో సీఈసీ జ్ఞానేష్ కుమార్ తొలగింపు కోరుతూ విపక్షాలు తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇండియా కూటమిపై ఆయన చేసిన విమర్శలను ఇందుకు కారణంగా చూపే అవకాశం ఉంది. అయితే ఇది అమలు కావాలంటే మాత్రం పార్లమెంట్లో మూడింటి రెండొంతుల ఎంపీల మెజార్టీ అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిపక్షాల అభిశంసన తీర్మానం సఫలం కావడం సాధ్యంకాకపోవచ్చు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)ని పదవి నుండి తొలగించడం అంత సులభం కాదు. ఈ ప్రక్రియ సుప్రీం కోర్టు న్యాయమూర్తి తొలగింపు ప్రక్రియను పోలి ఉంటుంది. దీనికి పార్లమెంటు ఉభయ సభలు, అంటే లోక్సభ, రాజ్యసభ, రెండింటిలోనూ రెండు వంతుల మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందాలి. ప్రస్తుతం పార్లమెంటులో ఎన్డీయే కూటమికి బలమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో ఇండీయా కూటమి ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందే అవకాశాలు దాదాపుగా లేవు. కానీ ఈ తరహా ప్రయోగం ద్వారా దేశ వ్యాప్తంగా బీజేపీ వ్యతిరేక వాతావరణం ఏర్పడుటకు మాత్రం ఆస్కారముంది. గతంలో విపక్షాలను గట్టిగా టార్గెట్ చేసే స్ట్రాటజీలో సఫలమైన ఎన్డీయేకు ఈ సారి ఇండియా కూటమి స్ట్రాటజీ మాత్రం మింగుడుపడటంలేదు. సీఈసీ నుంచి ఎన్ని గట్టి కౌంటర్లు వస్తున్నా రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంలో వణకు కుండా గట్టిగా నిలబడటమే ఇపుడు ఇండియా కూటమికి ఓ బలమైన అస్త్రంగా అందొచ్చింది. ఇది అధికార పక్షాన్ని ఇరుకున పెట్టడానికి, ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఇండియా కూటమి ఎంచుకొన్న స్ట్రాటజీ బలంగా ఉందని రాజకీయ వర్గాల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఇండీ కూటమి ప్రధానంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు అనుకూలంగా సీఈసీ పనిచేయడం లేదని ఆరోపిస్తోంది. ఈ అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రభుత్వంపై , ఎన్నికల కమిషన్పై ఒత్తిడి పెంచి, ఎన్నికల ప్రక్రియలో సంస్కరణలు తీసుకురావాలని ప్రతిపక్షం భావిస్తోంది. ఈ చర్య ద్వారా ప్రజల మనసుల్లో అనుమానాలు సృష్టించడం రాబోయే ఎన్నికల కోసం ఒక బలమైన వేదికను నిర్మించుకోవడం కూడా ప్రతిపక్షం లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందకపోయినప్పటికీ దేశ రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు ఇది దారితీస్తుంది. అభిశంసన తీర్మానం సభలో పెడితే మాత్రం ప్రతిపక్షం అధికార పక్షం మధ్య వాదోపవాదాలకు ఆస్కారముంటుంది. దీంతో ఈ అంశం ఇంకా ప్రజల్లో బలంగా వెళ్లేందుకు ఆస్కారమవుతోంది. ఇది ఊహించే వ్యూహాత్మకంగా ఇండియా కూటమి ఈ దిశగా అడుగులేస్తోందని చెప్పవచ్చు. అయితే విపక్షాలు సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తే మాత్రం అది బీహార్ ఎన్నికల వేళ పెను సంచలనమే కానుంది. ఎందుకంటే బీహార్ లో ఇప్పటికే 65 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఈ చర్యల్ని ఈసీ సమర్థించుకోలేక ఇబ్బందులు పడుతోంది. మరోవైపు సుప్రీంకోర్టు కూడా ఈసీని ఈ విషయంలో ఏకిపారేస్తోంది. ఇలాంటి సమయంలో విపక్షాలు ఈ చర్చను బీహార్ ఎన్నికల్లో వాడుకునేందుకు ఇదే మంచి అవకాశంగా మారనుంది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అమెజాన్ ఇండియా టెక్ ఇన్ఫ్లుఎన్సర్ ప్రోగ్రామ్ ప్రారంభం

## ఒక లక్షకి పైగా క్రియేటర్లతో అమెజాన్ ఇన్ఫ్లుఎన్సర్ నెట్వర్క్ విస్తృతి

భారతదేశంలో ఆన్లైన్ షాపింగ్ అభివృద్ధిని క్రియేటర్లు మరింతగా ఉపయోగించుకోవచ్చనే ఉద్దేశ్యంతో, అమెజాన్ ఇండియా తన ప్రత్యేకమైన టెక్ ఇన్ఫ్లుఎన్సర్ ప్రోగ్రామ్ ను ప్రారంభించింది. స్మార్ట్ఫోన్లు, ల్యాప్టాప్లు, కెమెరాలు వంటి గ్యాడ్జెట్ల పై సమగ్ర సమాచారాన్ని అందిస్తూ, కొనుగోలు నిర్ణయాల్లో వినియోగదారులకు సహాయపడేలా ఈ ప్రోగ్రామ్ డిజైన్ చేయబడింది.ఇప్పటికే 1 లక్షకు పైగా ఫ్యాషన్, లైఫ్స్టైల్, ఫిట్నెస్, టెక్నాలజీ తదితర విభాగాల్లో క్రియేటర్లు అమెజాన్ ఇన్ఫ్లుఎన్సర్ ప్రోగ్రామ్ లో భాగంగా ఉన్నారు. ఈ కొత్త టెక్ స్పెషలైజ్డ్ ప్రోగ్రామ్ ద్వారా, క్రియేటర్లకు తాజా ప్రొడక్ట్స్ పై ముందస్తు యాక్సెస్, ఎక్స్క్లూసివ్ బ్రాండ్ డీల్స్, మానిటైజేషన్ అవకాశాలు, అడ్వాన్స్డ్ వర్క్షాప్స్, మరియు అమెజాన్ లీడర్లతో నెట్వర్కింగ్ వంటి అనేక లాభాలు అందించబోతున్నారు. ఈ ప్రోగ్రామ్ టెక్-క్రియేటర్లకు తగిన సపోర్ట్ తో పాటు అమెజాన్.ఇన్ ప్లాట్ఫాంపై తమ కంటెంట్ను వ్యాపింపజేసుకునే అవకాశం కల్పిస్తుంది. క్రియేటర్లు తమ కమ్యూనిటీతో మరింతగా కనెక్ట్ అవుతూ, రాజీవ్ మఖ్నీ, సమీరా రెడ్డి, అంకుర్ వారికూ వంటి ప్రముఖుల అమెజాన్ ద్వారా తమ ప్రభావాన్ని పెంచుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ ను అమెజాన్ బెస్ట్ ఇన్ టెక్ అవార్డ్స్ సందర్భంగా ఢిల్లీలో ప్రకటించారు. టి.ఐ.పి. తో పాటు, అమెజాన్ లైవ్, క్రియేటర్ యూనివర్సిటీ, ఎలివేట్ వంటి కార్యక్రమాల ద్వారా



అమెజాన్ ఇండియాలో క్రియేటర్ ఏకానమీని మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తోంది.

## రియల్మీ 15టి భారత మార్కెట్లో ఆకర్షణీయంగా ఆవిష్కరణ

### ప్రీమియం డిజైన్, ఫ్లాగ్షిప్ కెమెరా



రియల్మీ 15టీ స్మార్ట్ఫోన్ భారతదేశంలో అధికారికంగా విడుదలైంది. ఇది 50ఎంపీ ముందు మరియు వెనుక కెమెరాలతో వస్తున్న ఏకైక స్మార్ట్ఫోన్గా నిలిచింది. 7000ఎంఏహెచ్ టైటాన్ బ్యాటరీ, 4000నిట్ 4ఆర్ కర్వ్డ్ ప్లస్ అమోలెడ్ డిస్ప్లే, మరియు మెటా టెక్చర్డ్ మ్యాట్ ఫినిష్తో దీని డిజైన్ అద్భుతంగా ఉంటుంది. 7.79 మిమీ మందం మరియు 181 గ్రాముల తూగుతో దేశంలోనే అతి తేలికపాటి పెద్ద బ్యాటరీ ఫోన్గా నిలుస్తోంది.మీడియాటెక్ డైమెన్సిటీ 6400 మ్యాక్స్ 5జీ ప్రాసెసర్, ఐపీ66/68/69 వాటర్ రెసిస్టెన్స్, 6050మిమీ² కూలింగ్ సిస్టమ్ వంటి ఫీచర్లతో రియల్మీ 15టి బలమైన పనితీరును అందిస్తుంది. మూడు స్టోరేజ్ వేరియంట్లలో (8+128జిబి ₹18,999 నుండి), సెప్టెంబర్ 2 నుండి ప్రీ బుకింగ్లు ప్రారంభమై, సెప్టెంబర్ 6న మొదటి అమ్మకాలు ప్రారంభం అవుతాయి. ఫ్లిప్కార్ట్, రియల్మీ.కామ్, మరియు ఆఫ్లైన్ స్టోర్లలో లభ్యమవుతుంది.

## కరీంనగర్లో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఫండ్ తొలి శాఖ ప్రారంభం

### తెలంగాణలో విస్తరణలో భాగంగా కరీంనగర్లో తొలి శాఖ

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, దేశంలో అతిపెద్ద ఫండ్ హౌస్లలో ఒకటిగా, సెప్టెంబర్ 3, 2025న తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ పట్టణంలో తమ తొలి శాఖను ప్రారంభించింది. మంకమ్మతోటలోని గ్రౌండ్ ఫ్లోర్, నెం: 7-2-954 లో ఈ శాఖను ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ప్రాంతీయ అధిపతి శ్రీనివాస్ అచంట ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ చానెల్ భాగస్వాములు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోన్ హెడ్ రమణ నారాయణ మాట్లాడుతూ, "వినియోగదారులకు సులభమైన ఆర్థిక పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం. ఈ శాఖ ప్రారంభం మాకు కీలకమైన మార్కెట్లో విస్తరణకు ఒక మైలురాయిగా నిలుస్తుంది," అని తెలిపారు. ప్రస్తుతం ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఫండ్ రూ.10.44 లక్షల కోట్ల ఓఏయుఎం (జూలై 2025 నాటికి), 480 పైగా శాఖలు, 12.4 మిలియన్ కస్టమర్లతో సేవలందిస్తోంది. మరిన్ని సేవల కోసం ఐ-ఇన్వెస్ట్ ఐపీఆర్ యాప్ ద్వారా లావాదేవీలు చేయవచ్చు.

## హ్యుండాయ్ క్రెటా ఎలక్ట్రిక్లో మూడు కొత్త వేరియంట్లు

### 510 కి.మీ వరకు మైలేజీతో క్రెటా ఎలక్ట్రిక్



హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, తమ క్రెటా ఎలక్ట్రిక్ లైనప్ను విస్తరిస్తూ మూడు కొత్త ఫీచర్-లోడెడ్ వేరియంట్లను ప్రకటించింది. 42 కిలోవాట్ గంట బ్యాటరీతో క్రెటా ఎలక్ట్రిక్ ఎక్సెలెన్స్, ఎగ్జిక్యూటివ్ టెక్ వేరియంట్లు మరియు 51.4 కిలోవాట్ గంట బ్యాటరీతో ఎగ్జిక్యూటివ్ (ఓ) వేరియంట్లను ప్రవేశపెట్టింది. కొత్త వేరియంట్లతో గరిష్ఠంగా 510 కి.మీ (51.4 కిలోవాట్) మరియు 420 కి.మీ (42 కిలోవాట్) వరకు డ్రైవింగ్ రేంజ్ను అందిస్తోంది. వినియోగదారుల నిర్వంధం లేకుండా సమ్మకంగా ప్రయాణించేలా ఈ కొత్త వేరియంట్లు రూపొందించబడ్డాయి.ప్రతి వేరియంట్కు ఆధునిక సాంకేతికత, సౌకర్యవంతమైన ఫీచర్లు అందించబడుతున్నాయి సంస్థ డైరెక్టర్ తరుణ్ గార్గ్ తెలిపారు. వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో/ఆపిల్ కార్ప్లే, డాష్క్యామ్, రియర్ వైర్లెస్ ఛార్జర్ వంటి ఫీచర్లు అన్ని వేరియంట్లలోనూ లభించనున్నాయి. అదనంగా, కొత్త మాట్ బ్లాక్, షాడో గ్రే కలర్ ఆప్షన్లు, ఎకో-ఫ్రెండ్లీ లెదర్ సీట్స్, స్మార్ట్ పానోరమిక్ సన్రూఫ్ వంటి ఫీచర్లతో క్రెటా ఎలక్ట్రిక్ మరింత ప్రీమియంగా మారింది. ధరలు ₹18.02 లక్షల నుండి ₹24.39 లక్షల వరకు ఉంటాయి.

## అర్బన్ కంపెనీ ఐపిఒ సెప్టెంబర్ 10న ప్రారంభం

### రూ.1900 కోట్లు విలువైన ఐపిఒ



అర్బన్ కంపెనీ లిమిటెడ్, రూ.1900 కోట్ల విలువైన ప్రారంభ ప్రజా పోషణ (ఐపిఒ)ని సెప్టెంబర్ 10, 2025న ప్రారంభించనుంది. షేరు ధర శ్రేణి ₹98 నుండి ₹103గా నిర్ణయించబడింది. కనీసంగా 145 షేర్లకు బిడ్ వేసి, ఆ తర్వాత 145 షేర్ల మల్టిపుల్స్లో అప్లై చేయవచ్చు. ఉద్యోగుల కోసం ₹9 డిస్కౌంట్ కూడా అందుబాటులో ఉంది. ఈ ఐపిఒలో ₹472 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు ₹1428 కోట్ల విలువైన షేర్లను ప్రస్తుత ఇన్వెస్టర్లు అమ్మకానికి ఉంచుతున్నారు.ఫ్రెష్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధులను టెక్నాలజీ అభివృద్ధి, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, కార్యాలయాల లీజ్ చెల్లింపులు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. 75% షేర్లు క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బిడ్డర్లకు, 15% నాన్-ఇన్స్టిట్యూషనల్ బిడ్డర్లకు, 10% రిటైల్ బిడ్డర్లకు కేటాయించనున్నారు. కోటక్ మహీంద్రా, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్మాన్ సాక్స్, జెఎం ఫైనాన్షియల్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. షేర్లు ఎన్ఎస్ఈ, బిఎస్ఈ లలో లిస్టింగ్ కు పోతున్నాయి.

## జీరోహార్మ్, హెల్తీఫైమి, విజయా డైగ్నొస్టిక్స్ భాగస్వామ్యం

### న్యూట్రాస్యూటికల్స్ ప్రభావాన్ని నిజకాలంలో ట్రాక్ చేసే సదుపాయం



జీరోహార్మ్ సైన్సెస్, హెల్తీఫైమి మరియు విజయా డయాగ్నొస్టిక్స్తో కలిసి భారతదేశంలోనే మొట్టమొదటి రియల్-టైమ్ ఎవిడెన్స్ ఆధారిత న్యూట్రాస్యూటికల్ పరిష్కారాన్ని ప్రారంభించింది. ఈ కొత్త ఆవిష్కరణ ద్వారా వినియోగదారులు కార్బ్ లేదా న్యూట్రాస్యూటికల్ను తీసుకున్న తర్వాత తమ గ్లూకోజ్ స్థాయిలలో వచ్చే మార్పులను నిరంతర గ్లూకోజ్ పర్యవేక్షణ (సిజిఎం) సెన్సార్ల ద్వారా గంటల వ్యవధిలోనే గమనించగలుగుతారు. ఈ డేటాను హెల్తీఫైమి ప్లాట్ఫామ్ ద్వారా విశ్లేషించడం ద్వారా పూర్తిగా వ్యక్తిగత, ఆధారాలతో కూడిన అనుభవాన్ని అందిస్తోంది.ఇప్పటివరకు వాగ్దానాలపై ఆధారపడిన సప్లిమెంట్ మార్కెట్లో, జీరోహార్మ్ శాస్త్రీయ ఆధారాలను ఉపయోగించి వినియోగదారుల ఆరోగ్యంపై స్పష్టమైన ప్రభావాన్ని చూపించే దిశగా ముందడుగు వేసింది. "ప్రూఫ్ ఓవర్ ప్రామిస్" అనే బ్రాండ్ క్యాంపెయిన్తో మార్కెట్లోకి వచ్చిన ఈ విధానం, ఆరోగ్య పరిశ్రమను గెస్వర్క్ నుండి గణనీయమైన ఫలితాల దిశగా మలుపుతోంది.

## హైదరాబాద్లో సమున్నతి, నాబార్డ్ నిర్వహించిన 5వ ఎఫ్పీఓ కాన్క్లేవ్

### భవిష్యత్తు సిద్ధమైన ఎఫ్పీఓలకు కీలక భాగస్వామ్యాలు



భారతదేశంలోని అగ్రి వాల్యూ చైన్ ఎన్టెబ్లర్ సమున్నతి మరియు నాబార్డ్ సంయుక్తంగా నిర్వహించిన 5వ ఎఫ్పీఓ కాన్క్లేవ్ సెప్టెంబర్ 3, 2025న హైదరాబాద్లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభమైంది. "భవిష్యత్తు సిద్ధమైన ఎఫ్పీఓ వ్యవస్థ కోసం స్థిరమైన భాగస్వామ్యాలు" అనే థీమ్తో జరిగిన ఈ కాన్క్లేవ్లో పాలసీ మేకర్లు, పరిశ్రమ నాయకులు, రైతు సంఘాలు ఒకే వేదికపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా "స్టేట్ ఆఫ్ ది సెక్టర్" రిపోర్ట్ను విడుదల చేయడం జరిగింది.సమున్నతి ఫౌండర్ - సీఈఓ అనిల్ కుమార్ మాట్లాడుతూ, "ప్రపంచంలో క్లైమెట్ మార్పులు, ట్రేడ్ మార్పుల మధ్య భారత రైతులు గ్లోబల్ సొల్యూషన్ ప్రొవైడర్లుగా మారేందుకు సిద్ధంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. కోర్డేవా అధ్యక్షుడు సుబ్రతో గీడ్ మహాలిల శక్తీకరణపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఓలామ్ అగ్రి గ్రూప్ సీఓఓ ముత్తుకుమార్ మాట్లాడుతూ, "సాంకేతికత ద్వారా రైతులకు నేరుగా మార్కెట్ లభించేందుకు అవకాశాలు పెరుగుతున్నాయి" అన్నారు. ఈ కాన్క్లేవ్ రైతు సంఘాలు, పాలక వ్యవస్థలు, పరిశ్రమల మధ్య గట్టి సంబంధాలు నెలకొల్పే వేదికగా నిలిచింది.

## టర్కిష్ ఎయిర్లైన్స్ మిస్రాటాకు ఫ్లైట్లు తిరిగి ప్రారంభం

### లిబియాలో మూడో గమ్యస్థానంగా మిస్రాటా చేరిక



టర్కిష్ ఎయిర్లైన్స్ 2015లో నిలిపిన మిస్రాటా విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ట్రిపోలీ, బెంగాజీ తరువాత మిస్రాటా లిబియాలో ఈ సంస్థకు మూడవ గమ్యస్థానం. మిస్రాటా-ఇస్తాంబుల్ మధ్య సేవలు బోయింగ్ 737-78ల విమానాలతో వారంలో మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం ఇ నిర్వహించబడతాయి. ప్రయాణికులు సెప్టెంబర్ 9, 2025 వరకు టిక్కెట్లు బుకింగ్ చేసుకుంటే, ఇస్తాంబుల్ నుండి మిస్రాటాకు డాలర్లు 349 మరియు మిస్రాటా నుండి ఇస్తాంబుల్కు డాలర్లు 249 నుంచి ప్రయాణించవచ్చు.ఈ కొత్త సేవ ప్రారంభాన్ని టర్కిష్ ఎయిర్లైన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ముస్తఫా యాల్ట్ అభినందించారు. "ఆఫ్రికా అభివృద్ధి చెందుతున్న సమయంలో మేము ఈ కొత్త గేట్వేలను అందించడానికి సిద్ధంగా ఉన్నాం".



# లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు

ఇంటర్నెట్ డెస్క్: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాలతో ముగిశాయి. లోహరంగంలో కొనుగోళ్లు, జీఎస్టీ సానుకూల ప్రభావం, అంతర్జాతీయ మార్కెట్ ధోరణి వంటి అంశాలను మార్కెట్ సెంటిమెంట్ను బలపర్చాయి. సెన్సెక్స్ 409 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 24,700 మార్క్ దాటింది. పండగ సీజన్ వేళ.. ప్లాట్ఫామ్ ఫీజు పెంచిన జొమాటో ఈ ఉదయం 80,295.99 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ మధ్యలో 80,004.60కి పడిపోయింది. ఆ తర్వాత పుంజుకొని ఇంట్రాడేలో 80,671.28 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 409.83 పాయింట్ల లాభపడి 80,567.71 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 115.35 పాయింట్లు పెరిగి 24,694.95 వద్ద స్థిరపడింది.

స్టాక్ మార్కెట్ సమాప్తి %౦% ప్రధాన సూచీలు: బుధవారం రోజున బిఎస్ఇ సెన్సెక్స్ 409.83 పాయింట్లు పెరిగి 80,567.71 వద్ద ముగిసింది. అదే విధంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 135.45 పాయింట్లు లాభపడి 24,715.05 వద్ద ముగిసింది. ఈ లాభాలకు ముఖ్యంగా మెటల్ స్టాక్స్ లో వచ్చిన ర్యాలీ, మరియు జీఎస్టీ కౌన్సిల్ సమావేశంపై పెట్టుబడిదారుల్లో ఉన్న నమ్మకమే కారణాలు. టాటా స్టీల్ 5.90% లాభంతో టాప్ గెయినర్గా నిలవగా, ఇన్ఫోసిస్, ఎన్.టి.పి.సి., టీసీఎస్ వంటి సంస్థలు నష్టాల్లో ముగిశాయి.

ముఖ్య అప్డేట్స్ %౦% రంగాల పరిణామాలు: భారతీయ రూపాయి యుఎస్ డాలర్తో పోలిస్తే 9 పైసలు పుంజుకుని 88.06 వద్ద ముగిసింది. లూపిన్కు యుఎస్ఎఫ్డిఎ నుండి జెనరిక్ రిస్పిరిటోర్ ఇంజెక్షన్కు అనుమతి వచ్చింది. అలాగే, ఇండియా డిఫెన్స్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ప్రైవేట్ రంగం నుండి ఉత్పాదనాత్మకమైన భాగస్వామ్యం కనిపిస్తోందని ఈక్విరస్ సెక్యూరిటీస్ పేర్కొంది. 2001లో ప్రైవేట్ రంగపు ఉత్పత్తి శాతం తక్కువగా ఉండగా, ఇప్పుడు అది 25%కి చేరింది. అయితే, జెట్ ఇంజిన్లు, హైఎండ్ ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో ఇంకా ప్రగతి అవసరముంది.

# హెూండా ఎలివేట్ కి పండుగ ప్రత్యేక రూపాంతరాలు, కొత్త ఇంటీరియర్లు

లిస్ట్ అయిన భారతదేశపు ప్రముఖ సైబర్సెక్యూరిటీ కంపెనీ టి.ఎ.సి. సెక్యూరిటీ, కొత్తగా సోసిప్పై.ఏఐ అనే ఏఐ ఆధారిత ఎస్.ఒ.సి. 2 కంప్లయన్స్ ఆటోమేషన్ ప్లాట్ఫామ్ ను ప్రారంభించింది. ఇది చిన్న స్టార్టప్ నుండి పెద్ద సంస్థల వరకు రెండు వారాల్లోనే ఎస్.ఒ.సి. 2 కంప్లయన్స్ సిద్ధతను సాధించేందుకు సహాయపడుతుంది. ఈ ప్లాట్ఫామ్ టి.ఎ.సి. యొక్క ఈఎస్ఓఎఫ్ సూటులో భాగంగా ప్రవేశపెట్టబడింది.సోసిప్పై.ఏఐ ద్వారా ఆడిట్ వాల్ట్, ఏఐ రెమిడియేషన్ గైడ్స్, మరియు 1350 ఆటోమేటెడ్ చెక్స్ అందుబాటులో ఉంటాయి. ఇది ఎడబ్ల్యూఎస్, జిసిపి, అజూర్ వంటి క్లౌడ్

ప్లాట్ఫామ్స్తో సూటిగా ఇంటిగ్రేట్ అవుతుంది. సీఈఓ సర్టిఫికేషన్ సహా వార్షిక ఫ్లాన్ను ₹2.37 లక్షల నుంచి ప్రారంభించనున్న టి.ఎ.సి., మార్కెట్లో ఉన్న ఖరీదైన పరిష్కారాలను సగం ధరకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.టి.ఎ.సి. సెక్యూరిటీ ఫౌండర్ %౦% సిఇఒ త్రిష్నీత్ అరోరా మాట్లాడుతూ, "ఎస్.ఒ.సి. 2 కంప్లయన్స్ అంటే అధిక ఖర్చులు, క్లిష్టత, కన్సల్టెంట్లపై ఆధారపడే అవసరం అనే అభిప్రాయాన్ని మేము మార్చుతున్నాం. సోసిప్పై తో కంప్లయన్స్ ఇప్పుడు సులభమైనది, వేగవంతమైనది, అందుబాటులో ఉండేది అవుతోంది" అని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా 6,000 కస్టమర్లకు సేవలందిస్తున్న టి.ఎ.సి, వచ్చే ఏడాది 10,000 కంపెనీలను సోసిప్పై పై తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. అంతేగాక, టి.ఎ.సి. ఈ కొత్త పరిష్కారంతో తన రెవెన్యూ డైవర్సిఫికేషన్ను బలపరచి, భారతదేశాన్ని గ్లోబల్ సైబర్సెక్యూరిటీ హబ్గా మరింతగా ప్రాముఖ్యం తెస్తోంది.

# యాప్ డిజిటల్ ఎన్ఎస్ఇ ఎమర్జ్ కి డిఆర్హెచ్పి దాఖలు చేసింది

## ఐపిఓ ద్వారా రూ.152.54 కోట్ల ఆదాయం నమోదు



హైదరాబాద్లో కేంద్రంగా ఉన్న యాప్ డిజిటల్ లిమిటెడ్ ఎన్ఎస్ఇ ఎమర్జ్ కు తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్హెచ్పి) దాఖలు చేసింది. ఈ ఐపిఒలో 66 లక్షల ఈక్విటీ షేర్లు జారీ చేయనున్నారు. డిజిటల్ మార్కెటింగ్, కంటెంట్, టెక్నాలజీ సేవలను సమగ్రంగా అందిస్తున్న ఈ సంస్థ, డేటా ఆధారిత నిర్ణయాలు, సృజనాత్మకత, మరియు ఏఐ ఆధారిత టూల్స్ను సమ్మిళితంగా ఉపయోగించి తమ క్లయింట్లకు సమర్థవంతమైన మార్కెటింగ్ పరిష్కారాలను అందిస్తోంది. ఈ ఐపిఒ ద్వారా వచ్చిన నిధుల్లో రూ.34 కోట్లు గోఖాని అడ్వెన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలుకు వినియోగించనుంది. రూ.4.01 కోట్లు ఏఐఆధారిత పార్ట్ ఫార్మ్ కంటెంట్ హబ్ ఏర్పాటుకు, మరియు రూ.16 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం వినియోగించనున్నారు. మిగిలిన నిధులు ఇతర కొనుగోళ్లు, సాధారణ వ్యాపార అవసరాలు, మరియు ఇష్యూ సంబంధిత ఖర్చుల కోసం కేటాయించనున్నారు.ఫైనాన్షియల్ పరంగా చూస్తే, కంపెనీ ఆర్థిక సంవత్సరం2025లో ₹152.54 కోట్ల ఆపరేషన్ ఆదాయాన్ని నమోదు చేయగా, గత సంవత్సరం ఇది ₹112.55 కోట్లు మాత్రమే. లాభాల్లోనూ భారీ వృద్ధి సాధించి, ఆర్థిక సంవత్సరం2024లో ₹2.51 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం2025లో ₹11.93 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం సంస్థ ఇండియా, యూఏఈ, మరియు సింగపూర్లలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 3డి ఫిలాసఫీ ఆధారంగా డిజైన్, డిస్ట్రిబ్యూషన్ సేవలతో, ఒకే వేదికపై మొత్తం డిజిటల్ మార్కెటింగ్ అవసరాలను తీర్చేలా వ్యవస్థను నిర్మించింది.

# అపర్ణా యూనిస్పేస్: ఆసియాలో అతి పెద్ద హెూమ్ స్టోర్

## హైదరాబాద్లో 1,05,000 అనుభవపూర్వకమైన చదరపు అడుగుల

అపర్ణా ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్, భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన సామగ్రి తయారీదారు, హైదరాబాద్లోని మియాపూర్లో ఆసియాలో అతి పెద్ద యూనిస్పేస్ మెగా స్టోర్ను ప్రారంభించింది. 1,05,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తులుగా ఏర్పాటు చేసిన ఈ స్టోర్లో ఫ్లోర్ల నుండి ఫాసెట్స్ వరకు అనేక బిల్డింగ్ సొల్యూషన్లు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. ఈ మెగాలో ఇండియన్ హెూమ్ డిజైనింగ్, బిల్డింగ్ అవసరాలను పూర్తిగా మార్చి, వినియోగదారులకు సమగ్ర పరిష్కారాలను అందిస్తుంది.

ఈ స్టోర్లో టైల్స్, స్యానిటరీవేర్, మాడ్యులర్ కిచెన్లు, విండోస్, డోర్స్, లైటింగ్, అప్హోల్స్టర్ ఫర్నిచర్, ల్యాండ్స్కేపింగ్ వంటి 20కి పైగా ఉత్పత్తుల విభాగాలు ఉంటాయి. వినియోగదారులు ఇక్కడ ఇంటి నమూనాలు, మాడ్యులర్ కిచెన్లు చూడగలరు మరియు సాంకేతిక డిజిటల్ డిస్ప్లేల ద్వారా ఉత్పత్తులను అనుభవించగలరు. కస్టమర్లకు మరింత సౌకర్యం కోసం క్యాఫే, పిల్లల కోసం జోన్, ఇవి ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. మియాపూర్ ప్రాంతం ఉత్తమ మెట్రో మరియు రింగ్ రోడ్ కనెక్టివిటీ కలిగిన, హైదరాబాద్లో ఐటి



మరియు ఇండస్ట్రియల్ క్లస్టర్ల సమీపంలో ఉండటం వలన ఆర్కిటెక్ట్స్, డిజైనర్లు, కూలీలు, మరియు రిటైల్ కస్టమర్లకు ఇది పూర్తిస్థాయిగా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. భారత బిల్డింగ్ మార్కెట్ వేగంగా పెరుగుతుండటంతో ఈ మెగా స్టోర్ ఇండియాలో హౌసింగ్, ప్రీమియం ఇంటీరియర్స్, మరియు సస్టైనబుల్ కన్స్ట్రక్షన్ రంగాల్లో కొత్త దశను ప్రారంభిస్తుంది.

# భారత సిఎఫ్ఓలు ఏఐ తో ట్రెజరీని మారుస్తున్నారు

## ఏఐ, డిజిటల్ ఇంటెలిజెన్స్ పై సిఎఫ్ఓల నమ్మకం

డీబీఎస్ బ్యాంక్ గ్లోబల్ సర్వే ప్రకారం, భారతదేశంలో 79% సిఎఫ్ఓలు మరియు ట్రెజరీ మేనేజర్లు జెనరేటివ్ ఏఐ మరియు ఏఐ ఆధారిత సాధనాలు రిస్క్ మిటిగేషన్ మరియు స్మార్ట్ ట్రెజరీ ఆపరేషన్లలో కీలకమైనవని అని భావిస్తున్నారు. 80% సంస్థల గ్రీన్ బాండ్ల మరియు ఇ.ఎస్.జి-లింక్డ్ లోన్ల వంటి సస్టైనబుల్ ట్రేడ్ ఫైనాన్స్ సొల్యూషన్లపై పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నాయి తెలిపాయి. ఈ మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతున్నది. భారత వ్యాపారాల్లో మూలధన ఖర్చు ఆప్టిమైజేషన్, లిక్విడిటీ మరియు ఫారిన్ ఎక్స్చేంజ్ నిర్వహణ ప్రధాన ప్రాధాన్యతగా ఉన్నాయి. కంపెనీలు తమ మూలధన నిల్వలను బలపరచుకోవడంపై, ద్రవ్యతను పెంచే ఉద్దేశ్యంతో, దీర్ఘకాలిక వృద్ధికి తగిన ఆర్థిక స్థిరత్వాన్ని పొందేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంక్ భాగస్వాముల ఈ చర్యల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. డీబీఎస్ బ్యాంక్ భారతదేశం యొక్క ప్రతినిధులు ఈ కొత్త వాస్తవాల మధ్య సిఎఫ్ఓలు వ్యాపారాన్ని దిశానిర్దేశం చేయడంలో, రిస్క్ నిర్వహణలో, మరియు పర్యావరణ, సామాజిక, పాలన (ఇ.ఎస్.జి) ప్రమాణాల అమలు కోసం కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ రిపోర్ట్ ద్వారా ఆర్థిక నేతలకు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే దిశలో సహాయం అందిస్తుంది.

# భారత ఫార్మా ప్రపంచ ఆరోగ్య భవిష్యత్తు తీర్చిదిద్దు

## ఐఫెక్స్ 2025 ఫార్మకోపోయియా గ్లోబల్ చర్చ

ఐఫెక్స్ 2025, సెప్టెంబర్ 4-5 న న్యూఢిల్లీ లో జరుగుతున్న 11వ ఎడిషన్, భారతదేశాన్ని "ప్రపంచ ఫార్మసీ"గా స్థిరపరచే గొప్ప వేదికగా నిలుస్తోంది. ఈ వేదిక భారత ప్రభుత్వం మద్దతుతో ఫార్మెక్సిల్ నిర్వహిస్తోంది, ప్రదర్శనలో 120కు పైగా దేశాల నుండి 500ల విదేశీ ప్రతినిధులు, 700 కన్నా ఎక్కువ భారతీయ ఎగుమతిదారులు, 20,000కు పైగా సందర్శకులు, 8,000కు పైగా బి2బి సమావేశాలు జరగనుందగా, భారత ఫార్మా పరిశ్రమ మరియు నియంత్రణ వ్యవస్థల పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోంది. ఈ సంవత్సరపు ముఖ్యాంశాలలో ప్రధాన ఫార్మకోపోయియా (ఐపీ) యొక్క గ్లోబల్ గుర్తింపు, రెగ్యులేటరీ కలయిక, నాణ్యమైన మందుల సులభ లభ్యత, భారతదేశ హెల్త్ విజన్ 2030 %౦% 2047, మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారతీయ జెనరిక్ల ప్రాప్తి అంశాలు ఉన్నాయి. భారతదేశం గ్లోబల్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కీలక భాగస్వామిగా నిలవాలని ఈ సదస్సు ప్రదర్శిస్తోంది. ఫార్మెక్సిల్ వైస్ చైర్మన్ భవిన్ మెహతా మాట్లాడుతూ, ఐఫెక్స్ 2025 వాణిజ్య వేదిక మాత్రమే కాకుండా భారతదేశం ప్రపంచ ఆరోగ్య భాద్యతను తీసుకుంటున్న సంభాషణ వేదిక అని పేర్కొన్నారు. గ్లోబల్ రెగ్యులేటరీ కాన్క్లేవ్లు భారతీయ ఐపిరిన్స్కు పై ప్రపంచ విశ్వాసాన్ని పెంచి, సరసమైన మందుల అందుబాటును వేగవంతం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ ఈవెంట్ భారత ఫార్మా రంగం ప్రపంచ ఆరోగ్య భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలకంగా ఉందని స్పష్టం చేశారు.



## టయోటా ఆగస్టులో అమ్మకాల్లో 11% వృద్ధి సాధించింది

టయోటా కిర్లోస్కర్ మోటార్ ఆగస్టు 2025లో మొత్తం 34,236 యూనిట్లను విక్రయించింది. ఇందులో 29,302 యూనిట్లు దేశీయంగా, 4,934 యూనిట్లు ఎగుమతులుగా నమోదు అయ్యాయి. గత ఏడాది అదే నెలతో పోలిస్తే 11% వృద్ధి నమోదైంది. క్యాలెండర్ సంవత్సరం జనవరి నుండి ఆగస్టు వరకు మొత్తం 2,41,696 యూనిట్లను విక్రయించి, 14% వృద్ధిని సాధించింది. కంపెనీ విజయానికి కస్టమర్ల విశ్వాసమే ప్రధాన ప్రేరణగా నిలుస్తోందని, పండుగ సీజన్లో విలువ ఆధారిత సేవలను అందించేందుకు సిద్ధమవుతున్నట్లు వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా తెలిపారు. కీ మైలురాళ్లలో భాగంగా, మేక్-ఇన్-ఇండియా చర్యల నిమిత్తం కామరాజ్ ఫోర్జ్తో ఒప్పందాన్ని టయోటా పునరుద్ధరించింది. టయోటా ఇప్పుడు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. అర్బన్ క్రూజర్ హైరైడర్ ఇప్పుడు కొత్త బ్లాక్ ఎడిషన్, బ్లాక్ రంగులో, అన్ని వేరియంట్లలో 6 ఎయిర్బ్యాగ్లతో అందుబాటులో ఉంది. హైబ్రిడ్ (స్ట్రాంగ్ ఎడిషన్ రూపంలో మార్కెట్లోకి వచ్చింది. బిడది ప్లాంట్లో 3,42,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో కంపెనీ పని చేస్తోంది.

## ఏడాదిలో 1 బిలియన్ డాలర్ల జీఎంవి ఎల్అండ్టి-సూఫిన్ లక్ష్యం

### జూలై 2025 వరకు 2.35 రెట్ల వృద్ధి

ఎల్అండ్టీ ప్రారంభించిన బి2బి ఈ-కామర్స్ ప్లాట్ఫారమ్ సూఫిన్, 2025-26 ఆర్థిక సంవత్సరంలో యుఎస్%౦% 1 బిలియన్ వార్షిక జీఎంవి లక్ష్యంగా ముందుకెళ్తోంది. జూలై 2025 నాటికి, ఇది యుఎస్%౦% 215 మిలియన్ జీఎంవిను సాధించింది, ఇది గత ఏడాది జూలైతో పోలిస్తే 2.35 రెట్లు ఎక్కువ. 50కిపైగా ప్రొడక్ట్ కేటగిరీలు, 7.5 లక్షల ఎస్క్యూయులు తో 60,000కి పైగా వ్యాపారాల సేవలో ఉంది.సూఫిన్ ఎంఎస్ఎంఈ కి వ్యాపార సులభత, ధరల పారదర్శకత, ఆర్ఎఫ్క్యూ వ్యవస్థ ద్వారా సరసమైన కొనుగోళ్లు, ఫైనాన్సింగ్, మరియు ట్రస్ట్ సీల్ ద్వారా వ్యాపార విశ్వసనీయత వంటి అనేక ఫీచర్లను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 21,000 పిన్కోడ్ల వరకు లాజిస్టిక్స్ సేవలు అందిస్తోంది. సురక్షిత ఉత్పత్తులపై స్వంత బ్రాండ్ను కూడా ప్రారంభించి మంచి ఆదరణ పొందుతోంది. త్వరలో అంతర్జాతీయ విస్తరణకు సైతం సిద్ధమవుతోంది.

## కోరోమాండల్ 1000వ 'గ్రోమోర్' రైతు సేవా కేంద్రం ప్రారంభం

### 'అప్నా గ్రోమోర్' మెగా స్టోర్ మహారాష్ట్రలో ప్రారంభం



భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ పరిష్కారాల సంస్థ కోరోమాండల్ ఇంటర్నేషనల్ 1000వ 'మై గ్రోమోర్' రిటైల్ స్టోర్ను మహారాష్ట్ర, అహిల్యానగర్లోని కష్టి గ్రామంలో ప్రారంభించింది. 'అప్నా గ్రోమోర్' పేరిట ప్రారంభమైన ఈ మెగా స్టోర్ 25 గ్రామాల్లోని 15,000కి పైగా రైతులకు సమగ్ర వ్యవసాయ సేవలు, సలహాలు, డిజిటల్ వ్యవసాయ పరిష్కారాలను అందించనుంది.కోరోమాండల్ 2007లో గ్రామీణ రిటైల్ సేవలను ప్రారంభించగా, ఇప్పుడు 5 రాష్ట్రాల్లో 1000 కంపెనీకి చెందిన కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఇందులో 766 మన గ్రోమోర్ (ఏపీ, తెలంగాణ), 195 నమ్మ గ్రోమోర్ (కర్ణాటక), 23 నమదు గ్రోమోర్ (తమిళనాడు), 16 అప్నా గ్రోమోర్ (మహారాష్ట్ర) ఉన్నాయి. వీటిద్వారా 30 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. మైగ్రోమోర్ యాప్ ద్వారా రైతులు ధరలు, పంటలపై సలహాలు, ఐఓటీ ఆధారిత పీరీక్ష వివరాలను పొందగలుగుతున్నారు.ఈ కేంద్రాలు ఎరువులు, పురుగుమందులు, అవశేషాల విపణి, పశు ఆహారం, డ్రోన్ సేవలు, బీమా, మట్టి %౦% కార్బన్ టెస్టింగ్ వంటి అనేక సేవలను అందిస్తున్నాయి.

## వి.ఎల్.సి.సి. ప్రారంభించిన 2025 గ్రేట్ ఇండియన్ బ్యూటీ ఫెస్టివల్

### మొత్తం సేవ పాటు 50% వరకు డిస్కౌంట్లు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3, 2025: భారతదేశంలో అత్యంత నమ్మకమైన బ్యూటీ, వెల్నెస్ బ్రాండ్ వి.ఎల్.సి.సి. 2025 గ్రేట్ ఇండియన్ బ్యూటీ ఫెస్టివల్ను ప్రారంభించింది. ఈ ఏడాది అత్యంత పెద్ద బ్యూటీ సెలబ్రేషన్గా నిలుస్తున్న ఈ ఫెస్టివల్, సెప్టెంబర్ నెల అంతటా దేశవ్యాప్తంగా 219 క్లినిక్లలో అధునాతన స్కిన్, బాడీ ట్రీట్మెంట్లపై 50% వరకు భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి.ఫెస్టివల్ సమయంలో పండుగల స్పెషల్ ఫేషియల్స్, యాంటీ-ఏజింగ్, పిగ్మెంటేషన్ కరెక్షన్, లేజర్ హేర్ రిడక్షన్, ఇన్చ్యాస్ థెరపీస్ మరియు పూర్తి మేకోవర్ ప్యాకేజీలపై ఆఫర్లు ఉంటాయి. 250 కంటే ఎక్కువ డెర్మటాలజిస్ట్ ల ఉచిత సలహాలు, హెలిస్టిక్ స్కిన్ హెల్త్ చెక్స్ కూడా అందిస్తారు.ఈ ఏడాది ప్రత్యేకంగా ఎన్విటీఎమ్135హెచ్ఎం యాంటీ ఏజింగ్ స్కిన్ బూస్టర్, బయోరీఫిల్, ఎక్సోబ్రైట్ న్యూక్లియోటైడ్, హైయాలికే-4ఓ హయాలురానిక్ యాసిడ్ కాంప్లెక్స్, యాంటీ ఏజ్ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అత్యాధునిక చికిత్సలను పరిచయం చేస్తున్నారు.

## జైడస్ భారతంలో తొలి ట్రివాలెంట్ ఫ్లూ టీకా విడుదల



జైడస్ లైఫ్సైన్సెస్ లిమిటెడ్ భారతదేశంలో మొదటిసారిగా ట్రివాలెంట్ ఇన్ఫ్లూయెంజా టీకా వాక్సిఫ్లూను ప్రవేశపెట్టింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలకు అనుగుణంగా రూపొందించబడింది. 2025-26 ఉత్తర గోళార్ధం ఫ్లూ స్ట్రెయిన్లను కవర్ చేస్తుంది. ఈ టీకా 6 నెలల పైబడిన వారికి అనుకూలంగా ఉంటుంది మరియు శ్వాసవ్యాధి రోగాల నుండి రక్షణ ఇస్తుంది.ఫ్లూ సీజనల్ ఇన్ఫ్లూయెంజా వైరస్లు వేగంగా మారడం వల్ల ప్రతి సంవత్సరం టీకా అప్డేట్ అవసరం. గత ఐదేళ్లుగా బి/యమగత స్ట్రెయిన్ వైరస్ గ్లోబల్గా కనిపించకపోవడంతో, ట్రివాలెంట్ టీకా ఆ భాగాన్ని తీసేసి రూపొందించబడింది. భారతదేశంలో కూడా ఈ మార్పును నేషనల్ సెంటర్ ఫర్ డిజీజ్ కంట్రోల్ అనుసరిస్తోంది.డాక్టర్ షార్విల్ పటేల్ మరియు జైడస్ ఎండీ డాక్టర్ శర్విల్ పటేల్ మాట్లాడుతూ, ఈ ట్రివాలెంట్ టీకా శాస్త్రీయంగా సమర్థవంతమైనదిగా, ఫ్లూ వ్యాప్తి నిరోధంలో ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఇది పిల్లలు, వృద్ధులు, క్రానిక్ వ్యాధులు ఉన్న వ్యక్తులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

## హైదరాబాద్లో రెండో 'సాల్ట్' రెస్టారెంట్ ప్రారంభానికి సిద్ధం



భారతీయ వంటకాలకు కొత్త దారి చూపిస్తూ, ప్రాచుర్యం పొందిన ఫైన్డైనింగ్ రెస్టారెంట్ సాల్ట్ హైదరాబాద్లో రెండవ అవుట్లెట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. చెన్నై, బెంగళూరు, పుణెల్లో విజయవంతమైన బ్రాంచ్లను నిర్వహిస్తున్న ఈ రెస్టారెంట్, భారతీయ వంటకాల సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేస్తూ 'ఆకర్షిక్కరణం తయారైన భారతీయ ఆహారం' అనే ట్యాగ్లైన్తో విభిన్నతను చూపుతోంది.ప్రస్తుతం పేరొందిన చెఫ్ బాలచందర్ నేతృత్వంలో తయారయ్యే మెనూ, దేశమంతా విస్తరించిన రుచులను ఒకే స్థలంలో అందిస్తుంది. తక్-అ-తక్ చిల్లీ పనీర్, గలౌటి కబాబ్, అబ్టీప్ ఫిష్ కర్రీలో ఉన్న మలబార్ టచ్, బట్టర్ చికెన్ లాలిపాప్లు, మసాలేదార్ ప్రాన్ బిర్యానీ లాంటి ఐటమ్స్ తప్పక ట్రై చేయవలసినవి. అలాగే సాల్ట్ స్పెషల్ మాక్టెయిల్స్ ఎ కాలా ఖట్టా, ఆర్పరిక్ మేపిల్ లెమన్ టాటీ, జెర్రీ పవర్ లాంటి వాటితో భోజన అనుభవం మరింత ప్రత్యేకమవుతుంది.ఇంటీరియర్స్ విషయానికొస్తే, మృదువైన వెలుతురు, నేచురల్ టెక్చర్లు, మట్టిలోని తేమను గుర్తుచేసే డిజైన్ లతో ఇది ఒక శాంతమైన, ఎలిగెంట్ డైనింగ్ అనుభవాన్ని కలిగిస్తుంది.

## స్మార్ట్ వాషింగ్కు శాంసంగ్ కొత్త ఏఐ వాషర్ డ్రైయర్



భారతదేశం కోసం శాంసంగ్ విడుదల చేసిన కొత్త బెస్పోక్ ఏఐవాషర్ డ్రైయర్ (12కిజి వాష్ / 7కిజి డ్రై) మోడల్ ఆధునిక కుటుంబాలకు అనువుగా రూపొందించబడింది. ఇది ఏఐ వాష్, ఏఐ ఎనర్జీ, ఏఐ ఎకోబబుల్, ఎయిర్ వాష్, స్మార్ట్థింగ్స్ ప్రివెంటివ్ లాంటి స్మార్ట్ ఫీచర్లతో వస్తోంది. వేసవి, మాన్సూన్, శీతాకాలంలోనూ ఏ మూల కూడా బట్టల తడిపోవడాన్ని నిర్ధిష్టంగా నిర్వహించగలదు. దీనిలో ఉన్న సో-లోడ్ ట్రాన్స్ఫర్ సౌలభ్యం వల్ల వాషింగ్ తర్వాత డ్రైయింగ్కు వేరు వేరు పని అవసరం లేదు. ఇది శక్తి వినియోగాన్ని 70% వరకు తగ్గించగలదు. ధరలు రూ. 63,990 నుంచి ప్రారంభమవుతాయి.

## సెబికి డిఆర్హెచ్పి సమర్పించిన సిఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ లిమిటెడ్

నాన్-ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ దిగ్గజం సిఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ తమ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కి సంబంధించిన మార్కెట్ నియంత్రణ సంస్థ సెబికి మ-సాయిదా ప్రాస్పెక్టస్ను (డిఆర్హెచ్పి) దాఖలు చేసింది. దీని ప్రకారం ఆఫర్ ఫర్ సేల్ విధానంలో 4,28,90,735 వరకు షేర్లను విక్రయించనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 2గా ఉంటుంది. 2025 మార్చి 31 నాటికి స్థాపిత సామర్థ్యంపరంగా కంపెనీ అగ్రగామిగా ఉంది. అలాగే భారతీయ సెకండరీ అల్యూమినియం మార్కెట్లో ఆదాయపరంగా కంపెనీకి అత్యధిక మార్కెట్ వాటా ఉంది. సమీప ప్రత్యర్థి సంస్థతో పోలిస్తే స్థాపిత సామర్థ్యం నాలుగు రెట్లు అధికం. ఈ అంతటా, అంతర్జాతీయంగా కూడా అల్యూమినియం రీసైక్లింగ్ పరిశ్రమ దిగ్గజాల్లో ఒకటిగా కంపెనీ కార్యకలాపాలు సాగిస్తోంది.2007-2025 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సంస్థ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 23 శాతం మేర వృద్ధి చెందింది.

## వారీ ఎనర్జీస్ ట్రాన్స్ఫార్మర్ వ్యాపారంలోకి ప్రవేశించింది



వారీ ఎనర్జీస్ లిమిటెడ్, భారతదేశపు అతిపెద్ద సోలార్ మాడ్యూల్ తయారీదారు, తాజాగా కోట్సన్స్ ప్రైవేట్ లిమిటెడ్లో 64% ఈక్విటీ వాటాను సుమారు ₹192 కోట్లు పెట్టుబడి ద్వారా పొందింది. కోట్సన్స్ను అనుబంధ సంస్థగా మార్చిన ఈ స్ట్రాటజిక్ కొనుగోలు ద్వారా వారీ ట్రాన్స్ఫార్మర్ వ్యాపారంలోకి ప్రవేశించింది. కోట్సన్స్కు ఉన్న యుఎల్ సర్టిఫికేషన్లు అమెరికా, కెనడా వంటి దేశాలకు ఎగుమతులకు మార్గం వేస్తాయి. ఈ కొనుగోలు వారీ వర్తమాన అంతర్జాతీయ ప్రాధాన్యతను బలోపేతం చేస్తూ, భారతీయ పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని పెరుగుతున్న అవసరాలను తీరుస్తుంది. గ్రీన్ హైడ్రోజన్, ఇ.వి. ఛార్జింగ్, డేటా సెంటర్లు, 5%+% వృద్ధి వంటి రంగాల్లో వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, కోట్సన్స్కు ఉన్న అనుభవం, సామర్థ్యం ద్వారా వారీకి జనరేషన్ నుంచి డిస్ట్రిబ్యూషన్ వరకు సంపూర్ణ ఎనర్జీ సొల్యూషన్లు అందించే సామర్థ్యం లభించింది.



లేచి, బద్ధకాన్ని వదిలి పని చేయండిజి లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి."

స్వామి వివేకానంద



"ఎక్కడ మానసిక భయం లేదు, అక్కడే స్వేచ్ఛ ఉంటుంది."

రవీంద్రనాథ్ ఠాగూర్



స్త్రీ శక్తి గొప్పది. దాన్ని అర్థం చేసుకోవడమే ఓ విజయం.

సరోజినీ నాయుడు

# హాట్ హాట్‌గా జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం

- రెండ్రోజుల సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- సమావేశంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు
- రూ.1.5 లక్షల కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయం కోల్పోతాం
- సామాన్యులకు ఊరట కలిగేలా జీఎస్టీ విధించే అవకాశం
- నాలుగు స్లాబుల స్థానంలో రెండు స్లాబులు తీసుకువచ్చే చాన్స్



న్యూఢిల్లీ: జీఎస్టీకి సంబంధించి ఆర్థిక మంత్రులు లేదా ప్రతి పక్ష రాష్ట్రాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష పార్టీలు పాలించే ఈ ఎనిమిది రాష్ట్రాలు, వస్తు సేవల పన్నులో శ్లాబులను పునర్నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిపాదన వల్ల అన్ని రాష్ట్రాలకు ఏటా దాదాపు రూ.1.5 లక్షల కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయం నష్టం జరుగుతుందని అన్నారు.జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం ఈరోజు రాజధాని ఢిల్లీలో ప్రారంభమైంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే రెండు రోజుల సమావేశంలో వస్తువులు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల ప్రతిపాదనలు సంస్కరణలపై చర్చించారు. ఈ సమావేశానికి ముందే, ప్రతిపక్షాలు పాలించే ఎనిమిది పెద్ద రాష్ట్రాలు తమ ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి జీఎస్టీ కౌన్సిల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాయి.

తమిళనాడు, తెలంగాణ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, జార?ండ్ వంటి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు లేదా ప్రతినిధులు ప్రతిపక్షాల ఈ వ్యూహాత్మక సమావేశంలో పాల్గొన్నారు. ప్రతిపక్ష రాష్ట్రాలు ఒక ఉమ్మడి ఎజెండాను కలిగి ఉన్నాయి, దీనిని వారు కౌన్సిల్ సమావేశంలో పూర్తి శక్తితో లేవనెత్తడానికి సిద్ధమవుతున్నారు. రాష్ట్రాల అతిపెద్ద, అతి ముఖ్యమైన డిమాండ్ ఏమిటంటే జీఎస్టీ పరిహార సెస్సును కొనసాగించడం.వాస్తవానికి, జూలై 1, 2017న దేశంలో జీఎస్టీ అమలులోకి వచ్చినప్పుడు, అనేక రాష్ట్రాలు తమ పాత పన్నులు (వాట్వంటివి) రద్దు చేయబడుతున్నందున తాము భారీ పన్ను నష్టాలను చవిచూస్తామని భయపడ్డాయి. ఆ సమయంలో, %+ఞ% అమలు తర్వాత వారి ఆదాయం ఏటా 14 శాతం కంటే తక్కువ పెరిగితే, ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం రాబోయే 5 సంవత్సరాలకు (అంటే జూన్ 2022 వరకు) భర్తీ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తెలిపింది. కానీ కరోనా మహమ్మారి పరిస్థితుల దృష్ట్యా, దీనిని మార్చి 2026 వరకు పొడిగించారు.కరోనా కాలంలో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ? 2.69 లక్షల కోట్ల రుణం తీసుకుంది. ఈ రుణాన్ని తిరిగి చెల్లించడానికి, పరిహార సెస్సు మార్చి 2026 వరకు పొడిగించారు. కానీ ఇప్పుడు బలమైన %+ఞ% వసూళ్ల కారణంగా, ప్రభుత్వం అక్టోబర్ 2025 నాటికి ఈ రుణాన్ని తిరిగి చెల్లించే మార్గంలో ఉంది. అటువంటి పరిస్థితిలో, ఈ సమావేశంలో, పరిహార సెస్సు 2025 అక్టోబర్ 31 వరకు నిలిపివేయవచ్చు.కానీ, ప్రతిపక్ష రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితి ఇంకా బాగా లేదని చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ పరిహారాన్ని ఆపివేస్తే, వారి సంక్షేమ పథకాలను నిర్వహించడం మరియు అభివృద్ధి పనులు చేయడం చాలా కష్టమవుతుంది. అందువల్ల, ఈ 8 రాష్ట్రాలు కలిసి 'పరిహార సెస్' వ్యవస్థను రాబోయే కొన్ని సంవత్సరాలు పొడిగించాలని జీఎస్టీ కౌన్సిల్లో డిమాండ్ చేస్తాయి. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల మంత్రులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధితో కలిసి, పన్ను తగ్గింపుల తర్వాత లాభదాయకతను నిరోధించడానికి, వ్యాపారాలు ప్రయోజనం పొందేలా చూసుకోవడానికి ఒక యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు, తద్వారా సామాన్యులు ప్రయోజనం పొందగలరు.కొత్తగా తీసుకొచ్చే స్లాబ్స్ నవరాత్రి నుంచి అమలులోకి వస్తాయని కొన్ని ప్రముఖ వార్తా సంస్థల్లో కథనాలు వచ్చినప్పటికీ దానిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశంలో విపక్ష రాష్ట్రాలకు చెందిన సభ్యులు జీఎస్టీ ఆదాయం తగ్గుదలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేట్ల తగ్గింపు వల్ల తమ ఆదాయాలు తగ్గుతాయని వారు అంటున్నారు. అయితే దీనికి ఎలాంటి ప్రత్యామ్నాయాలను కేంద్రం ఆఫర్ చేస్తుందనే విషయాలపై రేపు ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జీఎస్టీలో మార్పులు చేయటం వల్ల తెలంగాణకు దాదాపు ఏడాదికి రూ.7వేల కోట్ల వరకు ఆదాయం కోల్పోయే పరిస్థితి వస్తుందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్ల ఆదాయం ప్రస్తుత నిర్ణయాల కారణంగా రూ.60వేల కోట్ల మేర తగ్గే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో అంచనా వేసింది. ప్రస్తుతం మార్పుల తర్వాత కేవలం 5 శాతం, 18 శాతం పన్ను రేట్లు మాత్రమే మిగులుతుండగా.. సిన్ గూడ్స్ లగ్జరీ గూడ్స్ కోసం 40 శాతం స్లాబ్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం కారణంగా ఎఫ్ఎంసీజీ, ఆటో, సిమెంట్ రంగాలకు లాభం చేకూరనుందని తెలుస్తోంది.

**మధ్యతరగతి మేలు కోసం :** హిందుస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, సుమారు 175 వస్తువులపై జీఎస్టీని కనీసం 10 శాతం తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే మరికొన్ని సవరణల కోసం సామాన్యులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతమున్న 5%, 12%, 18%, 28% నాలుగు శ్లాబుల నుంచి కేవలం రెండు శ్లాబులను మాత్రమే ప్రతిపాదించారు. నిత్యావసర వస్తువులకు 5 శాతం, అత్యవసరం కాని వస్తువులకు 18 శాతం. వీటితో పాటు పొగాకు వంటి హానికర వస్తువులు, రూ.50 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన కార్లపై అదనంగా 40 శాతం శ్లాబ్ ను ప్రతిపాదించే అవకాశం ఉంది.12 శాతం కేటగిరీలోని వెన్న, పండ్ల రసాలు, డ్రై ఫ్రూట్స్ వంటి 99 శాతం వస్తువులు 5 శాతం పరిధిలోకి రానున్నాయి. వీటితో పాటు నెయ్యి, తాగునీరు (20 లీటర్లు), నామ్కీన్, కొన్ని బూట్లు, దుస్తులు, మందులు, వైద్య పరికరాలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతం పన్ను శ్లాబుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. సాధారణంగా ఉపయోగించే పెన్సిళ్లు, సైకిళ్లు, గొడుగులు, హెయిర్ పిన్స్ వంటి వస్తువుల ను కూడా 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకురావచ్చు.

జీఎస్టీ తగ్గించే అవకాశం ఉన్న వస్తువుల జాబితా ఇలా..

వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు: టూత్ప్, షాంపూ, సబ్బు, టాల్కమ్ పౌడర్

పాల ఉత్పత్తులు: వెన్న, జున్ను, మజ్జిగ, పనీర్ మొదలైనవి.

రెడీ టు ఈట్ ఫుడ్స్: జామ్ లు, ఊరగాయలు, స్నాక్స్, చట్నీలు మొదలైనవి.

**కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్:** ఏసీలు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు.

ప్రైవేటు వాహనాలు: చిన్న కార్లు, హైబ్రిడ్ కార్లు, మోటార్ సైకిళ్లు, స్కూటర్లు.

చాలా వరకు ఆహార, వస్త్ర ఉత్పత్తులు 5 శాతం జీఎస్టీ పరిధిలోకి వస్తాయి. జీవిత, ఆరోగ్య బీమాపై సున్నా శాతం జీఎస్టీ ప్రతిపాదించారు. కొన్ని కేటగిరీలకు చెందిన టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గే అవకాశం ఉందని, వీటిపై ప్రస్తుతమున్న 28 శాతం నుంచి 18 శాతం పన్ను విధించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వాహనాలపై 28 శాతం జీఎస్టీ విధిస్తుండగా, ఇప్పుడు వాటిపై వేర్వేరు రేట్లను వర్తింపజేయవచ్చు. ఎంట్రీ లెవల్ కార్లపై 18 శాతం పన్ను వర్తిస్తుంది. ఎస్ యూవీలు, లగ్జరీ కార్లపై 40 శాతం పన్ను వర్తిస్తుంది.

# గ్రీస్‌లో జనాభా సంక్షోభం

### పిల్లలు లేక స్కూల్స్ మూసివేత



గ్రీస్ : మానవాళికి మరో ముప్పు పొంచి ఉంది. అది ఇంకెవరితోనో కాదు, మనతో మనకే ఉన్న ముప్పు. అవును, పెళ్లి-సంతానం విషయంలో మనుషుల ఆలోచనా ధోరణిలో వస్తున్న విపరీత మార్పులే దీనికి కారణం. భారత్ లో పర్లేదు కానీ.. ఇతర దేశాలు అల్ప జనాభాతో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో జనాభా నియంత్రణకు ఆయా దేశాలు తీసుకున్న చర్యలే దీనికి ప్రధాన కారణం. జపాన్, ఇటలీ, మొనాకో, చైనా వంటి దేశాలు వృద్ధ జనాభాతో నిండిపోతున్నాయి. అక్కడ పెళ్లి, పిల్లలు అనేవి యువతకు ఫస్ట్ ప్రయారిటీ ఎంతమాత్రం కావు. కెరీర్, డబ్బు అనేవాడి వెంట పరిగెడుతూ, పెళ్లి, పిల్లలు, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో పిల్లలు, యువత సంఖ్య దారుణంగా పడిపోయి వృద్ధుల సంఖ్యలో రికార్డుల మోత మోగిస్తున్నాయి జపాన్, ఇటలీ, చైనా. 65 ఏళ్లు నిండిన జనాభా విషయంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది జపాన్.

**సంతానోత్పత్తి రేటు తక్కువ :** ఐస్ లాండ్, జర్మనీ, పోర్చుగల్ దేశాలు కూడా సంతానోత్పత్తి రేటులో అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి. దీంతో అక్కడ పిల్లలు, యువత జనాభా తక్కువగా ఉంటోంది. వృద్ధుల జనాభా రోజు రోజుకీ పెరిగిపోతోంది. యువత కూడా ఉపాధి అవకాశాల కోసం విదేశాలకు వలస వెళ్తుండటంతో కొన్ని దేశాల్లో కేవలం వృద్ధులే కనపడుతున్నారు. ఈ లిస్ట్ లో ఉన్న గ్రీస్ దేశం ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అక్కడ బడికి వెళ్లేందుకు పిల్లలు లేక బడులే మూతపడుతున్నాయి. అలాంటి విచిత్ర పరిస్థితి ఇప్పుడు గ్రీస్ లో ఉంది. గ్రీస్ తో పాటు, శాన్ మారినో, బెలారస్, బోస్నియా, హెర్జెగోవినా, అల్బేనియా, కొసావో వంటి దేశాల్లో జనాభా పెరుగుదల తిరోగమన దిశలో ఉంది.

**స్కూల్స్ మూసివేత :** దీర్ఘకాలిక జనాభా సంక్షోభం కారణంగా గ్రీస్లో 700 కి పైగా పాఠశాలలను మూసివేశారు. యూరోపియన్ యూనియన్లో గ్రీస్ అత్యల్ప సంతానోత్పత్తి రేటును కలిగి ఉంది. ప్రతి మహిళకు సగటున 1.3 జననాలు అక్కడ నమోదవుతున్నాయి. అయితే గ్రీస్ జనాభా స్థిరీకరణ రేటు దీనికంటే చాలా ఎక్కువ. అక్కడ జనాభా స్థిరీకరణ రేటు 2.1 గా ఉంది. అంటే ప్రతి మహిళ సగటున 2.1 పిల్లలను కని పోషిస్తేనే గ్రీస్ జనాభా స్థిరంగా ఉంటుంది. కానీ జననాల రేటు కేవలం 1.3 గా ఉండటంతో చిన్నారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఎంతగా అంటే ఏకంగా స్కూల్స్ మూసివేసేంతలా. గ్రీస్ లో స్కూల్స్ నిర్వహించాలంటే కనీసం అందులో 15మంది విద్యార్థులు ఉండాలి. కానీ 2025-2026 విద్యా సంవత్సరానికి చాలా స్కూల్స్ లో అలాంటి పరిస్థితులు లేవు. దీంతో ఏకంగా 721 పాఠశాలలను మూసివేయాల్సి వచ్చింది.

వృద్ధుల జనాభా అధికం..

పుట్టుకలు లేకపోవడం, జీవన ప్రమాణాలు మెరుగై సగటు జీవిత కాలం పెరగడంతో గ్రీస్ లో వృద్ధుల జనాభా వేగంగా పెరుగుతోంది. మరోవైపు ఉపాధి అవకాశాల కోసం యువకులు పెద్ద సంఖ్యలో దేశం విడిచి వెళ్లిపోతున్నారు. దీంతో అటు పిల్లలు లేక, ఇటు యువత లేక గ్రీస్ వృద్ధులతో సతమతం అవుతోంది. ఒక్క గ్రీస్ విషయంలోనే కాదు, ఇలాంటి పరిస్థితికి చేరువవుతున్న మిగతా దేశాల పరిస్థితి కూడా భవిష్యత్ లో ఇలాగే ఉంటుందని అంటున్నారు. ఇప్పటికిప్పుడు భారత్ కి ఇలాంటి పరిస్థితి రాకపోవచ్చు కానీ, జనాభా విషయంలో ఇప్పుడే ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకోకపోతే, జననాల రేటు ఇలాకే తక్కువగా ఉంటే.. రాబోయే రోజుల్లో భారత్ లో కూడా పిల్లలు, యువత సంఖ్య తగ్గిపోయి వృద్ధుల సంఖ్య పెరుగుతుంది.

# మాకు 20 అసెంబ్లీ సీట్లు ఇవ్వాల్సిందే

### బిహార్ ఎన్నికల వేళ జితన్ రామ్ మాంఝీ భారీ డిమాండ్!

పట్నా : బిహార్లో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అధికార, ప్రతిపక్షాలు ప్రచారాలను మొదలుపెట్టేశాయి. అయితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ లేదా మహాఘట్బంధన్ ఇంకా సీట్ల పంపకాన్ని ప్రకటించలేదు. సెప్టెంబర్లో ఎన్డీఏ ముఖ్యమైన సమావేశం జరగనుండగా, అది అయ్యాక ఆ కూటమిలో సీట్ల పంపకంపై ఒప్పందం ఖరారు అవుతుందని సమచారం.అయితే ఇప్పుడు కేంద్రమంత్రి, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) అధ్యక్షుడు జితన్ రామ్ మాంఝీ సీట్ల పంపకంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తమ పార్టీకి 20 సీట్లు ఇవ్వాలని తాజాగా డిమాండ్ చేశారు. కూటమిలో పార్టీలకు సానుభూతి ఉంటే తమ డిమాండ్ కచ్చితంగా నెరువేరుతుందని తెలిపారు. తాము గుర్తింపు పొందిన పార్టీ హోదాను పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు.

**20 సీట్లు ఎలా అయినా అవసరం!**

అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో 20 సీట్లు ఎలా అయినా అవసరమని చెప్పారు. మిత్రపక్షాలకు తమ పార్టీ గుర్తింపు పొందడానికి సానుభూతి ఉంటే, కచ్చితంగా 20 సీట్లు ఇస్తారని వ్యాఖ్యానించారు. ఇది సామాన్య ప్రజల డిమాండ్ అని కూడా చెప్పారు. అయితే దిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బిహార్కు సంబంధించి ఓ ముఖ్యమైన సమావేశానికి ముందు మాంఝీ ఆ ప్రకటన చేయడం గమనార్హం.

**సమావేశానికి ముందే!**

బుధవారం మధ్యాహ్నం జరిగిన ఆ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్, ఇద్దరు డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి భిఖుభాయ్ దల్సానియా, నాగేంద్ర నాథ్ కూడా హాజరయ్యారు. అయితే సెప్టెంబర్లోనే సీట్ల పంపకంపై ఎన్డీఏ సమావేశం నిర్వహించనుంది. కాబట్టి నేటి సమావేశం చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తుండగా, మాంఝీ ప్రకటన చేశారు.

**ఇంకా ఏకాభిప్రాయం లేదు!**

ప్రస్తుతం ఎన్డీఏలో సీట్ల పంపకంపై ఏ ఫార్ములాపై కూడా ఏకాభిప్రాయం లేదు. ఎందుకంటే వివిధ పార్టీలు వేర్వేరు వాదనలు వినిపిస్తున్నాయి. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ ఎట్టి పరిస్థితుల్లోనూ 100 కంటే ఎక్కువ సీట్లపై పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. చిరాగ్ పాస్వాన్ 43 సీట్లను కోరుకుంటున్నారని సమాచారం. ఉపేంద్ర కుష్వాహా కూడా 15-20 సీట్లు



కోరుకుంటున్నారని వినికిడి.

**అప్పుడు ఏడు- ఇప్పుడు 20 :** జితన్ రామ్ మాంఝీ ఇప్పుడు 20 సీట్లు డిమాండ్ చేస్తున్నారు. 2020లో హిందూస్థానీ అవామ్ మోర్చా 7 అసెంబ్లీ సీట్లలో పోటీ చేసింది. అందులో 4 సీట్లలో విజయం సాధించింది. ఆ సమయంలో కూడా ఎన్డీఏలోని ఉంది. ఇప్పుడు 2025 నాటికి పరిస్థితులు మారిపోయాయి. గత ఎన్నికల్లో, జితన్ రామ్ మాంఝీకి జేడీయూ కోటా నుంచి 7 సీట్లు వచ్చాయి. అదే సమయంలో 2022-23లో నీతీశ్ కుమార్ మహాఘట్బంధన్లో ఉన్నారు.

# వాహనదారులకు సుప్రీం గుడ్‌న్యూస్

### తిరగని వాహనాలకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ



న్యూఢిల్లీ : బహిరంగ ప్రదేశాల్లో తిరగని లేదా ఏమాత్రం వినియోగంలో లేని వాహనాలకు మోటారు వాహన పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. గత ఏడాది డిసెంబరులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం పన్ను విధింపుపై స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. రోడ్లు, హైవేల వంటి ప్రజా మౌలిక సదుపాయాలను వినియోగించుకున్నందుకు ప్రతిఫలంగా వాహన యజమానులు పన్ను చెల్లించాల్సి ఉంటుందని గుర్తుచేసింది. కానీ, వాహనం రోడ్లపై తిరగకుండా, పూర్తిగా వాడకంలో లేకుండా పక్కన పట్టేసిన వాహనాలకు వాటి యజమాని ప్రభుత్వ మౌలిక సదుపాయాల నుంచి ఎలాంటి ప్రయోజనం పొందినట్లు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ పరిస్థితుల్లో, వాహనం వినియోగంలో లేని కాలానికి యజమానిపై మోటారు వాహన పన్ను భారం మోపడం సరికాదని తేల్చి చెప్పింది. ఈ తీర్పుతో వాడకుండా నిలిపివేసిన వాహనాలు ఉన్న యజమానులకు పెద్ద ఊరట లభించినట్లయింది.

# మరిన్ని ఎస్ 400 కొనుగోళ్లు?

- రష్యాతో భారత్ చర్చలు
- ఏకంగా 300కి.మీ.దూరం నుంచే పాక్ విమానం ధ్వంసం
- వచ్చే ఏడాది నాటికి డెలివరీ!



న్యూఢిల్లీ : ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను మరికొన్ని సమకూర్చుకోవటంపై భారత్ దృష్టి సారించింది. ఇప్పటికే రష్యాతో చర్చలు మొదలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని రష్యా రక్షణశాఖ వర్గాలు ధ్రువీకరించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400అద్భుతంగా పనిచేసినట్లు వాయుసేన పేర్కొనటంతో మరికొన్ని యూనిట్లు కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**మరిన్ని యూనిట్ల కోసం రష్యాతో చర్చలు :** ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ప్రత్యర్థి క్షిపణులను అడ్డుకోవటమే కాకుండా వాటిని ధ్వంసం చేసే సామర్థ్యం కలిగి ఉంది. ఆపరేషన్ సిందూర్ వేళ ఈ రక్షణ వ్యవస్థ పాకిస్థాన్ను కాళ్లబేరానికి వచ్చేలా చేసింది. దాయాదికి మళ్లీ కంటిమీద కునుకులేకుండా చేసే మరో విషయం వెలుగులోకి వచ్చింది. మరిన్ని ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల కొనుగోలు కోసం భారత్ చర్చలు జరుపుతున్నట్లు రష్యా రక్షణ శాఖ వర్గాలు చెప్పినట్లు మాస్కో అధికారిక న్యూస్ టాస్ పేర్కొంది. భారత్ ఇప్పటికే ఎస్-400లను వాడుతోందని మరిన్ని యూనిట్ల కోసం చర్చలు జరుపుతున్నట్లు రష్యా మిలిటరీ టెక్నికల్ కో-ఆపరేషన్ అధిపతి షుగయేవ్ తెలిపారు.

**అత్యధికంగా 36శాతం ఆయుధాలు రష్యా నుంచే కొనుగోలు :** పెరుగుతున్న చైనా సైనిక సామర్థ్యాన్ని ఎదుర్కొనేందుకు భారత్ 2018లో 5.5బిలియన్ డాలర్ల విలువ చేసే 5ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల కొనుగోలు కోసం రష్యాతో ఒప్పందం చేసుకుంది. ఉక్రెయిన్ యుద్ధం సహా ఇతర కారణాలతో వాటి సరఫరా ఆలస్యమైంది. ఇప్పటి వరకు 3యూనిట్లు అందించిన రష్యా మిగతా రెండు 2026, 2027లో బట్వాడా చేయనున్నట్లు తెలిపింది.

స్టాక్హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ గణాంకాల ప్రకారం 2020-24 మధ్యకాలంలో భారత్ అత్యధికంగా 36శాతం ఆయుధాలు రష్యా నుంచే కొనుగోలు చేసింది. తర్వాతి స్థానాల్లో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా ఉన్నాయి. రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేయకూడదని అమెరికా తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నప్పటికీ భారత్ ఏమాత్రం తలొగ్గలేదని రష్యా విదేశాంగమంత్రి సెర్గీలావ్రోవ్ అభినందించారు.

**ఏకంగా 300కి.మీ.దూరం నుంచే పాక్ విమానం ధ్వంసం :** ఆపరేషన్ సిందూర్ వేళ ఎస్-400 ప్రపంచ రికార్డు సృష్టించింది. పాకిస్థాన్కు చెందిన విమానాన్ని ఏకంగా 300కి.మీ.దూరం నుంచే ధ్వంసం చేసినట్లు సైనికాధికారులు ప్రకటించారు. గతంలో ఎన్నడు కూడా ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాన్ని ఛేదించలేదన్నారు. ఇదివరకు 200కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను మాత్రమే కూల్చినట్లు చెప్పారు. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల్లో వాడే 4 రకాల క్షిపణుల్లో 40ఎన్6 రేంజ్ 400కిలోమీటర్లు. వాయుసేన దానిని ఆపరేషన్ సిందూర్లో పూర్తిస్థాయిలో వాడుకుంది. వాటికి భయపడే పాకిస్థాన్ తమ ఎఫ్-16 ఫైటర్ జెట్లు, చైనా నుంచి కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను సుదూర ప్రదేశాలకు తరలించింది.సుదీర్ఘకాలంగా వ్యూహాత్మక భాగస్వాములైన భారత్-రష్యాలు అనేక రక్షణ ప్రాజెక్టుల్లో పరస్పరం సహకరించుకున్నాయి. రష్యాకు చెందిన టీ-90 ట్యాంక్లు, సుఖోయ్-30 ఎంకేఐ భారత్లోనే లైసెన్స్ ప్రొడక్షన్ చేస్తున్నారు. మాస్కో నుంచే మిగ్-29 ఫైటర్ జెట్లు, కమోవ్ హెలీకాప్టర్లు, ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రమాదిత్యాను అందుకొంది. ఏకే-203 రైఫిల్స్, బ్రహ్మోస్ క్షిపణులను భారత్లోనే తయారు చేస్తున్నారు.

# ముస్రో వుడ్‌లాండ్స్ లో ఘనంగా వినాయక పూజలు



సియాటిల్: తమ జీవనోపాధి కోసం, మెరుగైన జీవితాల కొరకు ఖండాంతరాలు దాటి వెళ్తున్నా భారతీయులు తమ మూలాలకు వారసత్వానికి పెద్ద పీట వేస్తున్నారు.అమెరికా లోని సియాటిల్ నగరంలో ఉన్న ముస్రో వుడ్లాండ్స్ లో నివసిస్తున్న భారతీయులు ఎప్పటి లాగే ఈ సంవత్సరము గూడ అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి జరుపుకొన్నారు.గణనాథుని ఉదయాన్నే ప్రతిష్టించి పూజాది కార్యక్రమాల్లో కాలనీ వాసులంత ఉత్సాహంగా పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆద్యంతం భక్తి గీతాలతో ఆట పాటలతో ఆ ప్రాంతమంతా ఆనందంతో నిండి పోయింది. పిల్లలకు పెద్దలకు వినూత్నమైన పలు ఆట పాట కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెండవ తరగతి చదువుతున్న అభినవ్ క్యూబ్ ని ముప్పై సెకండ్లలో పూర్తి చేసి ఔరా అనిపించు కొన్నాడు. చిన్నారి ఇష్ణవి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. లడ్డు పాటని నిర్వహించిన తర్వాత ఆట పాటలలో గెలుపొందిన వారికి మరియు చిన్న పిల్లలకు అందరికి బహుమతులు అందజేశారు.గణపతికి సాయంత్రం పూజలు నిర్వహించాక అందంగా అలంకరించిన వాహనం పై ఊరేగింపు నిర్వహించారు. ఆ శోభా యాత్ర ఆద్యంతం వైభవంగా నృత్యాలతో పాటలతో సాగింది. ఇక్కడ కఠినతరమైన నిబంధనలు ఉండటంతో కుంటలలో చెరువులలో నిమజ్జనం చేయటం కుదరదు. అందుకని ఒక పెద్ద కంటైనర్ లో నీరు నింపి నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. విశేషమేమిటంటే ఇక్కడ ఉన్న అమెరికా వాళ్ళు శోభాయాత్ర ని ఉస్తాహంగా ఆనందంగా తిలకించటం జరిగింది.

# 8 ఏళ్లలో 12 కోట్ల మంది కస్టమర్లు

### ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అరుదైన ఘనత..!

న్యూఢిల్లీ: ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి ) తన 8 సంవత్సరాల సేవలలో 12 కోట్లకు పైగా కస్టమర్లను చేర్చుకుందని, బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలను విజయవంతంగా ప్రాసెస్ చేసి, దేశవ్యాప్తంగా డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించిందని భారత ప్రభుత్వం తెలిపింది. ప్రారంభమైనప్పటి నుండి, ఐపిపిబి ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమాలలో ఒకటిగా అవతరించిందని కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు మరియు 1.90 లక్షలకు పైగా ఫేస్ అథెంటికేషన్ వంటి కొత్త ఆఫర్లు కస్టమర్ సౌలభ్యం, డిజిటల్ బ్యాంకింగ్ సేవల ఆన్-డిమాండ్ లభ్యతకు కొత్త కోణాలను జోడించాయి. రుపే వర్చువల్ డెబిట్ కార్డ్, (ఆధార్-ఎనేబుల్డ్ పేమెంట్ సర్వీసెస్), క్రాస్-బోర్డర్ రెమిటెన్సు, భారత్ బిల్పే ఇంటిగ్రేషన్ని ఐపిపిబి అట్టడుగు స్థాయిలో నిజంగా సమగ్రమైన ఆర్థిక సేవల ప్రదాతగా మార్చాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.ఐపిపిబి విజయాలు భారతదేశంలోపోస్ట్మెన్ మరియు గ్రామీణ డాక్ సేవక్ల పరిధిని పెంచుకోవడం ద్వారా భారతదేశంలోని సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన మరియు విశ్వసనీయ బ్యాంకుగా అవతరించడంలో బ్యాంక్ కీలక పాత్ర పోషించింది. భారతదేశంలో సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన, విశ్వసనీయ బ్యాంకును నిర్మించాలనే దార్శనికతతో 2018లో ప్రారంభించింది మోదీ సర్కార్. భాగస్వామి సంస్థల సహకారంతో బ్యాంక్ ఎండ్-టు-ఎండ్ డిబిటి చెల్లింపులు, పెన్షన్ చెల్లింపులు, రిఫెరల్ టై-అప్ల ద్వారా క్రెడిట్ ఫెసిలిటేషన్, బీమా, పెట్టుబడి ఉత్పత్తులకు విస్తరించిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.డిజిస్మార్ట్, ప్రీమియం ఆరోగ్య సేవింగ్స్ ఖాతా, ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ వంటి కొత్త ఆఫర్లు కస్టమర్ సౌలభ్యం, డిజిటల్ బ్యాంకింగ్ సేవల ఆన్-డిమాండ్ లభ్యతకు కొత్త కోణాలను జోడించాయి. రుపే వర్చువల్ డెబిట్ కార్డ్, (ఆధార్-ఎనేబుల్డ్ పేమెంట్ సర్వీసెస్), క్రాస్-బోర్డర్



రెమిటెన్సు, భారత్ బిల్పే ఇంటిగ్రేషన్ని ఐపిపిబి అట్టడుగు స్థాయిలో నిజంగా సమగ్రమైన ఆర్థిక సేవల ప్రదాతగా మార్చాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.ఐపిపిబి విజయాలు భారతదేశంలో డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక చేరికను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని లక్షలాది మంది ప్రజలు అందుబాటులో నమ్మదగిన బ్యాంకింగ్ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

# పారిస్ తరహాలో.. భారత్‌లోనూ అత్తరు గుబాళింపు



డెహ్రాడూన్: పర్ఫ్యూమ్ అనగానే మనకు గుర్తొచ్చేది ఫ్రాన్స్ రాజధాని పారిస్ మాత్రమే..అయితే ఇకపై దేశీయ సువాసనలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉత్తరాఖండ్లోని స్కూల్ ఆఫ్ పర్ఫ్యూమరీ ఇన్స్టిట్యూట్ సిద్ధమైంది. దేశంలో పర్ఫ్యూమ్ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉత్తరాఖండ్లోని స్కూల్ ఆఫ్ పర్ఫ్యూమరీ ఇన్స్టిట్యూట్ పలు చర్యలు తీసుకుంటోంది. పర్ఫ్యూమ్లను తయారు చేసే విధానంపై యువతకు అవగాహన కలిగించడానికి దేశవ్యాప్తంగా ఉన్న పలువురు యువతకు శిక్షణనిస్తోంది. పర్ఫ్యూమ్ల తయారీలో ఏఏ మొక్కలను వాడాలనే విషయంపై వారికి తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పర్ఫ్యూమ్లకు మంచి డిమాండ్ ఉండడంతో.. యువత దీనిని ఉపాధిగా కూడా చేసుకోవచ్చని సూచించారు. తాము తయారు చేస్తున్న ఉత్పత్తులకు త్వరలో అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఇన్స్టిట్యూట్ నేతృత్వంలో తయారు చేసిన పర్ఫ్యూమ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారని అన్నారు. అయితే దేశీయంగా సంప్రదాయంగా వేల సంవత్సరాల నుంచి పరిమళాలను తయారుచేస్తున్నారు. దీనికి ప్రధాన కేంద్రం ఉత్తర్రదేశ్లోని కనౌజ్. పర్ఫ్యూమ్లను అభివృద్ధి చేయడానికి ఏర్పాటైన దేశంలోనే మొట్టమొదటి సంస్థగా స్కూల్ ఆఫ్ పెర్ఫ్యూమరీ ఇన్స్టిట్యూట్ పేరు పొందిందని.. యువతకు పర్ఫ్యూమ్ తయారీ గురించి మెరుగైన సమాచారం అందించమే దీని ఉద్దేశమని డెహ్రాడూన్లోని అరోమాటిక్ ప్లాంట్ సెంటర్ డైరెక్టర్ నృపేంద్ర చౌహాన్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, నాణ్యత గల పర్ఫ్యూమ్లకు ఫ్రాన్సు పేరుందని.. వాటికి తయారయ్యే ముడిపదార్థాలు భారత్ నుంచే లభిస్తాయని తెలిపారు. వాటిని ఉపయోగించి, దేశంలో పర్ఫ్యూమ్లను తయారు చేయకపోవడానికి ప్రధాన కారణం ఇక్కడి వారికి సరైన శిక్షణ లేకపోవడమేనన్నారు. పర్ఫ్యూమ్లతో పాటు సబ్బులు, హ్యాండ్వాష్, షాంపూ, అగరుబత్తులు ఇతర ఉత్పత్తులలో కూడా నాణ్యతపై శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇప్పటికే రెండు బ్యాచ్లు శిక్షణ పొందాయని..తదుపరి బ్యాచ్ సెప్టెంబర్ 8న ప్రారంభం కానుందన్నారు.

# భారత్‌కు ఇంకా చౌకగా రష్యా చమురు



న్యూఢిల్లీః అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024-25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందు లో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది.



"పొట్ట పనివాడు కావద్దు. పెద్ద కలలు కని, వాటిని నెరవేర్చేందుకు పనిచేయు."
- ధీరూభాయ్ అంబానీ



"స్వేచ్ఛ అనేది బాధ్యతతో కూడిన గొప్ప అవకాశం."
- పండిట్ జవహర్లాల్ నెహ్రూ



"స్వరాజ్యం నా జన్మహక్కు - నేను దానిని పొందుతాను!"
- బాల గంగాధర్ తిలక్

# చదువుతోటే తల రాత మారుతుంది

● వసతుల కల్పన బాధ్యత నాది..చదువుకోండి ● పాలమూరు ఒకప్పుడు వలసల జిల్లా
● ఎక్కడ తట్ట, పార పని ఉన్నా పాలమూరు కూలీలే అనుకునే వారు ● ప్రత్యేక రాష్ట్రం వచ్చినా..అభివృద్ధికి నోచుకోని జిల్లా
● ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చింది ● ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల ఎస్‌జిడి కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక పిజి కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఎన్జీటిలో ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.
మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరం కొనసాగుతుంది



దామరచర్ల: ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరం కొనసాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దామరచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. తొలి ఏడాదిలో 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. ఇల్లు రానివారికి మరో ఏడాదిలో ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. విడతలవారీగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం 10లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చిందని గుర్తుచేశారు.

# కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు స్వర్ణయుగం

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● కేసీఆర్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులతో తెలంగాణ సస్యశ్యామలం అయింది
● కేసీఆర్‌పై సీబీఐ విచారణ జరపాలనుకోవడం సిగ్గుచేటు ● సీబీఐ పనితీరుపై రాహుల్ , రేవంత్‌లది ద్వంద్వ వైఖరి
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● తన అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరిన మణుగూరు కాంగ్రెస్ నేత ప్రభాకర్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లతో రాబోయే 50 ఏండ్ల హైదరాబాద్ తాగునీటి అవసరాలను తీర్చిన దార్శనికుడు కేసీఆర్ పై సిబిఐ విచారణ జరపడం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు అన్నారు. సీబీఐ ని ప్రధాని నరేంద్ర మోడీ జేబు సంస్థ అని రాహుల్ విమర్శిస్తే, రేవంత్ దాన్ని ప్రశంసించడం కాంగ్రెస్ దౌర్భాగ్యస్థితికి నిదర్శనం అన్నారు. పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బుధవారం నాడు ఎర్రవల్లిలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు కూడా పదేళ్లలో కేసిఆర్ చేసినంత అభివృద్ధి చేయలేదన్నారు. కాళేశ్వరంతో తెలంగాణ పచ్చబడుతుంటే కొంతమంది కళ్లు ఎర్రబడుతున్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు అనుక్షణం గుర్తు తెచ్చుకుంటుంటే ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీలు కక్షపూరితంగా అక్రమ కేసులతో కేసీఆర్ ను బద్నాం చేస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో ఆగమాగమైందని, ప్రజలంతా కేసీఆర్ పాలననే తిరిగి కోరుకుంటున్నారని కేటీఆర్ చెప్పారు. కేవలం 21 నెలల కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు విసిగిపోయారని, "కేసీఆర్ ఉన్నప్పుడే బాగుంది" అని ప్రతి ఒక్కరూ అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని విరుచుకుపడ్డారు. ఎన్నికలకు ముందు హామీల జాతర, ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా రాష్ట్రంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. వ్యవసాయ సొసైటీల ముందు రైతులు చెప్పుల వరుసలు పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ కల్పించిందన్నారు. ఆనాటి దుర్భర రోజులను మళ్లీ తీసుకొస్తా అని చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను నిజాయితీగా మోసం చేశాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 2014లో వ్యవసాయ దిగుబడుల్లో 14వ స్థానంలో ఉన్న తెలంగాణను, కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టులతో సస్యశ్యామలం చేసి దేశానికి అన్నం పెట్టే స్థాయికి తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు కేటీఆర్. సముద్ర మట్టానికి 80 మీటర్ల ఎత్తున ఉన్న మేడిగడ్డ నుంచి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్‌కు రోజుకు 2 టీఎంసీల నీటిని తరలించే అద్భుతమైన, ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం అన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, ఎన్నో గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. రేవంత్ రెడ్డి తన మాటలతో, చేతలతో ముఖ్యమంత్రి పీఠానికి ఉన్న గౌరవాన్ని మంటగలుపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణను క్యాన్సర్, ఎయిడ్స్ రోగితో పోల్చడం, ఢిల్లీకి పోతే తనను చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా చూస్తున్నారని అనడం, పేగులు మెడలో వేసుకుంటా లాంటి మాటలు మాట్లాడటం ముఖ్యమంత్రి స్థాయికి తగునా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, కేసీఆర్ వంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు, రేవంత్ రెడ్డిని చూసి సిగ్గుపడుతున్నారన్నారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడీ లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవన్న కేటీఆర్, కరోనా కష్టకాలంలో రాష్ట్ర ఆదాయం సున్నా అయినా రైతుబంధు, పెన్షన్లు, జీతాలను కేసీఆర్ ఆపలేదన్నారు. కానీ కాంగ్రెస్ సన్నాసులకు పనిచేయడం చేతకాక సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమే స్పష్టంగా సమాధానం చెప్పినా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హామీల అమలునుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రోజూ కేసీఆర్ అరెస్ట్, కేటీఆర్ అరెస్ట్ అంటూ సొల్లు పురాణం చెబుతున్నారని కేటీఆర్ విమర్శించారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందన్న కేటీఆర్, వారసత్వ ఉద్యోగాలు కల్పించడం నుంచి ఆరోగ్య సమస్యల వరకు అన్ని విధాలా అండగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన పది హామీల్లో ఎనిమిదింటిని పూర్తిగా, రెండింటిని పాక్షికంగా అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. అయినప్పటికీ సింగరేణి ప్రాంతంలోని 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయిందనే దానిపై లోతుగా అధ్యయనం చేయాలన్నారు. పార్టీకి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు మధ్య సమన్వయం లోపించిందా? యూనియన్ అంతర్గత రాజకీయాలు పార్టీపై ప్రభావం చూపించాయా? అనే కోణంలో ఆనాడు చర్చించామని చెప్పారు. పార్టీ మద్దతు లేకున్నా, మణుగూరు డివిజన్‌లో కేవలం 24 ఓట్ల తేడాతోనే యూనియన్ నాయకులు ఓడిపోయారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేయాలని కేటీఆర్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నెల 10, 11 తేదీల్లో తాను భద్రాచలం, కొత్తగూడెం పర్యటనకు వస్తున్నట్లు ప్రకటించారు. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది అన్నట్టు, రేవంత్ రెడ్డిని చూశాకే ప్రజలకు కేసీఆర్ విలువ తెలిసిందన్నారు. కాంగ్రెస్ మోసాలను, బీజేపీతో పొంచి ఉన్న ముప్పును ప్రజలకు వివరించాలన్నారు. చిన్న చిన్న మనస్పర్థలు పక్కనపెట్టి, అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలన్నా, ప్రజలు బాగుపడాలన్నా కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడమే శరణ్యం అన్నారు. ఇంకా మూడేళ్లు అధికార పార్టీలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ, అక్కడ ఉండలేక బీఆర్ఎస్‌లో చేరిన ప్రభాకర్ రావు, ఆయన అనుచరులకు కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు మద్దతు తెలపాలి

● బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సిండికేట్‌గా మారాయి ● అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు బీసీలు సర్పంచులు కావొద్దని అడ్డుకుంటున్నారు ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పార్లమెంటు లో ప్రవేశపెడుతున్న బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని ప్రతిపక్షాలు మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వందల కోట్లు దోచుకుని పదేళ్లు బీసీలను గత పాలకులు మోసం చేశారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ లు పెంచకుండా రాజకీయ పార్టీలు, అగ్రకుల పెద్దలు కుట్రలు చేస్తున్నారని, బీసీలు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు కాకూడదా అని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి, ఎస్టీ లకు అగ్రకూలాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతోంది, కానీ 60 శాతం జనాభా కలిగి ఉన్న బీసీలకు 42 శాతం ఇవ్వడానికి రాజకీయ పార్టీలకు సమస్య ఏంటని జాజుల ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యే లు గల్లీలో మద్దతు ఇస్తూ, ఢిల్లీలో అడ్డుకుంటున్నారని,బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సిండికెట్ గా మారాయన్నారు. నిజంగా మోడీ బీసీ అయితే, పార్లమెంట్ లో బీసీ బిల్లు ఎందుకు పెట్టట్లేదు అని ఆయ ప్రశ్నించారు. బుధవారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు, బీసీ మహిళలకు మోడీ చేసింది ఏమిటో చెప్పాలన్నారు. మాజీ సీఎం చేసిన రిజర్వేషన్ల గుది బండను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సవరించింది. కానీ బీసీ రిజర్వేషన్ అంశం తెరపైకి రాగానే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. 42 శాతం ఆమోదం తెలపని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీసీలకు రాజకీయ పార్టీ వస్తుందనీ, మా ఓట్లు మేము వేసుకొని ఇతర పార్టీలను బొంద పెడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సంఘాని మల్లేశ్వర్, బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండవుల సురేష్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మడిశెట్టి అరుంధతి, జిల్లా నాయకులు తెల్ల సుగుణ, కిషోర్, డా. రాము, అరుణ బూర్గుల ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ గెజిటెడ్ అధికారుల రాష్ట్ర అధ్యక్షుడిగా బి. జాసన్, కార్యదర్శిగా శ్యాంసుందర్ జాజు ఎన్నిక




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ కార్మిక శాఖ రాష్ట్ర స్థాయి ఎన్నికలు బుధవారం రోజున జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ ల సమక్షంలో నాంపల్లి టి జి ఓ భవన్లో ఎన్నికల అధికారిగా పి. శ్రీరామ్ రెడ్డి , సహాయ ఎన్నికల అధికారిగా డా. రామా రావు ఈ ఎన్నికలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా సంఘ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో కార్మిక శాఖ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బి.జాసన్ ను, కార్యదర్శులుగా శ్యాంసుందర్ జాజు , సహ అధ్యక్షులుగా ఎన్ చంద్రశేఖర్ గౌడ్, కోశాధికారిగా కె. యాదయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్. శ్రీనివాస రావు, సహకార్యదర్శిలుగా కె. రవీందర్ రెడ్డి , ఏ. సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి గా సి. హెచ్. వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా కె. వినీల , క్రీడల కార్యదర్శిగా కె. రాజు, కార్యవర్గసభ్యులుగా ఎస్. వెంకట రమణ, జి ప్రభాకర్, ఎం.డి. నిజాముద్దీన్, జి. వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు. ప్రభుత్వ అధికారులుగా సర్కారు ఆదేశాల ప్రకారం పనిచేస్తూనే ప్రజలలో భాగమై మన హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సత్య నారాయణ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందిస్తూ అధికారులందరూ ఐకమత్యంతో కేంద్ర సంఘ ఆదేశాల ప్రకారం కార్యాచరణలో అందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, ఉపాధ్యక్షులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# బీసీ బిల్లు ఇప్పటికైనా ఆమోదం పొందేనా..?

● విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఎందుకు సాధ్యం కాదు ● బీసీలకు న్యాయం చేయాలంటూనే..అడ్డుకుంటున్న పార్టీలు ● 50% పరిమితిని సడలించినా.. ఎందుకీ సందిగ్ధత ● 9వ షెడ్యూల్లో చేర్చడమే బీసీల రిజర్వేషన్లకు మోక్షమా..? ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ బిల్లు ఇప్పటికైనా అమలుకు నోచుకునేనా అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు వ్యతిరేకం కాదంటూనే..ఎందుకు బీసీల 42% రిజర్వేషన్లకు ఎందుకు అడ్డుపడుతున్నాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీలు) రిజర్వేషన్ అంశం ఎప్పుడూ వివాదాస్పదమే. ఇటీవలి కుల గణన ఫలితాల ప్రకారం, రాష్ట్ర జనాభాలో బీసీలు 56.33% ఉన్నారు. ఇందులో బీసీ ముస్లింలు 10.08%, మిగతా బీసీలు 46.25% ఉన్నారు. షెడ్యూల్డ్ కాస్ట్‌లు (ఎస్‌సీలు) 17.43%, షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్‌టీలు) 10.45%, ఇతర కులాలు (ఓసీలు) 15.79% ఉన్నాయి. ఈ గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి కుల గణన నివేదిక నుంచి వెలువడ్డాయి. ఈ డేటా ఆధారంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ 2023 కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు సరైన రిజర్వేషన్ లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక న్యాయం దెబ్బతింటోంది. చరిత్రపరంగా చూస్తే, తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు 1994 నుంచి అమలులో ఉన్నాయి, కానీ స్థానిక సంస్థలలో 23% మాత్రమే ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ అంశంపై చట్టాలు చేసింది, కానీ అవి న్యాయపరమైన సవాళ్లకు గురయ్యాయి.
2025 మార్చిలో తెలంగాణ అసెంబ్లీలో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయింది, కానీ అది రాష్ట్రపతి అనుమతి కోసం పెండింగ్‌లో ఉంది. జులైలో క్యాబినెట్ 42% రిజర్వేషన్‌ను అమలు చేయాలని ఆమోదించింది, కానీ ఆర్డినెన్స్ రాష్ట్రపతికి పంపించారు. ఇప్పుడు, రెండవ సారి అసెంబ్లీ సమావేశం నిర్వహించి బీసీ బిల్లును చట్టం చేసి మరోసారి గవర్నర్ చెంతకు పంపించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. తెలంగాణలో బీసీలు జనాభాలో అత్యధికులు, కానీ విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారు. కుల గణన ప్రకారం, బీసీలు 1.99 కోట్ల మంది ఉన్నారు. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ అమలైతే, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లలో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న 23% రిజర్వేషన్ అసమానతలను పెంచుతోంది.
ఇండియా రాజ్యాంగంలో ఎస్‌సీ, ఎస్‌టీలకు మాత్రమే స్థానిక సంస్థలలో రిజర్వేషన్ రాజ్యాంగబద్ధం, కానీ బీసీలకు రాష్ట్ర చట్టాల ద్వారా అమలు చేయవచ్చు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టం 42% రిజర్వేషన్ అమలుకు అడ్డంకిగా మారిందని సీఎం రేవంత్ చెప్పారు.
దీన్ని సవరించి చట్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే లీగల్ ఎక్స్‌పర్ట్‌లతో చర్చలు జరుపుతోంది. 6 సుప్రీం కోర్టులో కూడా ప్రభుత్వం 42% రిజర్వేషన్‌ను సమర్థిస్తోంది. బీసీ సంఘాలు 42% రిజర్వేషన్ కోసం నిరసనలు చేపట్టాలని హెచ్చరిస్తున్నాయి. కాగా.. కాంగ్రెస్ హామీలను నెరవేర్చడమే కాకుండా, బీసీల ఓటు బ్యాంకును బలపరుస్తుంది. జాతీయ స్థాయిలో కూడా ఈ మోడల్‌ను అనుసరించవచ్చు. బీజేపీ కూడా ఈ అంశంపై కాంగ్రెస్‌ను విమర్శిస్తోంది, కానీ ప్రభుత్వం ధైర్యంగా ముందుకు వెళ్లాలి. తెలంగాణలో స్థానిక సంస్థలు 12,769 గ్రామ పంచాయతీలు, 540 మండల పరిషత్‌లు, 32 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. ఇందులో బీసీలకు 42% సీట్లు రిజర్వ్ చేస్తే, సుమారు 5,000కి పైగా సీట్లు వారికి లభిస్తాయి. ఇది గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుంది. ప్రభుత్వం ఆలస్యం చేస్తే, బీసీలలో అసంతృప్తి పెరుగుతుంది, ఎన్నికలలో ప్రభావం చూపుతుందని గవ్వల భరత్ హెచ్చరించారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ శాఖ
ఫారం - VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ) పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియయు హేతు బద్ధమన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం-30/2013) యొక్క సెక్షన్ 11(1)లోని (19) సబ్ సెక్షన్(1) అనుసరించి

నెం. జి1/549/2022 తేదీ: 28-08-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారం పెద్దపల్లి జిల్లా మరియు మండలం, పెద్దపల్లి గ్రామ పరిధిలో గల ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదాహరించిన ఎ.0.29 గుంటలు లేదా (3509) గజముల పట్టా భూములు ప్రజా ప్రయోజనార్థం అనగా "పెద్దపల్లిలో KM 1/2 వద్ద పెద్దపల్లి-కాల్వ శ్రీరాంపూర్ రోడ్డులో కాజీపేట-బల్హార్ష సెక్షన్లోని రైల్వే KM 292/22-24 వద్ద LC నెం.39కి బదులుగా ROB నిర్మాణం" కొరకు అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్, పెద్దపల్లి గారు భావిస్తున్నారు.
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 6(2) మరియు 10ఎ ననుసరించి మినహాయింపు, ఛాప్టర్ (2) లోని సామాజిక ప్రభావ అధ్యయన నివేదిక మరియు ఛాప్టర్ (3) లోని ఆహార భద్రత మరియు పరిరక్షణ వంటి అంశములు GO Rt. No. 157, Transport, Roads & Buildings (R.I) Department, తేది:03.04.2023 క్రమము వర్తించవు.

షెడ్యూల్
గ్రామం : పెద్దపల్లి మండలం: పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం | భూవర్గీకరణ | భూమి రకం | పహాని క్రమము పట్టాదారుని పేరు | అనుభవదారు యొక్క పేరు | విస్తీర్ణం (గజములలో) | ఇతర వివరములు (బావులు) నిర్మాణములు,చెట్లు, వగైరా) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 568 | 0.08 | 968 | పట్టా | మెట్ట | బింగి వెంకటేష్ తండ్రి మల్లేష్ (డి.ఎస్) | ఖాళీ స్థలం | 149.5 | |
| | | | | | | | ఖాళీ స్థలం | 115 | |
| | | | | | | శోభాదేవి మారు భర్త పున్నం చాంద్ మారు | గొట్టిముక్కల స్వాతి | 115 | |
| | | | | | | | తంగళ్ళపల్లి రాజనందం | 115 | |
| | | | | | | | ఖాళీ స్థలం | 115 | |
| | | | | | | | రహదారి | 39.5 | |
| | | | | | | (నాట్ సైన్డ్) హఫీజా బేగం (నాట్ సైన్డ్) | కారుపాకలసుమెందర్ చంద్రయ్య | 115 | |
| | | | | | | | కారుపాకల సుధాకర్ తండ్రి చంద్రయ్య | 115 | |
| | | | | | | | ఇజాజ్ అహ్మద్ తండ్రి ముంతాజ్ అహ్మద్ | 89 | |
| | | | | | | | మొత్తం | 968 | |
| 2 | 569 | 0.12 1/2 | 1573 | పట్టా | మెట్ట | జడల అశోక్ (నాన్ డిఎస్ మాటేటి కుమార స్వామి టైం రాజమల్లు | బైరెడ్డి అశోక్ అలియాస్ జడల అశోక్ తండ్రి అప్పన్న | 244 | |
| | | | | | | | మాటేటి కుమార స్వామి తండ్రి పర్వతాలు | 41 | |
| | | | | | | | బైరి రాయమల్లు తండ్రి రాయనర్సు | 41 | |
| | | | | | | | రహదారి | 97.5 | |
| | | | | | | బొంకూరి ప్రభాకర్ తండ్రి నర్సయ్య సామల నాగరాజు తండ్రి శంకర్ మ్యాకల శకుంతల భర్త గట్టయ్య బొంకురి చంద్రయ్య తండ్రి నర్సయ్య | బొంకూరి ప్రభాకర్ తండ్రి నర్సయ్య | 143.5 | |
| | | | | | | | జీజుల శ్రీకాంత్ తండ్రి నర్సయ్య | 147.5 | |
| | | | | | | | సామల నాగరాజు తండ్రి శంకర్ | 147.5 | |
| | | | | | | | మ్యాకల శకుంతల భర్త గట్టయ్య | 126.5 | షెడ్ |
| | | | | | | | బొంకురి చంద్రయ్య తండ్రి నర్సయ్య | 126.5 | |
| | | | | | | | బోలినేని బుచ్చం రావు తండ్రి లక్ష్మన్ రావు | 150 | |
| | | | | | | బోలినేని బుచ్చం రావు బొంకురి నారాయణ తండ్రి నర్సయ్య | బొంకురి నారాయణ తండ్రి నర్సయ్య | 126.5 | |
| | | | | | | | ఎల్లంకి మధుసూధన్ రావు తండ్రి హనుమంత రావు | 181.5 | |
| | | | | | | | మొత్తం | 1573 | |
| 3 | 659 | 0.08 | 968 | పట్టా | మెట్ట | శ్రీశ్రీ | గద్రెపల్లి రాజేశం తండ్రి రాజారామ్ | 158 | |
| | | | | | | | మాసాడి సుజాత భర్త రాజేశ్వర్ రావు | 127 | |
| | | | | | | | ఖలీల్ మొహియుద్దీన్ తండ్రి ఖాజా మొహియుద్దీన్ | 127 | |
| | | | | | | | రహదారి | 115 | |
| | | | | | | శ్రీశ్రీ | బత్తుల శ్రీనివాస్ తండ్రి శంకరయ్య | 127 | |
| | | | | | | | రైల్వే భూమి | 314 | |
| | | | | | | | మొత్తం | 968 | |
| మొత్తం | | 0.29 | | | | | | 3509 | |

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్, పెద్దపల్లి గారు, రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి కలెక్టర్, పెద్దపల్లి గారి అనుమతి లేకుండా షెడ్యూల్ లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న ఎడల సంబంధిత వ్యక్తులు రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు (60) రోజులలోపు చేసుకోవచ్చును.

సం/ భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి
సం/ అదనపు కలెక్టర్, పెద్దపల్లి
సం/ కలెక్టర్ పెద్దపల్లి

DIPR.Ro.No.558/LA-PP/ADVT/PUB/2025-26



# పలు దేశాలలో ప్రధాని చారిత్రిక పర్యటనలు

## సదస్సు ఏదైనా మన మోడీయే ప్రత్యేక ఆకర్షణ

## ఎస్సిఓ, బ్రిక్స్, జి20 వంటి వేదికలలో కీలక భాగస్వామ్యం

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి జపాన్కి బయలుదేరిన వెంటనే చైనా అధికారిక మీడియా ఉత్సాహం వ్యక్తం చేసింది. చైనా ప్రభుత్వ పోర్టల్ గ్లోబల్ టైమ్స్ ప్రత్యేక సంపాదకీయాన్ని ప్రచురిస్తూ, మోదీ పర్యటనను "చరిత్రాత్మక మలుపు"గా పేర్కొంది. భారత్, చైనా స్నేహం కేవలం ఆసియానే కాక, మొత్తం ప్రపంచ పటాన్ని మార్చగలదని వ్యాఖ్యానించింది. రెండు దేశాలు దగ్గర కావడం సహజమే కాకుండా, ఒక సమిష్టి బాధ్యతగా కూడా భావించబడుతోందని తెలిపింది. ఈ పరిణామం వాషింగ్టన్లోని వైట్ హౌస్లో కూర్చున్న డొనాల్డ్ ట్రంప్కు ఆందోళన కలిగించే అంశమని సూచించింది. ఎందుకంటే అమెరికా, పాశ్చాత్య దేశాలు ఈ "డ్రాగన్, ఎలిఫెంట్ ఫ్రెండ్షిప్" పై అసహనంగా ఉన్నాయని రాసింది. నిపుణుల అంచనాల ప్రకారం భారత్, చైనా సన్నిహితత వల్ల అమెరికా ఆధిపత్య రాజకీయానికి పెద్ద దెబ్బ తగలవచ్చని, బహుళ ధ్రువ ప్రపంచానికి మార్గం సుగమమవుతుందని గ్లోబల్ టైమ్స్ వ్యాఖ్యానించింది.**

ట్రంప్ 2.0 యొక్క ప్రాధాన్యతలు తప్పుగా ఉంచడం వల్ల అంతర్జాతీయ వ్యవస్థ ఒత్తిడికి గురవుతున్నందున, కొత్త ప్రపంచ క్రమాన్ని సృష్టించాలనే ఉత్సాహం పెరుగుతోంది. భారతదేశం మరియు చైనా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్న 'ఆసియా శతాబ్దం' కలలు తిరిగి పుట్టుకొచ్చాయి, భారతదేశం మరియు చైనా రెండూ ట్రంప్ సుంకాల ముగింపులో ఉన్నాయి. అయితే, 21వ శతాబ్దంలో 25 సంవత్సరాల తర్వాత 'ఆసియా శతాబ్దం' ఎందుకు ఉద్భవించలేదో అర్థం చేసుకోవడం సముచితం.

నరేంద్ర మోడీ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడంతో, భారతదేశం మరియు చైనా మధ్య సంబంధాలలో 'పునరుద్ధరణ' గురించి మళ్ళీ పుట్టుకొచ్చింది. కానీ ఇది మోడీ టియాంజిన్ పర్యటన వెనుక ఉన్న ప్రాథమిక ఆవరణను విస్మరిస్తుంది. మొదటగా, ఆయన పర్యటన %వాజూ% శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ఉద్దేశించబడింది. దీనిని 'చైనా పర్యటన'గా చూపించడం ఈ పర్యటన యొక్క ప్రాథమిక ఆవరణను దెబ్బతీస్తుంది. భారతదేశం ఎస్ సిఓ లో ప్రవేశించడానికి రష్యా దోహదపడ్డదన్న విషయం కూడా ముఖ్యం, అయితే చైనా పాకిస్తాన్ను దానిలోకి తీసుకువచ్చింది.

ఎస్ సిఓ విస్తరణ గత సంవత్సరం జరిగింది, భారతదేశం 'గ్లోబల్ సౌత్' ముఖ్యమైన గొంతుకగా ఉంది. ట్రంప్ అహేతుక సుంకాలు భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకున్నందున, భారతదేశం 'గ్లోబల్ సౌత్'లోని ఇతర సభ్య దేశాల తో వాణిజ్యాన్ని మరింత వేగవంతం చేయాలి. విస్తరించిన సందర్భంలో ఒక సరైన వేదికను అందిస్తుంది. భారతదేశం-అమెరికా భాగస్వామ్యం యొక్క విచ్ఛిన్నం దాదాపు గత ఒక నెల నుండి ప్రారంభమైనప్పటి నుండి, భారతదేశం దాని కాలపరీక్షకు గురైన భాగ స్వామి రష్యాతో రక్షణ మరియు ఆర్థిక రంగంలో చర్చలు మరియు ఒప్పం దాలలో నిమగ్నమై ఉంది. ఆగస్టు 7న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా భద్రతా మండలి కార్య దర్శి సెర్గీ షోయిగు మరియు వ్లాదిమిర్ పుతిన్లను కలిసినప్పుడు న్యూఢిల్లీ-మాస్కో వ్యూహాత్మక భాగస్వామ్యం మరియు ద్వైపాక్షిక భద్రత మరియు వాణిజ్యంపై దృష్టి పెట్టడం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని అన్వేషించే చర్చలు మరియు భారతదేశం మరియు యురేషియన్ ఎకనామిక్ యూనియన్ మధ్య సూచన నిబంధనలపై సంతకం చేయడం స్పష్టంగా ఉన్నాయి.

న్యూఢిల్లీ మరియు బీజింగ్ అటువంటి అంశాలపై చర్చించలేదు, సంతకం చేసినా పర్వాలేదు. ఏదైనా ఉంటే, జి జిన్పింగ్తో మాట్లాడేటప్పుడు, భారతదేశం మరియు చైనా మధ్య సంబంధాలు పరస్పర విశ్వాసం, గౌరవం మరియు సున్నితత్వంపై ఆధారపడి ఉండాలని మోడీ పునరుద్ఘాటించారు. ఇది ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. గత సంవత్సరం కజాన్లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో కూడా, ప్రధానమంత్రి ఈ మూడింటి అవసరాన్ని పేర్కొన్నారు. టియాంజిన్లో వాటిని పునరుద్ఘాటించడం అంటే రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసం, గౌరవం మరియు సున్నితత్వం ఇంకా బలపడలేదు. భారతదేశం మరియు చైనా మధ్య 'వేడెక్కుతున్న' సంబంధాల గురించి చాలా కథనాలలో కూడా తప్పిపోయిన విషయం ఏమిటంటే, సెప్టెంబర్ 3న 2వ చైనా-జపనీస్ యుద్ధం మరియు రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ లొంగిపోయిన 80వ వార్షికోత్సవాన్ని గుర్తుచేసుకునే చైనా విక్టరీ డే పరేడ్కు మోడీ హాజరు కాలేదు. చాలా మంది ఇతర ఎస్ సిఓ సభ్యులు హాజరవుతుండగా, మోడీ స్వదేశానికి తిరిగి విమానం ఎక్కారు. చైనాను సందర్శించే ముందు, మోడీ భారతదేశానికి మరో కాలపరీక్షకు గురైన స్నేహితుడైన జపాన్ను సందర్శించారని కూడా గుర్తుంచుకోండి. భారతదేశం మరియు జపాన్ మధ్య అనేక ఆర్థిక ఒప్పందాలు చర్చించబడ్డాయి, వాటిలో ఏవీ మళ్ళీ భారతదేశం-చైనా ద్వైపాక్షికానికి నిజం కాదు.

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి గత నెలలో భారతదేశాన్ని సందర్శించి, ఎస్సిఓ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాలని మోడీని ఆహ్వానించారు. ఈ పర్యటనకు కారణం ప్రత్యేక ప్రతినిధుల చర్చ అని అధికారికంగా పేర్కొన్నప్పటికీ, వాంగ్ అనేక ఆర్థిక అంశాలపై చర్చించారు. చైనా ఆర్థిక వ్యవస్థ అధిక సరఫరా, రియల్ ఎస్టేట్ సంక్షోభం, యువత నిరుద్యోగం మరియు తగ్గిన వృద్ధి రేటులతో బాధపడుతుండగా, భారత ఆర్థిక వ్యవస్థ 2025 మొదటి త్రైమాసికంలో 7.8% నమోదైన వృద్ధితో బలపడుతోంది మరియు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా ఉంది. ట్రంప్ చైనాపై సుంకాలతో, ఆ దేశం ఎగుమతి ఆధారిత వృద్ధి వ్యూహం దెబ్బతింది. కాబట్టి, బీజింగ్ అదనపు మార్కెట్లను, ముఖ్యంగా భారతదేశాన్ని కనుగొనవలసిన అవసరం ఈ ప్రణాళికకు సరిపోతుంది.

ఏడు సంవత్సరాల విరామం తర్వాత మోదీ చైనా పర్యటన జరిగింది. ఈ సందర్భంగా ఆయన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు మరియు చైనా అధ్యక్షుడు జి జిన్పింగ్ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తన రెండు దేశాల పర్యటన చివరి దశలో చైనాలో ఉన్న ప్రధాన మంత్రి, టియాంజిన్లో "కీలక ప్రపంచ సమస్యల"పై భారతదేశం యొక్క వైఖరిని నొక్కి చెప్పినట్లు సోషల్ మీడియా పోస్ట్లో తెలిపారు. "చైనాకు ఉత్పాదక పర్యటనను ముగించడం, అక్కడ నేను ఎస్ సిఓ శిఖరాగ్ర సమావేశానికి హాజరై వివిధ ప్రపంచ నాయకులతో సంభాషించాను. కీలకమైన ప్రపంచ సమస్యలపై భారతదేశం యొక్క వైఖరిని కూడా నొక్కి చెప్పాను" అని శ్రీ మోడీ ఎక్స్ పోస్ట్లో అన్నారు. శిఖరాగ్ర సమావేశాన్ని "విజయవంతమైన నిర్వహణ" కోసం అధ్యక్షుడు జిన్పింగ్, చైనా ప్రభుత్వం మరియు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రధానమంత్రి జోడించారు.

### షాంఘై కోఆపరేషన్ఆర్గనైజేషన్ఆ సమ్మిట్లో మోదీ:

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనబోతున్న మోదీ, ఏడు సంవత్సరాల తర్వాత చైనాకు వెళు తున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ఇరు దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది సంబంధాల పునరుజ్జీవనానికి సూచనగా భావిస్తున్నారు. సరిహద్దులో సైనికులు మిఠాయిలు పంచుకోవడం, కైలాస్ మానసరోవర్ యాత్ర పునఃప్రారంభం, విమాన సర్వీసుల పునరుద్ధరణ వంటి పరిణామాలు కొత్త దశకు సంకేతాలుగా గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఆసియాలో ఆర్థిక వృద్ధి "డబుల్ ఇంజిన్"గా భారత్, చైనా ముందుకు సాగుతున్నాయని, ఎస్సిఓ, బ్రిక్స్, జి20 వంటి వేదికలలో రెండూ కీలక భాగస్వాములని తెలిపింది. 75 ఏళ్ల కూటమి సంబంధాల సందర్భంగా ఈ స్నేహం కొత్త ఎత్తులకు చేరుతోందని పేర్కొంది.

### ట్రంప్కు ఎందుకీ ఆందోళన?

ఇటీవల డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి వచ్చే వస్తువులపై 50% వరకు సుంకాలు విధించారు. ఇది భారత్కు పెద్ద షాక్ అయినా, మోదీ ప్రభుత్వం ఇప్పుడు వ్యూహాత్మక స్వావలంబన, వాణిజ్య విభజన (ట్రేడ్ డైవర్సిఫికేషన్)పై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో చైనా, భారత్ సన్నిహితత అమెరికాకు ఆందోళన కలిగిస్తోంది. భారత్ను క్వాడ్, ఇండో-పసిఫిక్ వ్యూహంలో భాగం చేసుకుని, చైనాకు ప్రతిఘటనగా వాడుకోవాలని అమెరికా భావించింది. అయితే ఇప్పుడు భారత్%-%చైనా దగ్గర కావడం ఆ వ్యూహాన్ని బలహీనపరుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.

### మోడీఆవ్యాఖ్యలపై ప్రశంస

గ్లోబల్ టైమ్స్ తన సంపాదకీయంలో అమెరికా విదేశాంగ విధానం ఇప్పుడు "స్నేహ సంబంధాలు" కంటే "లాభాపేక్ష" వైపు మళ్లిందని విమర్శించింది. మిత్రదేశాలకే నష్టం కలిగినా, వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమే నడుస్తోందని పేర్కొంది. దీనివల్ల భారత్, అమెరికా సంబంధాలు ప్రభావితమవుతున్నాయని తెలిపింది. అంతేకాక, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ చేసిన ప్రకటనను ప్రస్తావించింది. "భారత్ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ నిర్ణయం వచ్చినా మోదీ గోడలా నిలుస్తారు. రైతుల ప్రయోజనాలపై భారత్ ఎప్పుడూ రాజీ పడదు" అని ఆయన చేసిన వ్యాఖ్యను గ్లోబల్ టైమ్స్ ప్రత్యేకంగా గుర్తించింది.

**బి.వి.రమణ**
**9440740015**




## అమెరికాకు నేరుగా సందేశం



ఈ ప్రకటన అమెరికాకు నేరుగా పంపిన సందేశమేనని చైనా మీడియా అభిప్రాయపడింది. భారత్ కూడా ఇప్పుడు వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఏ కూటమిలోనూ ముక్కు చొప్పించుకునే ముద్దు బొమ్మగా కాకుండా, స్వతంత్ర గ్లోబల్ శక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొంది. ఆసియాలో ఈ రెండు మహా శక్తులు కలిస్తే, వాషింగ్టన్ ఆధిపత్యం కూలిపోతుందని గ్లోబల్ టైమ్స్ విశ్లేషించింది. చరిత్ర లోనూ పంచశీల సిద్ధాంతాల నుంచి బ్రిక్స్ వరకు భారత్, చైనా కలిసి అంతర్జాతీయ వ్యవస్థకు కొత్త రూపాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించాయని గుర్తు చేసింది. ఇప్పుడు కూటమి సంబంధాలు 75 ఏళ్లను పూర్తి చేసుకున్న ఈ సమయంలో, రెండు కలసి కొత్త శాంతి, స్థిరత్వం, సమృద్ధి దశకు నాంది పలుకుతాయని గ్లోబల్ టైమ్స్ అంచనా వేసింది.













## ఎస్సిఓశిఖరాగ్రసమావేశంలో జిన్పింగ్ కీలక వ్యాఖ్యలు

ప్రపంచ అంతర్జాతీయ పరిస్థితి మరింత 'గందరగోళంగా మరియు ఒకదానితో ఒకటి ముడిపడి' మారుతోందని జి జిన్పింగ్ అన్నారు పహల్గామ్ ఉగ్రవాద దాడి భారతదేశ మనస్సాక్షిపై దాడి మాత్రమే కాకుండా మానవత్వాన్ని విశ్వసించే ప్రతి దేశానికి బహిరంగ సవాలు అని కూడా ఆయన నొక్కి చెప్పారు. తన నిష్క్రమణకు ముందు మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు మరియు ఉక్రెయిన్ వివాదాన్ని వీలైనంత త్వరగా ముగించడం మానవాళి పిలుపు అన్నారు ఆర్థిక, ఆర్థిక మరియు శక్తి వంటి రంగాలలో ద్వైపాక్షిక సహకారంపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు మరియు ఈ రంగాలలో సంబంధాలలో స్థిరమైన వృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచ వాణిజ్యాన్ని స్థిరీకరించడానికి వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాలను విస్తరించాలని ఇద్దరు నాయకులు ప్రతిజ్ఞ చేశారు మరియు ఒత్తిడితో కూడిన సవాళ్లను ఎదుర్కోవడానికి ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంచుకోవాలని అంగీకరించారు. పెరుగుతున్న సరిహద్దు సమస్యకు "న్యాయమైన" పరిష్కారం కోసం పనిచేయడానికి కూడా వారు అంగీకరించారు. రెండు దశాబ్దాలకు పైగా భారతదేశం-యుఎస్ సంబంధాలలో అత్యంత దారుణమైన దశ నేపథ్యంలో, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానం మరియు అతని పరిపాలన నుండి న్యూఢిల్లీపై నిరంతర విమర్శలు కారణంగా ఒత్తిడి మరింత తీవ్రమైంది, పుతిన్ మరియు జిన్పింగ్లతో శ్రీ మోడీ చర్చలు జరిగాయి

# రోహిత్‌పై గంభీర్ కామెంట్స్ మళ్లీ వైరల్



ఆసియా కప్-2025 టోర్నీ ఆరంభానికి సమయం సమీపిస్తున్న తరుణంలో పాత ఘటనలు మరోసారి తెరమీదకు వస్తున్నాయి. ఈ క్రమంలో 2022 నాటి ఆసియా కప్ ఈవెంట్ సందర్భంగా రోహిత్ శర్మపై ప్రస్తుత టీమిండియా హెడ్కోచ్ గౌతం గంభీర్ చేసిన వ్యాఖ్యలు తాజాగా వైరల్ అవుతున్నాయి.ఇంతకీ ఆనాడు ఏమైంది?!... 2022లో పొట్టి ఫార్మాట్లో ఆసియా కప్ టోర్నీని నిర్వహించారు. దుబాయ్ వేదికగా జరిగిన ఈ ఈవెంట్లో లీగ్ దశలో టీమిండియా పాకిస్తాన్, హాంకాంగ్ జట్లపై గెలిచి సూపర్-4 దశకు చేరుకుంది.

**పాక్, లంక చేతిలో ఓడిన రోహిత్ సేన :** అయితే, అనూహ్య రీతిలో పాకిస్తాన్, శ్రీలంక చేతిలో ఓడి ఫైనల్ చేరకుండానే రోహిత్ సేన టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో అఫ్గనిస్తాన్తో జరిగిన నామమాత్రపు టీ20కి రోహిత్ శర్మ దూరమయ్యాడు. సెలక్టర్లు అతడికి విశ్రాంతినిచ్చారు.

**ఇంకెంత రెస్ట్ కావాలి?**

ఈ విషయంపై భారత మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ నాడు స్పందిస్తూ.. "అతడికి ఇంకెంత రెస్ట్ కావాలి?.. ఇప్పటికే కావాల్సినంత విశ్రాంతి దొరికింది కదా!.. నా అభిప్రాయం ప్రకారం రోహిత్ శర్మ ఇప్పటి నుంచి ప్రతి ఒక్క టీ20 మ్యాచ్ ఆడాల్సిందే.ఈ క్రమంలో 2022 నాటి ఆసియా కప్ ఈవెంట్ సందర్భంగా రోహిత్ శర్మపై ప్రస్తుత టీమిండియా హెడ్కోచ్ గౌతం గంభీర్ చేసిన వ్యాఖ్యలు తాజాగా వైరల్ అవుతున్నాయి.ఇంతకీ ఆనాడు కెప్టెన్గా చరిత్రకెక్కాడు. ఇక ఈ టోర్నీ ముగిసిన తర్వాత అంతర్జాతీయఏమైంది?!... 2022లో పొట్టి ఫార్మాట్లో ఆసియా కప్ టోర్నీని నిర్వహించారు. దుబాయ్ వేదికగా జరిగిన ఈ ఈవెంట్లో లీగ్ దశలో టీమిండియా పాకిస్తాన్, హాంకాంగ్ జట్లపై గెలిచి సూపర్-4 దశకు చేరుకుంది.

టీ20 ప్రపంచకప్-2024కు సిద్ధమవ్వాలంటే ఇప్పటి నుంచే ఆటపై మరింత ఎక్కువగా దృష్టి సారించాలి" అని న్యూస్18తో పేర్కొన్నాడు. కాగా శ్రీలంకతో మ్యాచ్ తర్వాత రెండురోజులకు అఫ్గనిస్తాన్తో నాడు మ్యాచ్ జరిగింది. ఇక ఆ టోర్నీలో ఫైనల్లో పాకిస్తాన్ను ఓడించి శ్రీలంక విజేతగా అవతరించింది.

**భారత్ను చాంపియన్గా నిలిపిన రోహిత్ :**ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2024లో భారత్ను చాంపియన్గా నిలిపిన రోహిత్ శర్మ.. మహేంద్ర సింగ్ ధోని తర్వాత ఈ ఘనత సాధించిన భారత రెండో కెప్టెన్గా చరిత్రకెక్కాడు. ఇక ఈ టోర్నీ ముగిసిన తర్వాత అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన హిట్మ్యాన్.. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నాడు.ఇక ఈ ఏడాది ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్కు టైటిల్ అందించిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం వన్డేలతో పాటు ఐపీఎల్లనూ కొనసాగుతున్నాడు. మరోవైపు.. టీ20 ప్రపంచకప్-2024 ముగిసిన తర్వాత రాహుల్ ద్రవిడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోగా.. గంభీర్ టీమిండియా హెడ్కోచ్ అయ్యాడు. ఇదిలా ఉంటే.. సెప్టెంబరు 9- 28 వరకు ఆసియా కప్ టోర్నీ నిర్వహణకు

# ఒసాకా అద్భుత రీ-ఎంట్రీ



మెరుపు సర్వీసులు, బలమైన ఫోర్హ్యాండ్ షాట్లు.. దూకుడైన ఆటతో 2018-2021 మధ్య కాలంలో తన ముద్ర వేసింది ఒసాకా. అనిశ్చితికి మారుపేరైన మహిళల టెన్నిస్లో నాలుగేళ్లలో నాలుగు గ్రాండ్స్లామ్ టైటిళ్లు ఖాతాలో వేసుకుంది. 2018 యుఎస్ ఓపెన్ ఫైనల్లో తన ఆరాధ్య తార సెరెనా విలియమ్స్ను ఓడించడం ద్వారా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టింది ఒసాకా. 2019లో ఆస్ట్రేలియన్ ఓపెన్లో విజేతగా నిలిచింది. 2020లో యుఎస్ ఓపెన్, 2021లో ఆస్ట్రేలియన్ ఓపెన్ను నెగ్గింది. సెరెనా తర్వాత ఇక మహిళల సర్క్యూట్ను ఏలేది ఇమేనేమో అని టెన్నిస్ పండితులు అంచనా వేశారు. కానీ సీన్ మారిపోయింది. ఆ సీజన్లోనే ఆమె తడబాటు మొదలైంది. 2021లో ఆస్ట్రేలియన్ ఓపెన్ తప్ప వేరే టైటిళ్లు దక్కలేదు. యుఎస్ ఓపెన్లో మూడో రౌండ్, ఫ్రెంచ్ ఓపెన్లో రెండో రౌండ్లోనే వెనుదిరిగింది. గాయంతో వింబుల్డన్కు గైర్హాజరైంది. 2022లో పరిస్థితి మరింత క్షీణించింది. ఒసాకా ఒక్క గ్రాండ్స్లామ్ కూడా గెలవలేకపోయింది. కనీసం ప్రిక్వార్టర్స్ కూడా చేరలేకపోయింది. ఆ తర్వాత కుమార్తె జన్మించడంతో టెన్నిస్కు దూరమైపోయింది. కాన్పు సమయంలో క్లిష్టమైన శస్త్ర చికిత్స జరగడంతో శారీరకంగా బలహీనమైపోయింది. ఇక ఒసాకా రాకెట్ పట్టకపోవచ్చని.. ఒకవేళ వచ్చినా ఆ స్థాయిలో రాణించడం కష్టమని అనుకున్నారు. ఏడాది గడిచింది. సర్క్యూట్లో కొత్త అమ్మాయిలు వచ్చారు. ఒసాకాను దాదాపు అంతా మర్చిపోయారు.

ఈ స్థితిలో టెన్నిస్పై ప్రేమతో ఒసాకా మళ్లీ రాకెట్ పట్టింది. సెరెనాకు ఒకప్పుడు కోచ్గా వ్యవహరించిన ప్యాట్రిక్ మెరాటోగ్లూతో కలిసి పని చేసింది. ఆటలో తప్పులు దిద్దుకుంది. ఆరోగ్యం సహకరించకపోయినా కష్టపడి ఫిట్నెస్ సాధించింది. తల్లి అయ్యాక ఏడాది విరామంలోనే ఒసాకా మళ్లీ సర్క్యూట్లోకి వచ్చింది. గతంలోనూ ఇలా పునరాగమనం చేసిన ప్లేయర్లు రాణించిన దాఖలాలు చాలా తక్కువ. ఒసాకా అందరికంటే భిన్నం. 2024 జనవరిలో పునరాగమనం చేసినా.. ఆరంభంలో ఓటములు ఎదురైనా ఆమె దిగులుపడలేదు. తన ఆట ఆడుతూపోయింది. ఈ ఏడాది వింబుల్డన్, ఆస్ట్రేలియన్ ఓపెన్లో మూడో రౌండ్ చేరింది. యుఎస్ ఓపెన్కు ముందు కెనడియన్ ఓపెన్లో నెగ్గి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది. యుఎస్ ఓపెన్లో సీడెడ్ ప్లేయర్లకు షాక్ ఇస్తూ ముందుకు సాగుతోంది. ప్రిక్వార్టర్స్లో ప్రపంచ మూడో ర్యాంకర్ కొకో గాఫ్ను ఓడించడం హైలైట్. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ గెలిచి జోరు మీదున్న గాఫ్ను ఒసాకా అడ్డుకోగలదని ఎవరూ ఊహించలేదు. ప్రస్తుతం గాఫ్ ఉన్న ఫామ్కి ఒసాకా నిలవలేకపోవచ్చని అనుకున్నారు. ఫలితం అందుకు పూర్తి వ్యతిరేకంగా వచ్చింది. గాఫ్కు అవకాశమే ఇవ్వకుండా గెలిచింది ఒసాకా. "ఇలా ఆడుతున్నానంటే నాకే నమ్మశక్యంగా లేదు. అద్భుత విజయమిది" అని గాఫ్తో మ్యాచ్ అనంతరం ఒసాకా పేర్కొంది. గ్రాండ్స్లామ్ టోర్నీలో క్వార్టర్ఫైనల్ చేరిన ప్రతిసారి ఒసాకా టైటిల్ సాధించింది. ఇదే జోరు ముమ్మందు ప్రదర్శిస్తే మరోసారి ఈ జపాన్ అమ్మాయిని గ్రాండ్స్లామ్ విజేతగా చూడొచ్చు.

# కరాబో మెసోకి వరల్డ్‌కప్ జట్టులో చోటు

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్కప్-2025 టోర్నమెంట్కు సౌతాఫ్రికా క్రికెట్ తమ జట్టును ప్రకటించింది. స్టైలిష్ ఓపెనర్ లారా వొల్వార్ట్ కెప్టెన్సీలో పదిహేను మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను బుధవారం వెల్లడించింది. ఈ జట్టులో పదిహేడేళ్ల వికెట్ కీపర్ బ్యాటర్ కరాబో మెసో కు కూడా చోటు దక్కడం విశేషం.

**ఆమెకు ఇదే తొలిసారి :** అండర్-19 వరల్డ్కప్ టోర్నీల్లో రెండుసార్లు సౌతాఫ్రికాకు ప్రాతినిథ్యం వహించిన మెసో.. సీనియర్ జట్టు తరఫున ప్రపంచకప్ టోర్నీలో పాల్గొనడం ఇదే తొలిసారి. ఇక బౌలింగ్ విభాగంలో స్పిన్ స్పెషలిస్టు నొన్కులులెకో ఎమ్లాబాతో పాటు సీమర్లు మసబట క్లాస్, తుమి సెఖుఖునె కూడా స్థానం సంపాదించారు.మాజీ కెప్టెన్కు మొండిచేయి : మరోవైపు.. ఆల్రౌండర్ల కోటాలో నదినె డి క్లెర్క్, అన్నెకె బాష్, అనెరి డెర్క్సెన్, నొండుమిసో షంగేజ్ వరల్డ్కప్ ఆడనున్నారు. అయితే, ఇటీవలే తన రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న మాజీ కెప్టెన్ డేన్ వాన్ నికెర్క్ పేరును మాత్రం సౌతాఫ్రికా సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. భారత్- శ్రీలంక వేదికగా ఇక సీనియర్లు కొంతమంది మిస్సయినా.. హెడ్కోచ్ మండ్లా మషిమ్బీ మార్గదర్శనంలో పూర్తి స్థాయిలో సన్నద్ధమైన సౌతాఫ్రికా ఆత్మవిశ్వాసంతో వరల్డ్కప్ బరిలో దిగనుంది.కాగా సెప్టెంబరు 30- నవంబరు 2 వరకు భారత్- శ్రీలంక వేదికగా ఐసీసీ మహిళల క్రికెట్ వరల్డ్కప్ టోర్నీ జరుగనుంది. ఇదిలా ఉంటే.. భారత మహిళా జట్టుతో పాటు సౌతాఫ్రికా వుమెన్ టీమ్ కూడా ఇంత వరకు ఒక్కసారి వరల్డ్కప్ ట్రోఫీ గెలవలేదు. ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 టోర్నమెంట్కు సౌతాఫ్రికా జట్టు లారా వొల్వార్ట్ (కెప్టెన్), అయబొంగా ఖాక, క్లో ట్రియాన్, నదినె డి క్లర్క్, మరిజానే కాప్, తజ్మిన్ బ్రిట్స్, సినాలో జఫ్టా, నొన్కులులెకో ఎమ్లాబా, అన్నెకె బాష్, అనెరి డెర్క్సెన్, మసబట క్లాస్, సునె లూస్, కరాబో మెసో, తుమి సుఖుఖునె, నొండుమిసో షంగేజ్.ఐసీసీ వన్డే వరల్డ్కప్-2025 టోర్నీకి భారత మహిళా క్రికెట్ జట్టు హర్మన్ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీక రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రిచా ఘోష్, అమన్జోత్ కౌర్, రాధ యాదవ్, రేణుక ఠాకూర్, శ్రీచరణి, స్నేహ్ రాణా. హెడ్కోచ్ మండ్లా మషిమ్బీ మార్గదర్శనంలో పూర్తి



స్థాయిలో సన్నద్ధమైన సౌతాఫ్రికా ఆత్మవిశ్వాసంతో స్టాండ్బై: సయాలీ సత్ఘరే, తేజల్ హసబ్నిస్, ప్రేమ రావత్, ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రి, మిన్ను మణి.

# ప్రజ్ఞా నంద స్విస్ టోర్నీలో అటాక్



భారత టాప్ ర్యాంకు చెస్ ఆటగాడు ప్రజ్ఞానంద కీలక టోర్నీకి సిద్ధమయ్యాడు. క్యాండిడేట్స్ టోర్నీలో చోటు దక్కించుకోవాలనుకుంటున్న అతడు బుధవారం ఆరంభమయ్యే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్లో పోటీపడుతున్నాడు. 11 రౌండ్ల టోర్నీలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులు క్యాండిడేట్స్ టోర్నమెంట్కు అర్హత సాధిస్తారు. 2024, 2025లో ఫిడే సర్క్యూట్లో ప్రదర్శన ఆధారంగా కూడా ఇద్దరు ఆటగాళ్లకు క్యాండిడేట్స్లో అవకాశం కల్పిస్తారు. 2024 నుంచి కరువానా ఇప్పటికే అర్హత సాధించాడు. 2025 నుంచి అర్హత రేసులో ప్రజ్ఞానంద చాలా ముందున్నాడు. ప్రపంచ ఛాంపియన్ గుకేశ్, అర్జున్, విదిత్, పెంటేల హరికృష్ణ, నిహాల్ సరీన్, ప్రణవ్ వెంకటేశ్ కూడా స్విస్ టోర్నీలో ఆడుతున్నారు. ఇటీవలే మహిళల ప్రపంచకప్ గెలిచిన దివ్య దేశ్ముఖ్ ఓపెన్ విభాగంలో ఆడుతుండడం విశేషం. ఆమెకు వైల్డ్కార్డ్ లభించింది. మహిళల విభాగంలో హారిక, వైశాలి, వంతిక పోటీపడుతున్నారు. దివ్యతో పాటు హంపి ఇప్పటికే మహిళల క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించిన సంగతి తెలిసిందే. అయితే హంపి స్విస్ టోర్నీలో ఆడట్లేదు. బుధవారం ఈ టోర్నీ ప్రారంభోత్సవం జరుగుతుంది. గురువారం పోటీలు మొదలవుతాయి.

# సాత్విక్-చిరాగ్‌కు కాంస్యం



న్యూఢిల్లీ: వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్లో ఇటీవలే పారిస్లో భారత పురుషుల డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి కాంస్య పతకం గెలుచుకున్నారు. ఈ ఈవెంట్లో రెండోసారి కాంస్యం గెలిచిన ద్వయం... తద్వారా భారత్ తరఫున ఒకటికంటే ఎక్కువ పతకాలు సాధించిన ఆటగాళ్లుగా పీవీ సింధు (5), సైనా నెహ్వాల్ (2) సరసన నిలిచారు. ఇదే వేదికపై, ఇదే కోర్టులో గత ఏడాది ఒలింపిక్స్లో ఓటమిపాలై తీవ్ర నిరాశ చెందిన భారత జంట ఇప్పుడు అక్కడే మంచి విజయాన్ని అందుకుంది.

'గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో పరాజయం పాలైన చోటే వరల్డ్ చాంపియన్షిప్ పతకం గెలవడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఇది ఒక రకంగా మా పునరాగమనంలాంటిది. దీని వల్ల నాటి ఓటమి బాధ దూరమైంది. సింధు, సైనాలవంటి స్టార్ల జాబితాలో మా పేరు కూడా ఉండటం సంతోషంగా ఉంది. పైగా ఇటీవల మా ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. అలాంటి సమయంలో ఈ పతకం గెలవడం ఈ ఆనందాన్ని రెట్టింపు చేసింది' అని చిరాగ్ శెట్టి అన్నాడు. సెమీస్లో సాత్విక్%-%చిరాగ్ జోడి చైనాకు చెందిన చెన్ బో యంగ్-ల్యూ యి చేతిలో ఓటమి పాలైంది. అయితే అంతకుముందు క్వార్టర్ ఫైనల్లో వీరిద్దరు ఆరోన్ చియా-సో వూకీ (మలేసియా)పై సంచలన విజయం సాధించి కాంస్యాన్ని ఖాయం చేసుకున్నారు. 'వరుసగా రెండు గేమ్లలో ఈ మ్యాచ్ గెలవడం మాలో ఆత్మవిశ్వాసాన్ని ఎంతో పెంచింది. ఆరోన్ ద్వయంపై గెలుపు నిజంగా చాలా అద్భుతంగా అనిపించింది. పతకం సాధించడం మాత్రమే కాదు, మేం సరైన వ్యూహంతో ఆడితే ప్రపంచంలో ఎవరినైనా ఓడించగలమనే నమ్మకం వచ్చింది' అని చిరాగ్ గర్వంగా చెప్పాడు. 'డ్రా' కఠినంగా ఉన్నా సరే, భారత షట్లర్లు అంచనాలకు తగినట్లుగా రాణించడం జట్టుగా సంతృప్తినిచ్చిందన్న చిరాగ్... వరల్డ్ రెండో ర్యాంకర్ ఆండెర్స్ ఆంటోన్సన్పై దాదాపు విజయానికి చేరువగా వచ్చి త్రుటిలో అవకాశం కోల్పోయిన హెచ్ఎస్ ప్రణయ్ను ప్రత్యేకంగా అభినందించాడు. 2011 నుంచి భారత్ వరుసగా ఏదో ఒక పతకంతో తిరిగి రావడం సానుకూల విషయమని అతను పేర్కొన్నాడు. ముమ్మందు మరిన్ని పెద్ద విజయాలు సాధించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్న చిరాగ్... ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఫిట్గా మారడంపై దృష్టి పెట్టినట్లు వెల్లడించాడు.

# రొనాల్డో చివరి మిషన్

40 ఏళ్ల వయసులో, క్రిస్టియానో రొనాల్డో మొదటి ప్రపంచ కప్ గెలవాలనే తపనతో జట్టును ముందుకు నడిపించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. యూరోపియన్ హెవీవెయిట్స్ ఆలస్యంగా ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ను ప్రారంభించారు అర్జెంటీనా, బ్రెజిల్ మరియు ఈక్వెడార్ ఇప్పటికే దక్షిణ అమెరికా నుండి అర్హత సాధించాయిలీ %యూఖీూ% తదుపరి ప్రపంచ కప్ తొమ్మిది నెలల్లో ప్రారంభం కానుండగా, యూరోపియన్ ఛాంపియన్స్ స్పెయిన్ మరియు ఖండంలోని కొన్ని ఇతర హెవీవెయిట్స్ చివరకు ఈ వారంలో తమ అర్హత ప్రచారాలను ప్రారంభిస్తాయి. ఫ్రాన్స్, జర్మనీ మరియు పోర్చుగల్ కూడా ఉత్తర అమెరికాలో జరిగే టోర్నమెంట్కు తమను తీసుకెళ్లే ప్రయాణాన్ని ఇప్పుడే ప్రారంభించాయి. యూరప్లో ఆట స్థితి ఇతర ప్రాంతాలకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రపంచ కప్ విజేతలు అర్జెంటీనా, బ్రెజిల్ మరియు ఈక్వెడార్ ఇప్పటికే దక్షిణ అమెరికా నుండి అర్హత సాధించాయి, ఇక్కడ ప్రచారం దాదాపు పూర్తయింది. ఇంతలో, ఆసియా క్వాలిఫైయింగ్లో ఆరు స్థానాలు దక్కించుకున్నాయి.మీ కోసం సిఫార్సు చేయబడింది %ఖూ% ఓపెన్: భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రి తొలిసారి గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్స్కు చేరాడు, లలిత్ మోడీ కాదు, హర్భజన్ సింగ్-ఎస్ శ్రీశాంత్ స్లాప్ వీడియో లీక్కు ఈ వ్యక్తి బాధ్యత వహించాడు, నోవాక్ జొకోవిచ్ టేలర్ ఫ్రిట్జ్ను ఓడించి %ఖూ% ఓపెన్ 2025 సెమీఫైనల్లోకి ప్రవేశించాడు, కొత్త ఓపెన్ ఎరా రికార్డును నెలకొల్పాడు యూరప్ 16 క్వాలిఫైయింగ్ బెర్తును కలిగి ఉంది, ఇది మొదటిసారిగా 48 జట్లు పాల్గొన్న ప్రపంచ కప్ కోసం మొత్తం 12 స్థానాల్లో మూడవ వంతు. 12 గ్రూప్ విజేతలు కూడా అర్హత సాధిస్తారు, ప్లే-ఆఫ్లలో మరో నాలుగు స్థానాలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ ర్యాంకింగ్స్లో అర్జెంటీనా తర్వాత రెండవ స్థానంలో ఉన్న స్పెయిన్, జూన్లో జరిగిన %ఖజుఖీూ% నేషన్స్ లీగ్ ఫైనల్ను పోర్చుగల్తో పెనాల్టీలతో ఓడిపోయిన తర్వాత వస్తోంది. లా రోజా టర్కీలో జరిగే కఠినమైన మ్యాచ్కు ముందు బల్గేరియా పర్యటనతో తమ అర్హత బిడ్ను ప్రారంభిస్తుంది. లామైన్ యమల్ మరియు నికో విలియమ్స్ నేతృత్వంలోని జట్టు, మరియు తీవ్రమైన మోకాలి గాయం తర్వాత మాంచెస్టర్ సిటీకి చెందిన రోడ్రి తిరిగి రావడంతో, ప్రపంచ కప్ గెలవడానికి ఇష్టమైన వాటిలో ఒకటిగా ప్రచారం చేయబడుతోంది.

కానీ కోచ్ లూయిస్ డి లా ఫ్యూంటే - గ్రూప్ %జు%లో ఖ్విచా క్వారట్స్?లియాకు చెందిన జార్జియాను కూడా ఎదుర్కొనే జట్టు - వివేకవంతంగా వ్యవహరిస్తున్నారు. "ఇది అర్హత పోటీ మరియు ఇది చాలా కష్టం," అని డి లా ఫ్యూంటే పట్టుబట్టారు. "ఇటలీ ఇటీవల రెండు ప్రపంచ కప్లను కోల్పోయింది. ఫైనల్కు చేరుకునే ముందు తీసుకోవలసిన చర్యలు చాలా ఉన్నాయి. అక్కడికి చేరుకోవడంపై దృష్టి సారించి పనిని పూర్తి చేద్దాం." డెస్చాంప్స్ చివరి టోర్నమెంట్ ఫ్రాన్స్ చివరి రెండు ప్రపంచ కప్ ఫైనల్స్కు చేరుకుంది, 2022లో పెనాల్టీలపై ఓడిపోయే ముందు 2018లో ట్రోఫీని గెలుచుకుంది.14 ఏళ్ల పాలనకు ముగింపు పలికేందుకు కోచ్ డిడియర్ డెస్చాంప్స్ వెళ్ళిపోయే ముందు లెస్ బ్లూస్ అత్యున్నత స్థాయిలో పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నాడనే చర్చ అంతా జరుగుతోంది.1994లో %ఖూూ%లో జరిగిన చివరి ప్రపంచ కప్కు అర్హత సాధించడంలో విఫలమైన ఫ్రాన్స్ జట్టులో డెస్చాంప్స్ భాగం, కానీ ప్రస్తుత తరం ఉక్రెయిన్, ఐస్లాండ్ మరియు అజర్బైజాన్లతో కూడిన గ్రూప్లో అగ్రస్థానంలో ఉండటానికి తగినంత కంటే ఎక్కువ ఉండాలి."ప్రపంచ కప్కు అర్హత సాధించడం ఎప్పుడూ లాంఛనప్రాయంగా లేదు. అత్యున్నత స్థాయిలో ఇది క్రూరంగా మరియు క్షమించరానిదిగా ఉంటుంది" అని డెస్చాంప్స్ అన్నారు, కొత్త లివర్పూల్ సైన్ అప్ చేసుకున్న హ్యూగో ఎకిటికేకు మొదటి కాల్-అప్ను అందజేశారు.నేషన్స్ లీగ్ గెలిచిన తర్వాత పోర్చుగల్ అత్యున్నత స్థాయిలో ఉండాలి కానీ అర్మేనియాతో డబుల్-హెడర్ మ్యాచ్ ఆడాల్సి ఉంది మరియు జూలైలో



డియోగో జోటా విషాద మరణం తర్వాత హంగేరీ వారి మొదటి ఆట అవుతుంది."మేము ప్రతిరోజూ అతని జ్ఞాపకాలను గౌరవించాలనుకుంటున్నాము" అని కోచ్ రాబర్టో మార్టినెజ్ అన్నారు.40 ఏళ్ల వయసులో, క్రిస్టియానో రొనాల్డో మొదటి ప్రపంచ కప్ గెలవాలనే తపనతో జట్టును ముందుకు నడిపించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది.యూరో 2016 తర్వాత జర్మనీ ఒక ప్రధాన టోర్నమెంట్ సెమీ-ఫైనల్కు చేరుకోలేకపోయింది.జూలియన్ నాగెల్స్మాన్ జట్టు ప్రపంచంలో తొమ్మిదవ స్థానంలో మాత్రమే ఉంది, కానీ కొత్త ప్రీమియర్ లీగ్ స్టార్లు ఫ్లోరియన్ విర్ట్జ్ మరియు నిక్ వోల్టెమేడ్లతో కూడిన జట్టు ఇప్పటికీ బలీయమైనది.వారు స్లోవేకియా మరియు స్వదేశంలో ఉత్తర ఐర్లాండ్తో ప్రారంభిస్తారు, లక్సెంబర్గ్ వారి ఇతర గ్రూప్ %ూ% ప్రత్యర్థులు. ఇటలీ నిరాశలో ఉంది ఇంతలో, ఇటలీ తన ప్రచారాన్ని కొనసాగిస్తోంది, ఇది జూన్లో నార్వేలో అత్యంత దారుణమైన రీతిలో ప్రారంభమైంది, ఇది కోచ్ లూసియానో స్పాలెట్టి పదవిని కోల్పోయింది.గత రెండు ప్రపంచ కప్లకు అర్హత సాధించడంలో విఫలమైన అజ్జురి, ఆ తర్వాత మోల్డోవాను ఓడించింది, కానీ గ్రూప్ %×%లో ఎర్లింగ్ హాలండ్కు చెందిన నార్వేజియన్ల కంటే తొమ్మిది పాయింట్లు వెనుకబడి ఉంది ు అయితే రెండు ఆటలు చేతిలో ఉన్నాయి.జెన్నారో గట్టుసో ప్రస్థానం ఎస్టోనియా మరియు ఇజ్రాయెల్లతో ప్రారంభమైనందున తప్పు చేయడానికి ఎటువంటి అవకాశం లేదు."ఒక విషయం ఖచ్చితంగా ఉంది, నేను భయపడను" అని గట్టుసో అన్నారు.థామస్ టుచెల్ నాయకత్వంలో ఇంగ్లాండ్ స్ఫూర్తిదాయకంగా లేదు కానీ అర్హత సాధించడానికి దూసుకుపోతున్నట్లు కనిపిస్తోంది.గ్రూప్ %ఖ%లో మూడు విజయాలు.

# బెంగళూరుపై ఢిల్లీ గెలుపు



విశాఖ స్పోర్ట్స్: మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీ ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్లో శుభారంభం చేసింది. బుధవారం జరిగిన పోరులో ఢిల్లీ 41-34తో బెంగళూరు బుల్స్ను విజయం సాధించింది. కెప్టెన్ అశు మలిక్ (15 పాయింట్లు) ముందుండి జట్టును గెలిపించాడు. రెయిడింగ్లో అదరగొట్టాడు. 23 సార్లు కూతకెళ్లిన కెప్టెన్ 12 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. మరో రెయిడర్ నీరజ్ నర్వాల్ (7) ఆకట్టుకున్నాడు. వీరిద్దరి శ్రమకు ఊతమిచ్చేలా... పట్నా జట్టులో రెయిడర్లు మణిందర్ సింగ్ (15), సుధాకర్ (9), అయాన్ (6) అద్భుతంగా రాణించినప్పటికీ డిఫెండర్ల వైఫల్యంతో పరాజయం తప్పలేదు. పైరేట్స్ ఆడిన రెండు మ్యాచ్లోనూ ఓడింది. డిఫెండర్లు సౌరభ్ నందల్ (3), ఫజల్ అత్రాచలి (3), సుర్జీత్ సింగ్ (3) సమష్టిగా రాణించారు. ప్రత్యర్థి రెయిడర్లను అద్భుతంగా టాకిల్ చేశారు. బెంగళూరు జట్టులో ఆల్రౌండర్ అలీరెజా మిర్జాయిన్ (10), రెయిడర్ ఆశిష్ మలిక్ (8) మెరుగ్గా ఆడారు. అయితే సహచరుల నుంచి సరైన సహకారం లేక బెంగళూరు వరుసగా రెండో మ్యాచ్లోనూ ఓడింది. విశాఖ అంచెలో బెంగళూరు బుల్స్ ఇంకా బోణీ కొట్టలేకపోయింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో రెండుసార్లు చాంపియన్ జైపూర్ పింక్పాంథర్స్ 39-36తో పట్నా పైరేట్స్ను గెలుపొందింది. జైపూర్ రెయిడర్లు సాధించింది. కెప్టెన్ అశు మలిక్ (15 పాయింట్లు) ముందుండి జట్టును గెలిపించాడు. రెయిడింగ్లో అదరగొట్టాడు. 23 సార్లు కూతకెళ్లిన కెప్టెన్ 12 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. మరో రెయిడర్ నీరజ్ నర్వాల్ (7) ఆకట్టుకున్నాడునితిన్ కుమార్ (13), అలీ చౌబ్తరష్ (8) క్రమం తప్పకుండా పాయింట్లు తెచ్చారు. పట్నా జట్టులో రెయిడర్లు మణిందర్ సింగ్ (15), సుధాకర్ (9), అయాన్ (6) అద్భుతంగా రాణించినప్పటికీ డిఫెండర్ల వైఫల్యంతో పరాజయం తప్పలేదు. పైరేట్స్ ఆడిన రెండు మ్యాచ్లోనూ ఓడింది. నేడు జరిగే మ్యాచ్లో పుణేరి పల్టన్తో బెంగాల్ వారియర్స్బీ హరియాణా స్టీలర్స్తో యు ముంబా తలపడతాయి. 12 జట్లు పోటీపడుతున్న ఈ లీగ్లో ప్రస్తుతం మూడు జట్లు పుణేరి పల్టన్, యూపీ యోధాస్, యు ముంబా జట్లు నాలుగు పాయింట్లతో 'టాప్'లో ఉన్నాయి.

# ఘాటీలో చేసిన శీలావతి క్యారెక్టర్ నా కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోతుంది.- క్వీన్ అనుష్క శెట్టి



క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. UV క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో క్వీన్ అనుష్క శెట్టి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ ఫిలిం జర్నీలో 20 ఇయర్ ఇది. ఇలాంటి సందర్భంలో ఘాటి లాంటి యాక్షన్ అడ్వెంచర్ సినిమా చేయడం ఎలా అనిపిస్తుంది?**
చాలా ఎక్సైటింగ్ గా ఉంది. ఘాటీలో చేసిన శీలావతి అమేజింగ్ క్యారెక్టర్. ఇలాంటి క్యారెక్టర్ ని నేను గతంలో ఎప్పుడూ చేయలేదు. చాలా బ్యూటిఫుల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్. కంఫర్ట్ జోన్ ని దాటి చేసిన సినిమా ఇది.

అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి, భాగమతి.. ఈ సినిమాలన్నిటిలోనూ చాలా బలమైన పాత్రలు చేశాను. ఘాటిలో చేసిన శీలావతి క్యారెక్టర్ కూడా అంత బలంగా ఉంటూనే ఒక డిఫరెంట్ షేడ్ తో ఉంటుంది.

ప్రతి విమెన్ సింపుల్ గా సున్నితంగా కనిపిస్తున్నప్పటికీ ఏదైనా ఒక సిచువేషన్ వచ్చినప్పుడు ఒక బలమైన పిల్లర్ లాగా నిలబడతారు. విమెన్ లో ఉండే గొప్ప క్వాలిటీ అది. క్రిష్ గారు అలాంటి ఒక బలమైన పాత్రని తీర్చిదిద్దారు.

ఘాటీ కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?
క్రిష్ గారు, రచయిత శ్రీనివాస్ గారు ఈ కథ చెప్పినప్పుడు ఆ కల్చర్ చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. లొకేషన్స్ కి వెళ్ళిన తర్వాత ఒక కొత్త క్యారెక్టర్, కల్చర్, ఒక కొత్త విజువల్ ని ఆడియన్స్ కి చూపించబోతున్నామనే ఎక్సైట్మెంట్ కలిగింది.

ఘాటిలో గంజాయి ఎలిమెంట్ ఉంది కదా.. అది ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది?
-క్రిష్ గారు ఎప్పుడు కూడా సోషల్ గా రెలెవెంట్ ఉండే కథలనే ఎంచుకుంటారు. సొసైటీలో ఉండే సీరియస్ ఇష్యూ ఇది. మేము ఈ సినిమాని యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ గానే తీసాం. ఐతే ఈ కథలోనే చక్కని సందేశం కూడా ఉంది. అది చాలా పాజిటివ్ గా ఉంటుంది.

వేదం తర్వాత క్రిష్ గారు మీరు కలిసి చేస్తున్న సినిమా ఇది. ఆ అంచనాల్ని ఉంటుందా?
-కచ్చితంగా. వేదంలో సరోజ పాత్రకి కొనసాగింపుగా ఒక సినిమా చేద్దాం అనుకున్నాం. కానీ ఆర్గానిక్ గా ఏదైనా ఒక కథ వస్తే బాగుంటుందని ఎదురు చూశాం. అలాంటి సమయంలో ఘాటి లాంటి అద్భుతమైన కథ కుదిరింది. క్రిష్ గారు నాకు ఎప్పుడు కూడా చాలా అద్భుతమైన పాత్రలు ఇస్తున్నారు. ఈ విషయంలో ఆయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇందులో శీలావతి క్యారెక్టర్ నా ఫిల్మోగ్రఫీలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

ఈ సినిమాని ఆంధ్ర ఒరిస్సా బోర్డర్లో షూట్ కదా. రిమోట్ ఏరియాలో కూడా మిమ్మల్ని చూడడానికి భారీ సంఖ్యలో అభిమానులు వచ్చారని విన్నాం?
-అభిమానులు, ప్రేక్షకులకి ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను. రాజమౌళి గారు లాంటి దర్శకులు బాహుబలి లాంటి చిత్రాలతో అద్భుతంగా ప్రజెంట్ చేయడం వలనే అన్ని వైపులా రీచ్ అయింది. ఒక మంచి చేస్తే ప్రపంచం నలుమూలల నుంచి గుర్తింపు దొరుకుతుంది. ఇది పవర్ ఆఫ్ సినిమాగా భావిస్తున్నాను. అరుంధతి నుంచి ఇప్పటివరకు నాకు ఎన్నో అద్భుతమైన పాత్రలు ఇచ్చిన దర్శక నిర్మాతలు అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# సౌత్ మూవీస్‌లో హై బడ్జెట్



రూ.500 కోట్లు.. రూ.1000 కోట్ల క్లబ్.. ఇప్పుడు చాలా మంది స్టార్ హీరోలు తమ సినిమాలతో వాటిలో చేరాలని టార్గెట్‌ను పెట్టుకుంటున్నట్టు కనిపిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద తాము నటించిన చిత్రాలు.. భారీ వసూళ్లు సాధించాలని కోరుకుంటున్నారు. కానీ కొందరు అనుకున్నట్లు సాధిస్తున్నారు. మరికొందరు నిరాశ పరుస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు సౌత్ సినిమాల లెక్క.. ఒకప్పుడు వేరు.. ఇప్పుడు వేరు. ఇండియన్ బాక్సాఫీస్‌ను శాసిస్తున్నాయని చెప్పాలి. ఇప్పటికే ఎన్నో దక్షిణాది చిత్రాలు.. వేరే లెవెల్‌లో ఆడియన్స్ ను అలరించాయి. ఎన్నో రికార్డులు క్రియేట్ చేశాయి. నార్త్ కు గట్టి పోటీనిస్తూ సందడి చేస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద వేల కోట్లు సాధిస్తున్నాయి. అయితే ప్రతిష్ఠాత్మక రూ.500 కోట్ల క్లబ్‌లో ఇప్పటికే వివిధ దక్షిణాది సినిమాలు చేరాయి. అరుదైన మార్క్‌ను అందుకున్నాయి. రీసెంట్‌గా కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ మరోసారి తాను ఇటీవల నటించిన కూలీ మూవీతో రూ.500 కోట్ల క్లబ్ లో చేరారు. మరి ఇప్పటి వరకు ఎన్ని సౌత్ మూవీస్ ఆ మార్క్ ను అందుకున్నాయంటే? రూ.500 కోట్ల మార్క్ ను దాటిన రీసెంట్ మూవీ కూలీ అయితే.. ఫస్ట్ సౌత్ సినిమా మాత్రం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన బాహుబలి ది బిగినింగ్. పదేళ్ల క్రితం థియేటర్స్ లో రిలీజైన ఆ మూవీ ఓ రేంజ్ లో మెప్పించింది. తెలుగుతోపాటు దక్షిణాది ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసింది. అయితే 500 కోట్ల గ్రాసర్స్ క్లబ్‌లో దక్షిణ భారత సినిమాలు ఇవే బాహుబలి 2 పుష్ప 2 ఆర్ఆర్ఆర్ కేజీఎఫ్ 2 కల్కి 2898 ఏడీ 2.0 సలార్ బాహుబలి ది బిగినింగ్ జైలర్ లియో కూలీ పొన్నియిన్ సెల్వన్: పార్ట్ 1 ఇటీవల కూలీ మూవీ రూ.500 కోట్ల క్లబ్ లో చేరగా.. వసూళ్ళ పరంగా మాత్రం జాబితాలో పొన్నియిన్ సెల్వన్ తొలి భాగం కన్నా ముందు ఉంది. ఇప్పటి వరకు ప్రభాస్, రజినీకాంత్ మాత్రమే మూడు రూ.500 కోట్ల గ్రాసర్ లను సాధించిన హీరోలుగా నిలిచారు. లిస్ట్ ప్రకారం అది స్పష్టంగా తెలుస్తోంది. అదే సమయంలో వారిద్దరితోపాటు పలువురు స్టార్ హీరోలు.. భారీ సినిమాల్లో నటిస్తున్నారు. మరి ఆయా చిత్రాలు ఎంత వసూలు చేస్తాయో.. రూ. 500 కోట్ల క్లబ్ లో ఎన్ని చేరుతాయో చూడాలి.

# 'మదరాసి' కథ చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది .... దర్శకుడు ఏఆర్ మురుగదాస్



శివ కార్తికేయన్, రుక్మిణి వసంత్, విద్యుత్ జమ్వాల్ ప్రధాన పాత్రలో ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'మదరాసి'. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతాన్ని అందించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. తెలుగులో ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్ మీద భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలో దర్శకుడు మురుగదాస్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..

**సెప్టెంబర్ 5న 'మదరాసి' చిత్రం రాబోతోంది? డైరెక్టర్‌గా మీకు ఎలా అనిపిస్తోంది?**
నేను ప్రతీ సినిమాను మొదటి సినిమాగానే భావిస్తాను. 'మదరాసి' విషయంలోనూ అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నాను. డిఫరెంట్ కథతో అందరి ముందుకు రాబోతోన్నాను. ఈ మూవీ అందరినీ ఆకట్టుకుంటుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాను.

**'మదరాసి' టైటిల్ పెట్టడానికి గల కారణం ఏంటి?**
మామూలుగా మన దక్షిణాది వారిని ఉత్తరాదిలో మదరాసి అని పిలుస్తుంటారు. ఈ చిత్రం ఎక్కువగా విలన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగుతుంది. విలన్ ఈ మూవీలోని హీరోని మదరాసి అని పిలుస్తుంటాడు. అందుకే టైటిల్ కూడా 'మదరాసి' అని పెట్టాను.

**'మదరాసి' టైటిల్‌ను ఇతర ప్రాంతాల వారు రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారా?**
'మదరాసి' కథ మొత్తంగా తమిళనాడు నేపథ్యంలో సాగుతుంది. అందుకే టైటిల్ అలా పెట్టాం. నేను బెంగళూరులో కథ జరుగుతుంటే 'మదరాసి' అని టైటిల్‌ను పెట్టలేను కదా. ఇందులోని కంటెంట్, కథ అన్ని ప్రాంతాలకు కనెక్ట్ అవుతుంది.

**'మదరాసి'లో కథ ఎలా ఉండబోతోంది?**
వెస్ట్రన్ కంట్రీస్‌లో ఆల్రెడీ ఉన్న సమస్యలు, మన దేశంలోకి వస్తున్న ఇలాంటి ఓ కొత్త సమస్యను బేస్ చేసుకుని ఈ 'మదరాసి' కథను రాసుకున్నాను. ఇందులోని సబ్జెక్ట్ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. అందరూ తెలుసుకోవాల్సిన పాయింట్ అనుకుని.. ఈ 'మదరాసి' మూవీని తెరకెక్కించాను.

# ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి' - బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి' అలరించబోతున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. 'ఊరికి ఉత్తరాన, దారికి దక్షిణాన పశ్చిమ దిక్కున ప్రేతాత్మలన్నీ పేరు వినగానే తూర్పుకు తిరిగే ప్రదేశం' అనే డైలాగులతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. హీరో,



హీరోయిన్ సహా కొంతమంది స్నేహితుల ఆత్మలని అన్వేషిస్తూ సువర్ణ మాయ ఇంటిలోకి వెళ్తారు. అక్కడ వారు ఊహించని భయంకరమైన పరిస్థితులు ఎదురుకావడం మైండ్ బ్లోయింగ్ థ్రిల్ ని అందించాయి. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఆడియన్స్ కి మంచి థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండాలని కిష్కింధపురి చేయడం జరిగింది. మంచి సినిమా వస్తే తప్పకుండా జనం థియేటర్స్ కి వస్తారు. అది నేను నమ్ముతున్నాను. మా కిష్కింధపురి అలాంటి సినిమానే. ఒక మంచి థియేటర్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నాం. మా డైరెక్టర్ గారు చాలా అద్భుతమైన కథ చేసుకున్నారు. మీకు ఒక ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ లాగా అనిపిస్తుంది. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఫోన్ కూడా చూసుకునే టైం ఉండదు. అంతా అంత థ్రిల్లింగ్ గా ఉంటుంది. అంత మంచి కథ తీసినందుకు డైరెక్టర్ గారికి థాంక్యు. మా మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ గారు ఈ సినిమాతో నెక్స్ట్ లెవెల్ కి వెళ్తా.రు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా వీఎఫ్ఎక్స్ కూడా చాలా ఇంపార్టెంట్. ఎక్స్ట్రార్డినరీ విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయి. చాలా నమ్మకంతో ఈ సినిమా చేశాం. మీ అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత సాహు గారి పాషన్ ప్రతి ఫ్రేంలో కనిపిస్తుంది. మా అందరికీ ఎంతగానో సపోర్ట్ చేశారు. ఆయనలాంటి ప్రొడ్యూసర్స్ సినిమా ఇండస్ట్రీకి మరింత మంది రావాలి. సెప్టెంబర్ 12న ఈ సినిమా థియేటర్స్ లో దద్దరిల్లిపోతుంది. సినిమానే మాట్లాడుతుంది. అందరికీ థాంక్యు.

# అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో నిశాంచి ట్రైలర్

అమెజాన్ MGM స్టూడియో ఇండియా తన రాబోయే నిశాంచి ట్రైలర్ ను ఈరోజు విడుదల చేశారు ..
అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మాణంలో, ఫ్లిప్ ఫిల్మ్స్ సహకారంతో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రసూన్ మిశ్రా, రంజన్ చందేల్, అనురాగ్ కశ్యప్ కథనాన్ని అందించారు. డెబ్యూటెంట్ ఐశ్వరి థాకరే బబ్లూ



%-% డబ్లూ అనే కవల సోదరుల ద్విపాత్రాభినయం చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. వేదిక పింటో, మోనిక పన్వర్, మొహమ్మద్ జీషాన్ ఆయుబ్, కుముద్ మిశ్రా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 2000వ దశకపు చిన్న పట్టణ ఉత్తర్ ప్రదేశ్ నేపథ్యంలో సాగిన ఈ కథలో యాక్షన్, డ్రామా, రొమాన్స్, హాస్యం, మా కా ప్యార్తో పాటు ఫుల్ మసాలా ఎంటర్టెయిన్‌మెంట్ ప్యాకేజీని అందించేలా ట్రైలర్ రూపొందింది. "భారతీయ సినిమాకు తనదైన ముద్ర వేసిన అనురాగ్ కశ్యప్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఐశ్వరి, వేదిక పింటో సహా మొత్తం తారాగణం అద్భుతమైన నటనను ప్రదర్శించారు. థియేటర్లలో ఈ మాయాజాలాన్ని చూడాలని ఎదురుచూస్తున్నాం," అని నిఖిల్ మధోక్, డైరెక్టర్ & హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్, అమెజాన్ MGM స్టూడియో ఇండియా & ప్రైమ్ వీడియో అన్నారు.

# 'మిరాయ్' నుంచి అంబికగా శ్రియ శరణ్



సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో శ్రియ శరణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మేకర్స్ తాజాగా శ్రియను అంబికగా పరిచయం చేస్తూ ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. శ్రియ శరణ్ పవర్ ఫుల్ మదర్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు. ఈ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్ ఆమె పాత్ర చాలా స్ట్రాంగ్ ఎమోషన్ తో వుండబోతుంది. ఈ పోస్టర్ సూపర్ హీరో ప్రయాణం వెనుక ఉన్న ఎమోషన్ ని హైలైట్ చేస్తుంది. ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందిం చారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు.

# 'లిటిల్ హార్ట్స్' ప్రీ రిలీజ్

"90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి



నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను యంగ్ హీరో శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీవాస్ మాట్లాడుతూ - మా భాను ఇందాక చెప్పినట్లు నా బ్యానర్ మీద ఫస్ట్ రిలీజ్ చేయాల్సిన సినిమా మిత్రమండలి. అయితే "లిటిల్ హార్ట్స్"ను ఆ డేట్ కు తీసుకొస్తున్నాం. ఈ సినిమా ఎంత నచ్చితే నేను నా బ్యానర్ నుంచి ఫస్ట్ మూవీగా తీసుకొస్తున్నానో అర్థం చేసుకోండి. "లిటిల్ హార్ట్స్" సినిమా చూడండి అంటే మీరు థియేటర్ కు వెళ్లరు అని మాకు తెలుసు. కంటెంట్ నచ్చితే తప్పకుండా చూస్తారు. "లిటిల్ హార్ట్స్" చూసిన వారికి మా మౌళి బాగా నచ్చేస్తాడు. ఒక యంగ్ టీమ్ కు ఫ్రీడమ్ ఇచ్చి వర్క్ చేయిస్తే ఎలాంటి మంచి ఔట్ పుట్ వస్తుందో "లిటిల్ హార్ట్స్" ప్రీ రిలీజ్ ఈవెంట్ తో తెలుస్తోంది. ఈటీవీ విన్ నుంచి ఇటీవల క్రియేటివ్ కంటెంట్స్ వస్తున్నాయి.

# "మార్క్" టైటిల్ గ్లింప్స్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి "మార్క్" టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "మార్క్" చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "మార్క్" సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "మార్క్" సినిమా టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను ఇంటెన్స్ లుక్ లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే టైటిల్ "మార్క్" ఉండబోతోంది. ఈ గ్లింప్స్ కు అజనీష్ లోకనాథ్ అందించిన బీజీఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న "మార్క్" సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



# 'జటాధర'లో శిల్పా శిరోద్కర్

సుధీర్‌బాబు, సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రలో 'జటాధర' చిత్రానికి సంబంధించిన బజ్ ఎలా ఉందో అందరికీ తెలిసిందే. సుధీర్‌బాబు చాలా కొత్తగా కనిపించబోతోన్న ఈ మూవీని ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పతాకం నిర్మిస్తోంది. ఈ సిని మాను వెంకట్ కళ్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు వదిలిన పోస్టర్లు, గ్లింప్స్ మూవీపై అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి శిల్పా శిలోద్కర్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'ఖుదా గవా', 'మృత్యుదండ్' వంటి చిత్రాలలో అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న శిల్పా శిరోద్కర్ 'జటాధర' చిత్రంలోని పర్ఫామెన్స్‌తో అవార్డులన్నీ



గెలిచేస్తారని ప్రేరణ అరోరా అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. "జటాధర' లోని శోభ అనే పాత్రలో నటించిన శిల్పా శిరోద్కర్‌కు అన్ని అవార్డులు వస్తా యని ఎంతో నమ్మకంగా చెబుతున్నాను. శోభ ఒక శక్తివంతమైన, సంక్లిష్టమైన పాత్ర.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.